ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 231 పేజీలు: 10+4 వెల: 6.50

సిబిఐ నిద్రపోవడం లేదు.. కొంత టైం ఇద్దాం: సుప్రీం
మయన్మార్‌లో భారీ తుఫాన్: 226 మంది మృతి
5లో



# మహిళలకోసం ఒడిశాలో 'సుభద్ర యోజన'

**పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించిన ప్రధాని మోడీ**

**భువనేశ్వర్, సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ పుట్టినరోజునాడు ఒడిశాలో పలు అభివృద్ధికార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. భువనేశ్వర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేటాయించిన ఇళ్లను ఆయన స్వయంగా సందర్శించారు. అక్కడి మహిళలతో మాట్లాడారు. ప్రధానిని ఒడిశాప్రజలు సాంప్రదాయ రీతిలో ఘనస్వాగతం పలికారు. వారి ఇంట్లోప్రధానమంత్రి పూజచేసారు. వారందించిన జగన్నాథుడి చిత్రపటాన్ని పాయసాన్ని స్వీకరించారు. ప్రధానివెంట ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ కూడా ఉన్నారు. మోడీ తన జన్మదినం రోజునే ఒడిశా మహిళలకోసం అక్కడి సర్కారు ప్రారంభించిన సుభద్ర యోజన పథకం ప్రారంభించారు. ఈ పథకం కింద ఎంపికయిన లబ్దిదారులకు ఏటా రెండు వాయిదాల్లో ఐదువేల చొప్పున మొత్తం పదివేల రూపాయలు చెల్లిస్తారు. ప్రతి ఏటా రాఖీ పండగ రోజు ఒకసారి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మరోసారి ఈ చెల్లింపులు జరుగుతాయి. 21 సంవత్సరాలనుంచి 60 ఏళ్లలోపు మహిళలు ఈ పథకం కింద అర్హులు. ఈ పథకం కింద ఇప్పటికే 50 లక్షలమంది మహిళలు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. గ్రామపంచాయతీ పట్టణ స్థానిక సంస్థల పరిధిలో అత్యధిక డిజిటల్ లావాదేవీలు నిర్వహించే వందమంది లబ్దిదారులకు అదనప్రోత్సాహకంగా ఐదువందలు చొప్పున చెల్లిస్తారు. తన పర్యటనలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారులతో ప్రత్యేకించి ముచ్చటించారు. మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రధానిమోడీ వారి జీవితప్రయాణాలను ఆసక్తితో విన్నారు. ఒడిస్సారి ప్రధానిమోడీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పింది.

## దేశానికి ఇంధన స్టోరేజి కేపిటల్‌గా ఎపి

### సౌర, పవన విద్యుత్‌కు అధిక ప్రోత్సాహం

**ప్రజలకు నిర్విరామ విద్యుత్ ప్రభుత్వ లక్ష్యం: మంత్రి గొట్టిపాటి**



మంగళవారం రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో మంత్రి గొట్టిపాటి

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిని దేశంలో ఎనర్జీ ఉత్పాదక రంగంలో ముందంజన ఉంచుతామని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రెన్యువబుల్ ఇన్వెస్టర్స్ మీట్ - 2024 లో గొట్టిపాటి పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం జాతీయ అంతర్జాతీయ ప్రతినిధులతో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలు మానవ వనరుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ఎపిలో పునరుత్పాదక విద్యుత్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను అందించడమూ లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. దీనితో పాటు విద్యుత్ స్టోరేజి సాంకేతికత కూడా వినియోగిస్తామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 3.0 సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్ స్టోరేజి విధానంపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు. విద్యుత్ స్టోరేజికి ఆంధ్రప్రదేశ్‌ను కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపే లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఎనర్జీ క్యాపిటల్‌గా గుర్తింపు తీసుకొస్తామన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున బ్యాటరీ స్టోరేజి విదానం, పంప్డ్ హైడ్రో స్టోరేజి ఇతర అభివృద్ధి చెందిన విద్యుత్ స్టోరేజి సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. రూఫ్‌టాప్ సోలార్, డీ-సెంట్రలైజ్డ్ మైక్రో గ్రిడ్ల ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తిని ప్రజలకు మరింత చేరువచేసి, క్షేత్రస్థాయిలో ఇందన భద్రత పెంచుతామని వివరించారు.

# అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

**మంత్రివర్గ ఉపసంఘంతో చర్చించిన సిఎం చంద్రబాబు**

**పేదవారికి ప్రయోజనం కలిగించే రీతిలో మద్యం పాలసీ**

**లాటరీద్వారా ఆన్‌లైన్‌లో షాపుల లైసెన్స్‌ల జారీ**



మంగళవారం కొత్త మద్యం విధానంపై మంత్రులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అక్టోబరు నెల1 వతేది నుంచి అమలవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిలో నూతన మద్యం విధానంపై చర్చించేందుకు సిఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ విధానంపై మంత్రులు తమ అభిప్రాయాన్ని సిఎంకు వివరించారు. పేద వారికి ప్రయోజనం కలిగించే రీతిలో ఈ పాలసీ ఉంటుందన్నారు. గత ప్రభుత్వం మద్యం విధానం వలన అనేక మంది ప్రాణాలు కొల్పోయారన్నారు. ఇక గత ప్రభుత్వ విధానం ఇకపై ఉండదన్నారు. రాష్ట్రంలో నూతన మద్యం పాలసీని అమలు చేసే దిశలో ఆలోచన చేస్తూ, ఇందుకు సంబంధించిన పూర్వరంగం సిద్దం చేసింది. ఈ క్రమంలో పలు ప్రతిపాదనలు వెలుగులోకి వచ్చాయి. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా షాపుల లైసెన్సులు జారీ చేయనునున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వంలో మద్యం ప్రభుత్వం నిర్వమించారు. ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉంది. అటు ఇప్పటికే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కొత్తగా మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిదమైంది. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించిన విధి విధానాలు కూడ ఖరారుచేసింది.

ఈ క్రమంలో బుధవారం మంత్రి మండలి సమావేశంలో కొత్త లిక్కర్ పాలసీపై పూర్తి స్థాయిలో చర్చించింది, నిర్ణయం తీసుకుంది. రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆ అంశంపై చర్చించి ఈ నెల 19వ తేదీని దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేయనున్నది కొత్త మద్యం పాలసీకి సంబంధించి ఇప్పటికే దశలవారీగా సమీక్షా సమావేశాలు గతంలో నిర్వహించారు. నేటి సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీపై మంత్రులకు, అధికారులను సమాచారం తీసుకున్నారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రల్లో అమలులో ఉన్న మద్యం విధానాలపై అధ్యయనం చేశారు. అక్కడ ఏయే రకాల బ్రాండులు అమ్ముతున్నారు, ధరలు ఏ విధంగా ఉన్నాయి, మద్యం షాపుల నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరిగింది. అక్టోబర్ 1వ తేదీ నుండి రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో అమలు చేసిన విధి విధానాలను పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో లాటరీద్వారా మద్యం షాపులు ప్రైవేటు వ్యక్తులకు కేటాయించే విధానాన్ని చంద్రబాబు సర్కార్ తీసుకురానుంది.

గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించింది. ప్రభుత్వమే సొంత మద్యం బ్రాండ్లనుతయారుచేసింది వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సిఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం. అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు. అనంతరం అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం విధానం అమలు కానుంది. కొత్త మద్యం విధానంపై కీలక విషయాలను మంత్రివర్గ >>2



## బుల్డోజర్లు ఆపండి

**అక్టోబర్ దాకా కూల్చివేతలు వద్దు**

**ప్రభుత్వ, రైల్వే ఆస్తులు, పుట్‌పాత్‌లు, జలవనరుల ఆక్రమణలను తొలగించ వద్దు**

**-సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** అప్పటికప్పుడు బుల్డోజర్ న్యాయంచేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇటీవలి కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించే విషయంలో బాధితులకు ఉపశమనం ఇవ్వడం దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ వాదనలను విన్నతర్వాత అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలు >>2

## భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మళ్లీ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తాజాగా వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళా ఖాతం ఆగ్నేయ దిశగా వాయుగుండం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. నేడు, రేపు, ఎల్లుండి, ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో వానలు పడతాయని ప్రకటించింది.

పలుచోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వాన పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30-40 కీ.మీల వేగంతో ఈదురు గాలులు వీచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటికి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుడి అతి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి.

# వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజి

**ఇళ్లు కోల్పోయినవారికి తిరిగి కట్టిస్తాం**

**ప్రతి ఇంటికి రూ. 25 వేలు ఆర్థిక సాయం**

**విపక్షాలు విషం చిమ్మడం విచారకరం: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపత్కర పరిస్థితులను, ఆర్థిక ఇబ్బందులను ఎదర్కొంటూ ముందుకు వెళ్తున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వరద బాధితులకు, ప్రభావితులకు ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్రాజెక్టు ఆంధ్రుల హక్కు అన్నారు. ఈ ప్రాజెక్టును కాపాడుకుంటామన్నారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. 179 సచివాలయాల పరిధిలో భారీ వర్షాలు కారణంగా ఇళ్లు కొల్పోయిన వారికి ఇళ్లు కట్టిస్తామన్నారు. ప్రతి ఇంటికి రూ.25వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మొదటి అంతస్తులో ఉండే వారికి రూ.10వేలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చిన వారికి రూ.10వేలు, చిరు వ్యాపారులకు రే.25వేలు, చొప్పున ఇస్తామన్నారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా డ్యామేజీ అయితే రూ.9వేలు, పూర్తి డ్యామేజీ అయితే 20వేలు ఇస్తామన్నారు. సేరి కల్చర్‌కు రూ.6వేలు, పశువులకు రూ.50వేలు, వరికి ఎకరాకు రూ.10వేలు ఇస్తామన్నారు. చెరుకు రూ.25వేలు, డ్రాగెన్ ఫ్రూట్‌కు రూ.35000 ఇస్తామన్నారు. అరటికి రూ35వేలు, పసుపుకు రూ.35వేలు, కూరగాయలకు రూ.25వేలు, బిటిల్‌వైన్(ద్రాక్ష)కు రూ.75 వేలు, యామ్‌కురూ.35వేలు, మిర్చికి రూ.35వేలు, బొప్పాయికి రూ.25వేలు, టమోటొకు రూ.25 వేలు, జామకు రూ.25వేలు, పూదోటలకు రూ.25 వేలు, ఉల్లికి రూ.25 వేలు, నిమ్మ, మామిడితోలకు రూ.35వేలు, కాఫీ తోటలకు రూ.25వేలు పరిహారం అందిస్తారు. ఇవి కాక పలు పంటలకు ప్యాకేజీ ప్రకటిస్తున్నామన్నారు. రూ.40లక్షల టర్నోవర్ కంటే తక్కువ ఉన్న ఎంఎస్ఎంఇలకు రూ.50వేలు ఇస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. రూ. 40లక్షల నుంచి 1.50కోట్లు టర్నోవర్ ఉన్న వాటికి రూ.లక్ష అందిస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన చిన్న షాపుల యాజమానులకు రూ.లక్ష అందిస్తామన్నారు. అంతకన్నా ఎక్కువ టర్నోవర్ వున్న వాటికి రూ.1.50లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

టూ వీలర్లకు రూ.3వేలు, ఆటోలకు రూ.10వేలు, ఎంతఖర్చయిన తోపుడు బండ్లకు కొత్తవి ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ.25వేలు, పాక్షికంగా నష్టపోతే రూ.10వేలు ఇవ్వనున్నామన్నారు. చేపల చేరువులు నష్టపోతే హెకార్టుకు రూ.15వేలు అందిస్తామన్నారు. 10రోజుల్లో విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు. విజయవాడను పైల్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో బోట్ల ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించే కుట్రకు కొందరు ప్రయత్నించారు. వారికి చట్టం, >>2



మంగళవారం హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా సాగిన గణేశుని శోభాయాత్ర దృశ్యం

## హైదరాబాద్‌లో వైభవంగా గణేశ నిమజ్జనం

**హైదరాబాద్ (పంజాగుట్ట) ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** వెళ్లిరావయ్య గణపయ్య, మళ్ళీ రావయ్యా లంబోదరా అంటూ ఖైరతాబాద్ సప్తముఖ మహాగణపతిని భక్తులు గంగమ్మ ఒడికి సాగనంపారు. అశేషభక్తుల పూజలందుకున్న బడా గణేషుడి నిమజ్జనం దిగ్విజయంగా పూర్తి చేశారు. శోభాయాత్ర అద్యంతం కనులవిందుగా సాగింది. మహాగణపతికి అడుగడునా భక్తులకు నీరాజనం పలికారు. భారీ విఘ్నానాధితిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయడంతో మహాఘట్టం సంపూర్ణమైంది. గత పదకొండు రోజుల నుండి లక్షలాదిగా భక్తులు కొలిచిన ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా, ప్రశాంతంగా ముగిసింది. పోలీసులు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఒక ప్రణాళిక ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు >>2

## ప్రకాశం బ్యారేజ్ ఇంకా బయటకురాని బోట్లు

**తొలగింపు పనులు పరిశీలించిన మంత్రులు అనిత, నిమ్మల**

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్ల తొలగింపును మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత పరిశీలించారు. ఇంజనీర్లను బోట్ల తొలగింపు ప్రక్రియపై వివరాలు అడిగి తెలసుకున్నారు. జరిగిన బోటు తొలగింపు విధానాలను హోంమంత్రి వంగలపూడి అనితకి వివరించారు నిమ్మల. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ జత్వానీ కేసులో ఎవరినీ బలిపశువులను చేయడం లేదు. గత ప్రభుత్వంలో బలి పశువులను చేసారు. బోట్ల తొలగింపునకు అన్నిరకాల సహకారం అందిస్తాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించుకోవచ్చు. అనలిస్టులు టివిల ముందు మాట్లాడేటప్పుడు ఆలోచించారు. వందల బోట్లు కట్టేసి ఉంటే ఈ మూడు ఎందుకొచ్చాయని వ్యాఖ్యానించారు. ఇక జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఇంజినీర్లుతీవ్రంగా శ్రమిస్తున్నా బోట్లు భారీగా ఉండటంతో బోటు బయటకు రావడం లేదు.

తొలుత క్రేన్లతో ఎయిర్ బెలూన్లతో లేపేందుకు యత్నించినా ఫలితం రాలేదు. బోట్లు భారీగా ఉండటంతో డైవింగ్ టీంతో కట్ చేసేందుకూ సాధ్యపడటం లేదు. అబ్బులు టీం సైతం పలు విధాలుగా ప్రయత్నించినా బోటు బయటకు రాలేదు. సిఎం చంద్రబాబు, లోకేష్ సమీక్షిస్తూ ఏజన్సీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వెలికి తీయాలని ఆదేశించారని, ఒక్కో బోటు 80-100 టన్నుల బరువు ఉంటుందని నిపుణులు చెప్పినట్లు ఆయన అన్నారు. అధికారులు, ఇంజినీర్లు చేసే కొత్త ప్లాన్‌తో ఇవాళ బోట్లు వెలికితీత కొలిక్కి వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బిసి పారిశ్రామికవేత్తలకు చేయూత

**వారి వత్తినైపుణ్యాలు మెరుగు పరచడానికి విశ్వకర్మ పథకం**

**బిసిల ఆర్థికాభివద్ధికి సమగ్ర ప్రణాళిక**

**బిసి కార్పోరేషన్‌కు పునరుద్ధరణ చర్యలు**

**-సిఎం చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల నుంచి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుని వస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో మంగళవారం బిసి సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంటర్‌ప్రైనర్ డెవలప్‌మెంట్ ప్రోగామ్స్‌ను రూపొందిస్తామన్నారు. బిసి-ఎలో ఉన్నత అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి స్కీమ్ ఫర్ ఎకానిమిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీనోటిఫైడ్. సెమినోమాడిక్ ట్రైబ్స్ (సీడ్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. కేంద్రం ప్రభుత్వం అనుసంధానంతో చేపట్టామన్నారు. బిసిల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచి పిఎం- విశ్వ కర్మ పథకం వర్తింపచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కులాల వారిగా తలసరి ఆదాయం ఆధారం బిపిఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 68 కాపుభవనాలకు అనుమతులు మంజూరు చేయగా, వాటిలో నిర్మాణం చేట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన 2 భవనాలను పూర్తి చేయడానికి రూ.2.36కోట్లు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. మిగిలిన 66 కాపు భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జాతీయ బిసి కార్పోరేషన్ నుంచి ఏటా రూ.100కోట్లు రాబట్టడానికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామన్నారు. బిసి ఉపకులాల, ఎక్కడెక్కడ నివసిస్తున్నారు. వంటి వివరాలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహిస్తామన్నారు. బిసి కార్పోరేషన్‌ను పునరుద్ధరించే ఆలోచన చేస్తున్నారు. అనుసరణ జౌళీ, చేనేత రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తామన్నారు. జౌళీ, చేనేత రంగాల అభివృద్ధికి ఆర్థిక రాయితీలతో పాటు. ఆయా రంగాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తామన్నారు.

**బిసిలకు పెద్దపీట : మంత్రి సవిత**

బిలకు పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళీ శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో బిసిలు పూర్తిగా చితికిపోయారన్నారు. సిఎం నారా చంద్రబాబు రాకతో బిసిలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సచివాలయంలో బిసి కారో ్పరేషన్, ఈడబ్ల్యూఎస్‌పై సమీక్షా సమావేశం జరిగిందన్నారు. ఈ సందర్భంగా >>2



మంగళవారం న్యూఢిల్లీలో 8వ జలవరోత్సవాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## దండి కుటీర్‌ను సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ - 2024 లో పాల్గొనేందుకు గుజరాత్ లోని గాంధీనగర్ కు వెళ్లిన సిఎం చంద్రబాబును దండి కుటీర్‌ను సందర్శించాలని ప్రధాని మోడీ సూచించారు. మహాత్మా గాంధీ జీవిత విశేషాలను అత్యాధునిక టెక్నాలజీతో, అరుదైన చిత్రాలతో ఏర్పాటు చేసిన దండి కుటీర్ గురించి ప్రధాని మోడీ ద్వారా తెలుసుకున్న సిఎం చంద్రబాబు రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అనంతరం సందర్శించి కాసేపు అక్కడ గడిపారు. సందర్శకుల పుస్త కంలో తన అభిప్రాయాలను సీఎం చంద్రబాబు రాశారు. గాంధీజీని స్మరించుకుని ఆయన స్మృతికి నివాళులర్పిం చారు. దండి కుటీర్ సందర్శన తన జీవితంలో మరపురాని ఘటనగా గుర్తిండి పోతుందని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు.

గాంధీజి జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకునేలా దండికుటీర్ ఉందని అభిప్రా యపడ్డారు. అనంతరం సిఎం చంద్రబాబు గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో తేనేటి విందుకు హాజరయ్యారు. భారతదేశపు రాజకీయాల్లో విజనరీ లీడర్‌గా అభివృద్ధి పాలకుడిగా చంద్రబాబు నాయుడు తనకు ఎప్పటి నుండో స్ఫూర్తిగా ఉన్నారని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ కొనియాడారు. భూపేంద్ర పటేల్ ఆతిద్యానికి సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించి పలు ప్రభుత్వ పాలసీలపై గుజరాత్ సిఎంతో ఎపి సీఎంతో చర్చించారు. అనంతరం అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బయలుదేరారు.

# ప్రభుత్వానికి 100 రోజులు పూర్తి

## నేడు ఎన్డీఎ శాసనసభా పక్ష సమావేశం

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశం గురువారం మంగళగిరిలోనిసీకే కన్వెన్షన్ లో జరగనుంది. ఈ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి హాజరయ్యే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, లోటు పాట్లపై చర్చించనున్నారు. ఎన్డీఏ శాసనసభా పక్ష నేతలు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి తమ పాలనను ప్రజలకు వివరించడంపై ఆలోచన చేయనున్నారు. రేపు సికె కన్వెన్షన్ మంగళగిరిలో నిర్వహిస్తున్న ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి 164 మంది ఎన్డీఏ మిత్ర పక్ష శాసన సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# కొత్త మద్యం విధానం

>> ఉపసంఘం మీడియా సమావేశంలో వెల్లడించింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర నాదెండ్ల మనోహర్, సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్‌లు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించామని వారు తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు ఇస్తామన్నారు. కొత్త మద్యం పాలసీని రేపు కేబినెట్ ముందుపెడతామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డా రన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది. ఏపీలో మద్యం విధానంపై ఏర్పాటైన సబ్ కమిటీ అయిదుగురు మంత్రులతో సిఎం ఏర్పాటు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గతంలో మద్యం వ్యవస్థను వారి గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారని ఆయన అన్నారు. 70 శాతం మందితో ఎస్ఇబి అని పెట్టి ఎన్‌ఫోర్స్ మెంట్ లేకుండా చేశారన్నారు. ప్రభుత్వ షాపుల్లో జే బ్రాండ్‌లను మాత్రమే అందుబాటులో నుంచి విచ్చలవిడిగా దోచేశారని ఆరోపించారు. మద్యపాన నిషేధం అని దశల వారీగా ఎత్తేస్తామని చెప్పి పదేపదే మాటమార్చరన్నారు. విపరీతమైన రేట్లు పెట్టి సామాన్యులను అప్పులు పాలు చేశారని సామాన్యుల ఆధాయాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఈ దోపిడీ ఆదాయం వారి జేబుల్లో వెళ్లిపోయిందని అర్హత లేని వ్యక్తిని డిప్యూటేషన్‌పై తెచ్చి దోచేశారని ఆరోపించారు. నాశిరకం అయిన బ్రాండ్స్ తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్నారని, చాలామంది అనారోగ్యం పాలయ్యి చాలామంది మృత్యువాత పడ్డారని అన్నారు. డిస్టలరీల వ్యవస్థను మొత్తం వారి చేతుల్లోకి తీసుకున్నారు. షాపులలో రూ 150ది ఉందా, రూ. 200ది ఉందా అని అడగాల్సి వచ్చింది.

నాసిరకం మద్యంతాగలేక నాటుసారా, ఎన్‌డీపీఎల్ లకువెళ్లిపోయారు తెలంగాణ, తమిళనాడు, ఒడిశా నుండి ఎక్కువ మద్యం రాష్ట్రానికి వచ్చింది. 1994 తరువాత ఎపిలో పాలసీ దేశానికే ఆదర్శం అయ్యింది. ఇప్పుడు ఆరు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ పాలసీ, టాక్సేషన్ విధానంపై అధ్యయనం చేశాం. కల్లుగీత కార్మికులకు 10 శాతం షాపులు ఇస్తామని చెప్పాము. ఈరోజు నాల్గవ సమావేశం అయ్యింది. రేపు క్యాబినెట్ ముందు మా ప్రతిపాదనలను సరసమైన ధరలకు నాణ్యంమైన మద్యం అందించాలని నిర్ణయించాం. రేట్లు పెంచడం వల్ల చాలా మంది గంజాయికి, డ్రగ్స్‌కు డైవర్ట్ అయ్యారు. మరోవైపు మద్యం నియంత్రణకు కొంత ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయించాం. అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో వైభవంగా గణేశ నిమజ్జనం

>> తీసుకోవడంతో అనుకున్న సమయానికే నిమజ్జనం గావించారు. వేలాది మంది భక్తులు జయజయధ్వానాలు చేస్తుండగా ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నంబర్ క్రేన్‌వద్ద బడా గణేశుడి నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం ఆరు గంటలకే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతర్వాత ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. మార్గమధ్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చేయడంలో అధికారులు సఫలీకృతమవడంతో మధ్యాహ్నానికే హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుంది. శోభాయాత్ర మార్గమధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుసేన్‌సాగర్‌లో నీరు ఎక్కువగా ఉండడంతో తొలిసారి ఖైరతాబాద్ మహా గణపతి పూర్తిగా నిమజ్జనం కావడాన్ని భక్తులు కళ్లారా తిలకించారు. శోభాయాత్ర మొత్తం 7 గంటల 40 నిమిషాల్లో పూర్తయింది.

ఈ ఏడాది ఖైరతాబాద్ గణపతి ఏర్పాటు దగ్గర నుంచి నిమజ్జనోత్సవం వరకు ఎన్నో రికార్డులు సృష్టించిందని చెప్పవచ్చు. మొట్ట మొదటిసారిగా 70 వసంతాలు పూర్తి చేసుకోవడం, ప్రపంచ వ్యాప్తంగా మరెక్కడా చేయనివిధంగా 70 అడుగుల మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈసారి సంపూర్ణంగా నిమజ్జనం కావడం మరో విశేషమైతే 1982 లో నిమజ్జనంలో అప్పటి సిఎం టంగుటూరి అంజయ్య హెలికాప్టర్‌లో పూలవర్షం కురిపించగా ఇన్ని ఏళ్ళ తర్వాత 2024లో సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొనడం మరో విశేషంగా భక్తులు గుర్తు చేసుకున్నారు.

## ప్రత్యేక ప్యాకేజి

>> కాలం గట్టి సమాధానం చెబుతుందన్నారు. ప్రజలు టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. రాబోయే మన జీవితంలో టెక్నాలజీ వలన మార్పులు వస్తాయన్నారు.అందుకే ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ వాడకం ద్వారా తమ పనులన్ని అయ్యే విధంగా శ్రీకారం చూడతామన్నారు.



హ్యాక్‌థాన్ పోస్టర్ను ఆవిష్కరించిన ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్

### స్టార్ట్ ఆప్ సంస్థలను ప్రోత్సహిస్తూ.... నవంబర్ 24న

## విశాఖలో హ్యాక్ ఎపి హ్యాక్ థాన్

**విశాఖపట్నం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ ఆప్ సంస్థలను ప్రోత్సాహించే ఉద్ధేశ్యంతో నిర్వహించే హ్యాక్ ఎపి హా య్క్‌థాన్ కార్యక్రమం నవంబర్ 24వ తేదీన ఆంధ్రాయూనివర్సిటీ వేదికగా జరుగుతుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్ తెలిపారు. ఏ హబ్- ఇపిడిసిఎల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే 13వ ఎడిషన్ హ్యాక్ ఎపి హ్యాక్‌థాన్ వేడుక ఆవిష్కరణల ప్రక్రియలో సవాళ్లను ఎదుర్కొని పరిష్కారాలను ప్రదర్శించే ఆవిష్కర్తలకు కీలక వేదికగా నిలుస_ందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వాహకులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు.

ఈసందర్భంగా సిఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని సమస్యలకు పరిష్కారాలు ఆవిష్కరించే స్టార్ట్ ఆప్ సంస్థలను హ్యాక్‌థాన్‌లో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఈవెంట్లో పాల్గొనే స్టార్ట ఆప్ సంస్థలకు అద్భుతమైన అవకాశాలను అందించడంతో పాటు వారి ఆలోచనలు పరిష్కారాలకు 6లక్షల విలువ గల బహుమతులు అందజేస్తామని వెల్లడించారు.

స్టార్ట్ ఆప్ సంస్థలతో పాటు విద్యార్థులు వ్యవస్థాపకుడు నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సహా ఈవెంట్లో పాల్గొనవచ్చని వారిలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సమస్యలకు పరిష్కారాన్ని చూపుతూ హ్యాక్ ఎపి హ్యాక్‌థాన్ కార్యక్రమం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

వివరాలు కోసం రిజిస్టర్ చేసుకోవడానికి హెచ్ టి టి పి ఎస్ ://డాక్స్ . గూగుల్. కవ్ం/ ఫార్మన్/డి/ఈ/1ఫాలాఫ్ క్యూఎల్. సాడ్‌బి16 యాక్స్ఎన్‌పిజెడిపిఆర్3ఏఅడిఎఫెన్‌జె3ఎఫ్91డి ఎంజెఎన్3ఇంటు9క్యూక్స్ 8యుక్యూజెడ్-పిఎన్ వైపి6ఎక్స్ఎస్‌డిడబ్ల్యు/వ్యూఫామ్ వెబ్‌సైట్ ను సంప్రదించాలని సూచించారు. నవంబర్ 13వ తేదీ రాత్రి 9గంటల వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 21నుంచి మోడీ మూడు రోజుల అమెరికా పర్యటన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** ప్రధానిమోడీ ఈనెల 21నుంచి 23వ తేదీవరకూ మూడురోజులపాటు అమెరికా పర్యటనకు వెళుతున్నారు. అక్కడ క్వాడ్ దేశాల నేతల సదస్సులో పాల్గొంటారు. 21వ తేదీ మోడీ డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరిగే క్వాడ్ నేతల సదస్సులో పాల్గొంటారు. ఈసదస్సును వచ్చే ఏడాది భారత్ అధ్యక్షతన నిర్వహిం చేందుకు కేంద్రం అంగీకరించింది. అమెరికావైపు నుంచి వచ్చిన విజ్ఞప్తికి భారత్ సమ్మతించింది. గత ఏడాదికాలంలో క్వాడ్‌దేశాలు సాధించిన ప్రగతిపై సమీక్ష జరుపుతారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు అన్నిరంగాల్లోను సహక రించడం, వాటి ఆకాంక్షలకు అనుగుణంగా అభి వృద్ధిలో సాయంచేయడం వంటివి అజెండాగా ఉన్నాయి. ఇక 22వ తేదీ ప్రధానమంత్రి న్యూయార్క్‌లో భారత సంతతి కుటుంబాలతో ముఖాముఖి నిర్వహిస్తారు. అదేరోజు భారత్‌లోని అగ్రగామి కంపెనీల సిఇఒలతో సమావేశం అవుతారు. ఆతర్వాత 23వ తేదీ ఐక్యరాజ్యసమితిలో నిర్వహించే భవిష్యత్తు సదస్సులో పాల్గొంటారు. రేపటి మంచికోసం అంతర్జాతీయ పరిష్కారాలు అన్న థీమ్‌తో ఈసదస్సు జరుగుతోంది.

# రహదార్లను 100రోజుల్లో గుంతలు లేకుండా తీర్చిదిద్దండి

## - సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :** రాష్ట్ర ్ంలోని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆర్ అండ్ బి శాఖాధికారులను ఆదేశించారు, విద్య,ఉన్నత విద్య,మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అటవి, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక, గృహ నిర్మాణం, మహిళా శిశు, గిరిజన, యువజన సంక్షేమ శాఖల్లో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఆశాఖల కార్యదర్శులతో సమీక్షించారు.

ఆర్ అండ్ బి శాఖపై జరిగిన సమీక్షలో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద అన్ని రహదార్లను గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.రోడ్లపై గుంతలు సరిచేశాక సంబంధిత ఎఇ,డిఇఇ,ఇఇ,ఎస్ఇల నుండి వారి ప్రాంతంలోని రహదార్లుకు సంబంధించి గుంతలు లేవని సర్టిఫికేట్లు తీసుకోవాలని సీఎస్ స ్పష్టం చేశారు.రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ టెండర్లు ప్రక్రియను ప్రారంభించి టెండరు ఖరారు కాగానే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద లక్షా 25వేల గృహలను నిర్మించాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లు ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ వర్చువల్‌గా పాల్గొ్ని చెప్పారు.

అనంతరం పౌర సరఫరాలు,గిరిజన,మహిళా శిశు సంక్షేమ,యువజన సంక్షేమ శాఖలకు సంబంధించి 100రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ఆయా శాఖల కార్యదర్శులతో చర్చించారు.సమావేశంలో రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్,పౌర సరఫరాల శాఖ కమీషనర్,సెర్ ్ఫసీఈఓ వీరపాండ్యన్,ఎంఎయుడి జాయింట్ సెక్రటరీ రామ్‌మోహన్ పాల్గొన్నారు.అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, గిరిజన,మహిళా శిశు సం క్షేమ శాఖల కార్యదర్శులు కె.కన్నబాబు, సూర్యకుమారి,శాఫ్ ఎండి గిరిషా వర్చువల్‌గా పాల్గొన్నారు.

# బుల్డోజర్లు ఆపండి

>> అక్టోబరు ఒకటవ తేదీవరకూ నిలిపివేయాలని వెల్లడించింది. మరోవైపు వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. వచ్చే విచారణ తేదీవరకూ మీ చర్యలను ఆపమని మేం కోరినంతమాత్రాన కొంపలేమీ మునిగిపోవు అని జస్టిస్ బిఆర్‌గవాయి, కెవివిశ్వనాథన్ వ్యాఖ్యానించారు. ఈనెలలో ఇప్పటికే రెండుసార్లు వివిధ రాష్ట్రాలుచేపట్టిన బుల్డోజర్ చర్యలపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ ప్రాక్టీస్‌ను హీరోయిజంగా చూపే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించింది. తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టవద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీచేస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్ముకాశ్మీర్, హరియాణాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసులు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ రాష్ట్రాల్లో చాలాచోట్ల బిజెపి అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు నీటివనరుల ఆక్రమణల తొలగింపు విషయంలోమాత్రం తమ ఆదేశాలు వర్తించవని తెలిపింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే పియుసింగ్‌లు వాదనలు వినిపించారు. ఇప్పటికే ఈనెల 2వ తేదీ జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈతరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈకేసులో ప్రధాన పిటిషనర్‌గా జమాత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40 నుంచి 60 రోజులుముందుగానోటీసులుజారీచేయాలని చట్టవనయతిరేక కూల్చివేతలకు సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యుపి ప్రభుత్వం తరపునసొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# పారిశ్రామికవేత్తలకు చేయూత

>> పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న రూ.110కోట్ల డైట్ చార్జీల బకాయిలు విడుదలకు నిర్ణయం,రూ.20.52కోట్ల కాస్మోటిక్ చార్జీల బకాయిల విడుదల నిర్ణయం,వసతి గృహాల్లో సాధారణ మరమ్మత్తులకు రూ.10కోట్లు విడుదల .. ప్రీ మెట్రిక్,పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా రూ.133.78కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా రూ.89.18కోట్లు విడుదల నిర ్ణయం.చట్ట సభలో బిసిలకు ప్రాతినిద్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.100మంది అభ్యర్థులతో ఐఎఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు,రాష్ట్రంలోని అన్ని బిసి గురుకుల విద్యాలయాల్లో సిసీ కెమెరాలు ఏర్పాటు సీసి కెమెరాలను ఆర్టీజిఎస్‌కు అనుసంధానంచేసి నిరంతరం మోనటరింగ్‌చేస్తాం. రాష్ట్రంలో 5చోట్ల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుచేస్తాం...ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికోర్సులునేర్పిస్తామని మంత్రి సవిత తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 875796
2nd Prize Rs.7000/- 55592
3rd Prize Rs.3500/-
13585 22526 22986 27122 43880
53731 66497 73234 85123 88025
4th Prize Rs.200/-
1115 1261 1946 3486 4551
7206 7705 7770 9490 9675
5th Prize Rs.100/-
0301 0460 1211 2876 5917
6046 7528 7952 8194 9238
6th Prize Rs.50/-
0016 1045 2151 3928 5576 7509
0096 1068 2478 3949 5643 7754
0130 1216 2534 4011 5831 7811
0143 1317 2669 4215 5882 8751
0177 1338 2772 4297 5952 8865
0208 1400 2788 4321 5992 9067
0278 1446 2836 4428 6313 9106
0284 1457 2862 4457 6360 9119
0305 1465 2904 4584 6538 9130
0428 1570 3092 4707 6674 9180
0494 1595 3117 4791 6681 9425
0806 1647 3187 4849 6976 9486
0808 1776 3236 5055 7011 9566
0821 1867 3462 5143 7259 9608
0867 2064 3588 5230 7271 9774
0909 2118 3609 5256 7411
0958 2136 3713 5413 7426

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 058649
2nd Prize Rs.7000/- 01950
3rd Prize Rs.3500/-
04109 06728 13062 14418 21796
22668 34075 34991 37277 94265
4th Prize Rs.200/-
2041 3285 3445 3964 6987
7394 7945 8145 9104 9470
5th Prize Rs.100/-
0056 0934 1299 4376 4479
5252 5714 7347 8029 8230
6th Prize Rs.50/-
0017 2000 3446 5277 6547 8108
0042 2078 3657 5284 6582 8125
0111 2111 3790 5362 6809 8147
0122 2125 3794 5469 6863 8158
0175 2139 3833 5492 7028 8300
0376 2168 4114 5551 7058 8926
0465 2178 4509 5842 7268 9478
0541 2268 4640 5941 7408 9526
0780 2286 4713 6231 7453 9611
0984 2484 4838 6282 7485 9644
1072 2540 4895 6296 7525 9747
1089 2705 4980 6303 7619 9837
1522 2834 5085 6318 7622 9937
1600 2851 5102 6355 7642 9941
1617 3178 5138 6378 7850 9956
1762 3268 5201 6386 7851
1764 3298 5241 6405 8009

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 829768
2nd Prize Rs.7000/- 90530
3rd Prize Rs.3500/-
01778 08154 13118 16244 53272
65081 65749 67980 79510 91546
4th Prize Rs.200/-
0018 0634 0948 0994 1615
2083 2307 4027 4620 6283
5th Prize Rs.100/-
1419 5398 5553 5715 7090
7182 9033 9435 9751 9756
6th Prize Rs.50/-
0031 1995 4043 5254 6493 8369
0169 2146 4099 5372 6495 8628
0182 2259 4135 5530 6608 8779
0313 2271 4242 5602 7098 8784
0317 2305 4257 5606 7139 8948
0366 2426 4268 5659 7203 9004
0383 2682 4317 5673 7211 9021
0395 2697 4326 5674 7232 9094
0506 2768 4439 5689 7296 9096
0537 2918 4487 5751 7513 9135
0733 2999 4505 5757 7550 9523
0829 3113 4581 5799 7721 9612
0848 3464 4593 5958 7760 9675
1269 3605 4816 6239 7819 9676
1509 3865 4933 6329 7856 9745
1600 3991 5047 6363 8042
1732 4014 5244 6483 8263

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 030874
2nd Prize Rs.7000/- 93161
3rd Prize Rs.3500/-
05788 10644 14324 30181 55076
59356 61998 67036 78807 80901
4th Prize Rs.200/-
0542 2437 4567 4669 5503
5714 6313 7491 8114 9812
5th Prize Rs.100/-
1116 1185 1760 3056 3976
6035 7477 8735 9505 9917
6th Prize Rs.50/-
0002 2019 3828 5401 6932 8651
0060 2093 3847 5959 7227 8685
0268 2141 3865 5990 7304 8692
0335 2289 3870 6116 7320 8701
0400 2432 3898 6117 7593 8848
0625 2440 3955 6131 7611 9178
0767 2629 3990 6133 7679 9230
0807 2659 4052 6143 7700 9253
0844 2678 4114 6159 7811 9444
1192 2937 4177 6223 7826 9666
1206 2972 4204 6228 7917 9695
1486 3058 4721 6479 8230 9743
1518 3409 4765 6526 8277 9762
1743 3654 4766 6534 8301 9980
1805 3690 5072 6828 8324 9990
1824 3733 5095 6884 8384
1985 3790 5157 6905 8602

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 446851
2nd Prize Rs.7000/- 60240
3rd Prize Rs.3500/-
00875 30919 31519 32111 38925
41423 45484 67140 79782 86678
4th Prize Rs.200/-
1464 1837 2443 3844 3891
4653 7514 7663 8530 8940
5th Prize Rs.100/-
1634 1747 2803 4725 4808
5054 9208 9378 9537 9587
6th Prize Rs.50/-
0017 1891 3213 4204 6230 8663
0064 1904 3457 4240 6308 8665
0229 2008 3466 4312 6309 8765
0594 2218 3564 4409 6574 8832
0749 2397 3577 4535 6585 8871
0914 2400 3581 4609 6870 9097
0974 2429 3619 4610 7059 9117
0985 2710 3644 4866 7159 9354
1138 2746 3774 5188 7303 9523
1227 2859 3834 5237 7324 9569
1311 2878 3904 5281 7376 9689
1404 2945 4063 5385 7483 9753
1760 2965 4086 5391 7645 9845
1860 3016 4128 5659 7763 9910
1868 3049 4149 5871 7992 9958
1871 3121 4181 5882 8265
1887 3135 4188 6039 8301

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 566113
2nd Prize Rs.7000/- 02966
3rd Prize Rs.3500/-
00568 11493 15448 15882 16315
37254 71907 79992 85224 85607
4th Prize Rs.200/-
0071 0874 1623 3046 3949
5427 6277 7575 7785 9674
5th Prize Rs.100/-
1873 1999 2476 2829 3068
3363 6318 6778 8649 8872
6th Prize Rs.50/-
0041 1996 3744 5298 7155 8615
0131 2319 3798 5403 7242 8643
0132 2490 4065 5435 7272 8645
0162 2569 4146 5505 7293 8703
0223 2744 4243 5519 7297 8796
0424 2794 4286 5662 7463 8848
0450 2826 4336 5789 7578 9242
0739 2944 4362 6030 7625 9307
0886 2963 4405 6213 7745 9322
1149 3023 4508 6242 7783 9384
1210 3042 4553 6299 7828 9550
1234 3096 4726 6311 7908 9620
1354 3266 4784 6699 7934 9709
1393 3434 4840 6969 7969 9713
1673 3435 4941 6979 7974 9921
1683 3703 5113 7005 8163
1701 3718 5258 7104 8495

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 772616
2nd Prize Rs.7000/- 98751
3rd Prize Rs.3500/-
07869 16058 20829 21120 60085
62452 62456 75238 81552 90159
4th Prize Rs.200/-
0013 2565 3966 4009 4600
4625 6427 6632 7759 8573
5th Prize Rs.100/-
0594 2751 4929 5825 6191
7037 7467 7751 9439 9884
6th Prize Rs.50/-
0180 2140 3212 4700 5844 8034
0199 2145 3219 4775 5915 8117
0222 2308 3224 4820 6009 8254
0382 2448 3290 4832 6121 8302
0384 2536 3338 4853 6139 8392
0411 2697 3382 4911 6213 8630
0452 2702 3409 4991 6318 8836
0484 2821 3464 5059 6438 8884
0536 2829 3706 5263 6475 9046
0823 2874 3820 5365 6936 9129
0981 2895 3827 5429 7024 9370
1228 2941 4135 5522 7274 9404
1366 2970 4232 5568 7394 9493
1576 2978 4398 5582 7456 9746
1667 2999 4499 5643 7530 9910
1691 3025 4585 5730 7665
1917 3114 4609 5792 7679

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 957239
2nd Prize Rs.7000/- 67863
3rd Prize Rs.3500/-
09594 09783 18842 31389 32171
49675 52890 53432 94504 97838
4th Prize Rs.200/-
3285 4826 4960 5386 5509
5744 7295 8298 9541 9554
5th Prize Rs.100/-
0590 1963 3260 3900 4574
5448 5865 6144 7678 9139
6th Prize Rs.50/-
0015 1832 3305 4685 5964 7336
0221 1869 3333 4743 6040 7378
0380 2003 3360 4881 6047 7448
0837 2020 3395 4911 6088 7841
0891 2099 3556 5148 6107 8146
1057 2102 3751 5280 6168 8188
1114 2130 3823 5327 6342 8633
1144 2145 3837 5343 6563 8760
1250 2223 3844 5373 6630 8784
1292 2251 3860 5374 6678 9057
1615 2306 3888 5502 6795 9119
1665 2438 4165 5646 7002 9553
1691 2446 4181 5676 7049 9641
1698 2563 4342 5686 7144 9914
1704 2850 4356 5710 7217 9942
1767 3183 4462 5898 7264
1822 3294 4616 5939 7285

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 745797
2nd Prize Rs.7000/- 56932
3rd Prize Rs.3500/-
12407 23204 23729 34276 45219
56504 67291 78407 89263 91251
4th Prize Rs.200/-
1587 1931 6533 6569 7701
7788 8646 9376 9478 9605
5th Prize Rs.100/-
1076 1359 2041 2199 2937
4189 4341 5232 6875 8021
6th Prize Rs.50/-
0168 1833 3148 4845 6205 8152
0285 1989 3185 5210 6592 8165
0375 2113 3284 5284 6692 8192
0417 2272 3302 5295 6832 8261
0475 2305 3703 5405 6857 8298
0527 2350 3796 5411 6968 8420
0550 2351 3840 5504 7049 8628
0656 2370 3843 5641 7167 8641
0792 2686 3850 5705 7244 9001
0903 2825 3888 5803 7354 9019
1103 2946 4006 5804 7378 9258
1172 2953 4008 5857 7385 9267
1194 3051 4215 5921 7591 9309
1478 3058 4290 5943 7691 9645
1622 3061 4345 5966 7971 9834
1652 3095 4715 6009 8027
1687 3116 4742 6034 8072

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 175198
2nd Prize Rs.7000/- 65932
3rd Prize Rs.3500/-
02366 07892 08890 11255 26533
56812 59926 71203 77404 96921
4th Prize Rs.200/-
0294 0614 1391 5604 5795
6249 7287 7383 8543 8825
5th Prize Rs.100/-
0019 1429 2075 5570 6377
7562 7744 8016 8467 9362
6th Prize Rs.50/-
0022 1961 3606 5024 6164 7885
0051 2102 3614 5044 6577 8098
0404 2135 3661 5068 6639 8127
0486 2153 3852 5201 6658 8310
0682 2158 4015 5239 6966 8575
0828 2213 4030 5256 7005 9168
0888 2246 4136 5316 7099 9312
0960 2543 4445 5436 7124 9328
1134 2550 4450 5441 7329 9372
1337 2589 4562 5539 7346 9380
1424 2871 4574 5576 7408 9511
1457 3039 4651 5664 7460 9605
1553 3110 4730 5687 7483 9811
1652 3247 4755 5740 7571 9941
1762 3334 4806 5799 7574 9977
1801 3345 4989 5832 7708
1892 3586 5017 5886 7758

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 657246
2nd Prize Rs.7000/- 81245
3rd Prize Rs.3500/-
13940 24383 24691 35554 46862
57675 68432 79154 81620 92355
4th Prize Rs.200/-
1031 1825 2029 2976 3145
4275 5016 8194 8743 9909
5th Prize Rs.100/-
0448 3192 3542 5137 5446
5682 6353 7923 9077 9558
6th Prize Rs.50/-
0018 1884 3923 5635 7689 8789
0199 2026 4283 5639 7713 9055
0229 2386 4348 5867 7807 9089
0273 2434 4502 5873 7808 9284
0549 2448 4613 6162 7810 9357
0703 2555 4618 6199 7868 9436
0803 2664 4672 6525 7931 9439
0999 3075 4746 6576 8007 9450
1033 3172 4813 6658 8067 9607
1208 3233 4844 6944 8172 9749
1236 3379 5038 7000 8324 9912
1284 3496 5056 7006 8397 9940
1448 3571 5113 7241 8427 9947
1532 3610 5204 7259 8538 9987
1681 3675 5430 7269 8704 9995
1830 3825 5525 7461 8752
1866 3921 5571 7536 8766

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 127608
2nd Prize Rs.7000/- 71579
3rd Prize Rs.3500/-
00804 10465 11579 12214 19719
37391 54780 84475 92613 98628
4th Prize Rs.200/-
0595 1131 3831 4968 6764
7503 7796 9088 9943 9962
5th Prize Rs.100/-
1779 2188 2765 2973 4121
6010 7071 8114 8381 8696
6th Prize Rs.50/-
0059 1629 3044 4974 7004 8786
0143 1702 3148 5263 7077 8823
0256 1756 3594 5617 7103 8854
0319 1801 3655 5716 7499 9094
0380 1908 3941 5749 7507 9123
0437 1983 4035 5913 7615 9184
0500 2205 4062 5968 7749 9305
0618 2240 4143 6144 7777 9311
0666 2385 4227 6173 7811 9352
0763 2531 4336 6196 7852 9382
1149 2545 4402 6217 7885 9425
1271 2636 4634 6445 8108 9495
1301 2643 4744 6585 8159 9510
1375 2782 4833 6623 8311 9741
1395 2946 4855 6901 8456 9846
1431 2949 4913 6922 8522
1587 3036 4957 6966 8669

## వారం - వర్జ్యం

తేది : 18-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పౌర్ణమి ఉ.8.04, పాడ్యమి తె.4.19
పూర్వాభాద్ర ఉ.11.00
వర్జ్యం : సా.7.25-8.49
దు.ఉ.11.46-12.35
శుభసమయం : మహాలయ పక్షాలు ప్రారంభం
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కారించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

**కన్య :** భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**మకరం:** నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వివేకా కుమార్తె సునీత ఫిర్యాదు, సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారని సీఎం దృష్టికి తెచ్చారు. కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ చేయించాలని కోరారు. రాంసింగ్‌పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. సీఐడీ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తేవాలని కోరారు. సునీత విజ్ఞప్తి పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తనకు అన్ని విషయాలు తెలుసని విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు.

## జనసేన పార్టీ నుంచి జానీ సస్పెన్షన్

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తనపై లైంగిక వేధింపులుచేశాడంటూ ఓ లేడీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై పెట్టిన కేసు ఇప్పుడు జానీ మాస్టర్ పై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ యాక్షన్ తీసుకునేలా చేసింది. 21 ఏళ్ల లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని రాయదుర్గం పోలీసులు ప్రముఖ కొరియా గ్రాఫర్ జానీ మాస్టర్ పై కేసునమోదు చేశారు. గతంలోనూ జానీ మాస్టర్ పై చాలా ఆరోపణలు ఉన్నాయి. 2024 ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీలో చేరిన జానీ మాస్టర్ ఆ తరువాత పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. రీసెంట్ గా వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ జానీ పర్యటించాడు. జనసేన తరపున మాట్లాడే జానీ పై లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చెయ్యడంతో కేసు నమోదయ్యింది. దానితో జనసేనాని పవన్ కల్యాణ్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటారా అని ఈరోజు ఉదయం నుంచి చాలామంది వెయిట్ చేస్తున్నారు. జానీ మాస్టర్ పై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు కావడంతో జనసేన అధ్యక్షుడు డిప్యూటీ, సీఎం పవన్ కల్యాణ్ జానీ ని జనసేన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలి, ఇకపై జనసేన పార్టీకి జానికి ఎలాంటి సంబంధం ఉండబోదని జనసేన నుంచి ప్రెస్ నోట్‌ను విడుదల చేశారు. జానీ మాస్టర్ పై జనసేన పార్టీ ఇమ్మిడియట్ గా యాక్షన్ తీసుకోవడం పట్ల పలువురు పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నారు.

## బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి:

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ డిమాండ్ చేసారు. విజయవాడ ప్రకాశం బ్యారేజి నుండి కాలువ ద్వారా ఏలూరు వెళ్ళే నీళ్ళు ఒక వైపు,దాని దిగువ భాగాన బుడమేరు పారుతోంది.ఈ రెండు విడివిడిగానే వెళ్ళాల్సి ఉంది. 1902లో బ్రిటిష్ వాళ్ల కట్టిన దానిని ఇప్పటి అవసరాలకనుగుణంగా ఎత్తు లేపాల్సి ఉంది. తద్వారా ఏలూరు వెళ్ళే నీళ్ళు విడిగా,బుడమేరు నీళ్ళు అండర్ గ్రౌండ్‌గా పారాల్సి ఉందని,దీని ఎత్తు పెంచకుండా చంద్రబాబు నాయుడు రాత్రిపూట కూడ బోట్లెక్కి తిరగడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన బుడమేరు పాత యూటీని తీసివేసి,ఎత్తు పెంచి నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ముప్పు తప్పదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు.



విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవంలో మంత్రి సవిత

# బిసిల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### - బిసి ఇడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత, జౌళి మంత్రి సవిత

### - ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంత్యుత్సవం

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, టిడిపి ప్రభుత్వానికి బీసీలు బ్యాక్ బోన్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అని తెలిపారు. విజయవాడ నగరం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విశ్వకర్మ జయంత్యోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటం వద్ద ప్రత్యే పూజలు నిర్వహించారు. అనంతరంనిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. ప్రపంచ తొలి వాస్తు శిల్పిగా సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. చేతి వృత్తులకు ఆద్యుడిగానూ విశ్వకర్మను ఆరాధిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేశారన్నారు. ఆయనే స్వయంగా విశ్వకర్మ జయంత్యోత్సవంలో పాల్గొనాలని భావించారన్నారు. అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా ముద్ర పడిందన్నారు. అన్న ఎన్టీరామారావు బీసీల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేలా ఎన్నో కార్యక్రమాలను పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నెట్టెం రఘురామ్,బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలీ భాస్కర్ విశ్వకర్మ కార్పొరేషన్ జేఎండీ తనూజరాణి, జె. ఎం.డి జి. రమాదేవి హై కోర్టు అడ్వకేట్ చేవూరి స్వామి , బిసి సెల్ జనరల్ సెక్రటరీ వీరంకి గురుమూర్తి నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ, సింహాద్రి కనకాచారి సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే లక్ష్యం

### - రైల్వే స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభ కార్యక్రమంలో డిఆర్ఎం విజయ్‌కుమార్..



రైల్వేలో జరిగిన స్వచ్ఛత ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ కలలుకన్న పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే ప్రధాన లక్ష్యమని డిఆర్ఎం ఎం.విజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛ భారత్-స్వచ్ఛ రైలు కార్యక్రమం పదవ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛ రైలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహిసేవ-24 కార్యక్రమం రాయలసీమ జిల్లాలతోపాటు గుంతకల్లు రైల్వే డివిజన్ అంతటా ప్రారంభించామన్నారు. ముందుగా డిఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం ఎం.విజయకుమార్ రైల్వే సిబ్బందిచే స్వచ్ఛతాహీ సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కంట్రోల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. స్టేషన్ ప్రారంగణంలో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మురారి లాల్ మీ నా, ఆయా డిపోల ఇన్‌చార్జ్‌లు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఎంఎం డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మణికుమార్, ముఖేష్‌కుమార్ నగార్, మనోహార్, శ్రావణ్‌కుమార్, జయశంకర్ చౌహాన్, పగడాల వి.రామిరెడ్డి, టి.మురళీకృష్ణ, శ్రీనివాస్ సి.వీరయ్య, సుదర్శన్‌రెడ్డి శ్రీనివాస్ రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛతాహీ సేవ-24 షెడ్యూల్ :** ఈ సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారులు స్వచ్ఛతాహీ సేవ-24 కార్యక్రమం 10వ వార్షికోత్సవం పూర్తి చేసుకుంటున్న తరుణంలో మంగళవారం నుంచి గాంధీ జయంతి వరకు ప్రతి రోజు చేపట్టే కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 17న మంగళవారం స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛమైన సంభాషణ, 18, 19 తేదీల్లో బుధ, గురువారాల్లో స్వచ్ఛమైన రైల్వే స్టేషన్‌లు, 20, 21 తేదీల్లో శుక్ర, శని వారాల్లో స్వచ్ఛమైన రైలు బండి, 22న ఆదివారం స్వచ్ఛమైన రైలు మార్గం, 23న సోమవారం స్వచ్ఛమైన రైల్వే పరిసరాలు, 24, 25 తేదీల్లో మంగళ, బుధవారాల్లో స్వచ్ఛమైన ఆహారం, 26న గురువారం స్వచ్ఛమైన త్రాగునీరు, 27న శుక్రవారం స్వచ్ఛమైన జలాశయాలు, పార్కులు, 28న శనివారం స్వచ్ఛమైన శౌచాలయాలు, పర్యవరణం, 29న ఆదివారం స్వేచ్ఛా అంశంపై వ్యాసరచన పోటీలు, ఈ నెల 30న సోమవారం ప్లాస్టిక్ వినియోగం, నిషేదం, అక్టోబర్ 01న మంగళవారం స్వచ్ఛరైలు నిర్వహణపై సమీక్ష, సంవివరణ, స్వచ్ఛ అవగాహన ర్యాలీ, 02న బుధవారం స్వచ్ఛ దినోత్సవం ముగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలను రైల్వేలో అన్ని విభాగాల సిబ్బంది రైల్వే పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ రైలు కార్యక్రమాలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాల ముగింపు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాలు ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు మంగళవారంతో ముగిసాయి.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించి ఇఓ ఎన్వియస్ఎన్ మూర్తి మాట్లాడుతూ శివయ్య సేవలో పాల్గొనే అవకాశం తమకు శివయ్య కల్పించాడన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామోత్సవాలు జరిపించే భాగ్యం కల్గిందన్నారు. ఇక పవిత్రోత్సవాలు ప్రారంభించినప్పటి నుంచి అప్పటి వరకు వేసవిని మరిపిస్తూ ఎండలు కాస్తున్నాయన్నారు. వర్షానికి మృత్యుంజయ అభిషేకాలుల నిర్వహించాల్సి ఉందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సంప్రదాయాలకు ప్రతీకగా సంస్కృతిని భావి తరాలకు అందించే రీతిలో నిర్వహించినట్లు తెలిపారు. ఆలయంలో ఏడాది పాటు నిర్వహించిన పూజలు,సేవల్లో ఏదైనా తెలిసి తెలియ తప్పిదాలు జరిగి ఉంటే క్షమించు స్వామీ! అంటూ వేడుకున్నామని ఇఓ ఎన్వియస్ఎన్ మూర్తి తెలిపారు. ఉత్సవాలను సమయ పాలనతో ప్రతి రోజూ వేదమంత్రాలతో నివృత్తి కోరుకున్నామన్నారు. ఐదు రోజుల నుంచి ఆలయంలో ఇసుకేస్తె రాలనంత రద్దీ చోటు చేసుకుందన్నారు. సిబ్బంది మాత్రమే కాకుండా పవిత్రోత్సవాలను వచ్చిన భక్తులు కూడా దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారని ఇఓ వివరించారు. పవిత్రాలను దేవతా మూర్తులనే కాకుండా గోపురం వెలుపలి మరియు పైభాగాన ఆకాశ వినాయక స్వామి,స్వామి అమ్మవార్ల గోపురాల శిఖరాలకు కూడా పవిత్రాలను సమర్పించామన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని చుట్టుపక్కల పల్లెసీమలు పచ్చగా ఉండాలని,రైతులకు గిట్టుబాటు ధరలు లభించాలని ఆలయంలో పూజల సందర్భంగా శివయ్యను వేడుకున్నామని వివరించారు. పవిత్రోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవుని ఆశీస్సులు ఉండాలని పూజలు జరిపామన్నారు.



పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# కోటి నారు మొక్కల ఉత్పత్తితో దేశంలోనే కుప్పం ముందంజ

### - ఉద్యానవనశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు - కుప్పంలో జాతీయ స్థాయి శిక్షణ తరగతులు

**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ఉద్యానవన శాఖ పరిధిలో చేపట్టే ఆధునిక వ్యవసాయ విధానాలను గ్రామాల్లో రైతుల దరిచేర్చాలని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉద్యానవన శాఖ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో కూరగాయల నారు అంట కట్టే విధానంపై ఉద్యానవనశాఖ, ఇండో ఇజ్రాయిల్ అధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే కూరగాయల నారు అంటకట్టే విధానం కుప్పం హబ్‌లోనే ఉందన్నారు. తద్వారా ఎపి, కర్ణాటక, తమిళనాడు రైతులు లబ్ది పొందుతున్నారు. ఏటా ఇక్కడ కోటి నారు మొక్కలు ఉత్పత్తి చేస్తూ దేశంలోనే ముందంజలో ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన సాంకేతిక అధికారులకు అంటు మొక్కల ఉత్పత్తిపై కుప్పంలోనే శిక్షణ ఇస్తామన్నారు. కుప్పంలో హార్టీకల్చర్ హబ్‌లో అన్ని రకాల నారు మొక్కలు లభ్యమవుతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. తక్కువ నీటి ద్వారా అధిక వ్యవసాయ దిగుబడులు సాధించేందుకు బిందు సేద్యం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు. ఐదెకరాలలోపు పొలం కలిగిన రైతులకు బిందుసేద్యంతో రాయితీకింద తొంభైశాతం, ఐదునుంచి పది ఎకరాలు కలిగిన రైతులకు 75శాతం మేర రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో ఉద్యానవన శాఖ పరంగా చేపట్టే విజన్ డాక్యుమెంట్ 2029 గురించి క్లుప్తంగా వివరించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలో ఉద్యానవన పంటల సాగును మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు మూడు రోజుల పాటు ఉద్యానవనశాఖచే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు పిబినత్తం, కమతమూరు, చెల్దిగానిపల్లి, దాసేగానూరు, శెట్టిబళ్ల తదితర గ్రామాలను సందర్శించారు. ఈసందర్భంగా రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన, పట్టు పంటను పరిశీలించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అధికారులు, జిల్లా ఉద్యానవన అధికారి పాల్గొన్నారు.

# నీరు - చెట్టు పెండింగ్ నిధుల విడుదలకు సిఎం ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** నీరు - చెట్టు పెండింగ్ నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. నీరు - చెట్టు పెండింగ్ బిల్లులపై మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌లు సభ్యులుగా ఉన్న మంత్రివర్గ ఉపసంఘం సీఎం ను కలిసి పరిస్థితులు వివరించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నీరు చెట్టు బిల్లుల విడుదలపై ఈ సందర్భంగా సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు దశల వారీగా నిధులు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం ఆదేశించారు. తొలి విడతలో రూ.259 కోట్లు విడుదల చేయాలని సూచించారు.నీరు, చెట్టు కార్యక్రమాన్ని కొన సాగించాలని చంద్రబాబు ఆదేశించారు. వనాలు అభివృద్ధిని ఒక లక్ష్యంగా తీసుకోవాలన్నారు.ఇది పర్యావరణ హితంగా అందరు గుర్తించే విధంగా చర్యలుండాలన్నారు.

ఈ పథకం పరిధిలో పూర్తి స్థాయిలో బిల్లు విడుదలకు చర్యలు చేపడతామన్నారు.గత ప్రభుత్వ అక్రమాలకు.
అవినీతి నీరు చెట్టు కార్యక్రమాన్ని తీవ్రంగా నష్టం చేసిందన్నారు.

## ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ 19 నుంచి !

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానంలో భాగంగా ప్రజలు ఇంటి వద్దనుంచే నేరుగా బుక్ చేసుకునేందుకు వీలుగా ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని ఈ నెల 19 నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు గనులశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్ , యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. వివిధ శాఖలను చెందిన అన్ని జిల్లాల ఉద్యోగులకు శిక్షణ కూడా ఇచ్చారు. వాస్తవానికి ఈ నెల 11 న ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించాల్సి ఉంది. అయితే భారీ వర్షాలు, విజయవాడలోని వరద సహాయ కార్యక్రమాల్లో గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా, సంచాలకులు ప్రవీణ్‌కుమార్ బిజీగా ఉండటంతో సాధ్యం కాలేదు. ఈ నెల 18 న మంత్రి మండలి సమావేశం జరగనుంది. తర్వాత రోజు నుంచి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ మేరకు గనులశాఖ ఉన్నతాధికారులు అన్ని జిల్లాల అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇసుక డోర్ డెలివరీకి రవాణా ఛార్జీలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల నుంచి నదుల్లోకి రీచ్‌ల్లో తవ్వకాలు మొదలుకానున్నాయి. దీంతో ఉచిత ఇసుక దారి మళ్లకుండా ఇతరులు అధిక ధరలను అమ్మకుండా నిఘా ఉంచేందుకు జిల్లాల వారీగా టాస్క్‌ఫోర్స్ బృందాలనే ఏర్పాటు చేయనున్నారు. ఏ జిల్లాకు ఆ జిల్లా కలెక్టరే ఇందులోని అధికారులను నియమిస్తారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారికి పవిత్రమాలలు



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం అమ్మవారికి పవిత్రాలను సమర్పించారు. ఎంతో భక్తితో నూలుదారాలతో తయారుచేసిన పవిత్రమాలలను మూలవిరాట్టు అమ్మవారికి, ఉత్సవమూర్తులకు, అమ్మవారి గోపురానికి, ఉప ఆలయాల్లోని దేవతామూర్తులకు అలంకరింపజేశారు. అంతకు ముందు అమ్మవారి ఉత్సవమూర్తికి పసుపు, చందనం, పాలు,తేనె, కొబ్బరిజలంతో విశేష అబిషేకం చేశారు. అలంకరణ చేసి గృహస్థ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని ,పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ ఎఇఒ రమేశ్, అర్చకుడు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత

### - హోటళ్ల యజమానులతో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆహారభద్రత చట్టాలను, ప్రమాణాలను పాటిస్తూ తిరుమలలోని హోటళ్ళు,ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో భక్తుల ఆరోగ్యంకోసం పరిశుభ్రతను పాటించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు హోటళ్ళ యాజమాన్యంకు ఆదేశించారు. అన్ని తినుబండారాల దుకాణాలు,ముఖ్యంగా ఫాస్ట్‌పుడ్ సెంటర్లు ఆహారభద్రతా చట్టాలను పాటించాలన్నారు. లేకుంటే ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తిరుమలలోని హోటళ్ళ యజమానులకు ఫుడ్‌సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం తిరుమలలోని ఆస్థానమండపంలో హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల యజమానులు, సిబ్బందికి ఆహార భద్రత, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య పద్ధతులు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు ఆశాజ్యోతి, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదనప్రసాద్, విఎస్‌ఒ అల్లం సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు, తిరుమల ఆహారభద్రత విభాగం అధికారి జగదీష్, హోటళ్ళ ప్రతినిధులుపాల్గోన్నారు.

## శాస్త్రోక్తంగా అనంతపద్మనాభ వ్రతం



**తిరుమల,సెప్టెంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** భాద్రపద శుక్లచతుర్థశి సందర్భంగా తిరుమలలో మంగళవారం ఉదయం అనంత పద్మనాభవ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నిత్య కైంకర్యాలు పూర్తిచేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్ళి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామిపుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేదోక్తంగా చక్రస్నానమహోత్సవం నిర్వహించారు. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంతపద్మనాభవ్రతం నిర్వహించడం ఆనవాయితీ. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరిరోజు, వైకుంఠద్వాదశి, రథసప్తమి,అనంతపద్మనాభవ్రతంరోజుల్లో మాత్రమే చక్రస్నానం జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గోన్నారు. భక్తులు గోవిందనామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు.

## యాత్రికులకోసం నిరీక్షణ హాల్

### - భక్తులకు క్యూలైన్లలో సకల సదుపాయాలు

### - ఆకస్మిక తనిఖీల్లో టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవడంతో వసతికోసం సిఆర్‌ఒ వద్ద నిరీక్షించే భక్తులకోసం వెయిటింగ్ హాల్ ఏర్పాటుచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. సిఆర్‌ఒ వద్ద యాత్రికుల సమాచార కౌంటర్‌లో మరింతగా సేవలందించాలని సూచించారు. వసతి, ఇతర సౌకర్యాలపై తాజా సమాచారం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. పెరటాసిమాసం రావడంతో వరుసగా వచ్చే శనివారాలు తమిళ భక్తులతో మరింత రద్దీగా తిరుమల మారనుంది. ఈ నేపధ్యంలో వరుససెలవులు, పెరటాసిమాసం రావడంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఎస్‌ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్ లేని భక్తులు సాధారణ సర్వదర్శనానికి దాదాపు 20నుండి 24గంటల సమయం దర్శనానికిపడుతోంది. ఈ నేపధ్యంలో భక్తుల క్యూలైన్ కూడా ఆలయం వెలుపల చేరడంతో మంగళవారం మధ్యాహ్నం నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లను ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, పి.హరీంధ్రనాథ్, విఎస్‌ఒ అల్లంసురేంద్ర, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆకస్మిక తనిఖీలు చేశారు. సిఆర్‌ఒ జనరల్, నారాయణగిరిషెడ్లు, క్యూలైన్‌లు తనిఖీ చేసి బయట క్యూలైన్లలో వేచివున్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు. పాలు, టీ.కాఫీలను టిటిడి యాజమాన్యం అందించేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. భక్తుల సౌకర్యార్థం నిరంతరాయంగా పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను నియమించి భక్తులకు అసౌకర్యం లేకుండా చూస్తున్నామన్నారు. రానున్న నెలరోజులు పెరటాసి శనివారాలు కావడం, భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున భక్తులు సంయమనంతో స్వామివారి దర్శనానికి రావాలని ఇఒ శ్యామలరావు కోరారు. క్యూ లైన్లలో భక్తులకు పంపిణీచేస్తున్న అన్నప్రసాదాలను స్వయంగా స్వీకరించి రుచి, నాణ్యత పరిశీలించారు.



## తప్పుడుప్రచారాన్ని నమ్మొద్దు

### - ఆ వీడియో తిరుమలలోది కాదు: టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి :** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమలలో నాగిని డ్యాన్స్ చేశారని సామిజికమాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని, తిరుమల అతిధి గృహం కాదని టిటిడి స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
AP e-procurement నిట్ నం.03(1)/TO/KNL/2024-25, తేది: 12.09.2024
నంద్యాల జిల్లా నందు ఒక శ్లాబ్ కల్వర్ట్ పున: నిర్మాణం కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. పని అంచనా విలువ: రూ.40.00 లక్షలు. టెండర్ల స్వీకరణకు ఆఖరు తేదీ మరియు సమయము: 04.10.2024 మ.3.30 గం.లకు. తదుపరి వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ tender.apeprocurement.gov.inలో చూడవచ్చును. సం/- పర్యవేక్షక ఇంజనీరు, (ర.భ) వలయము, కర్నూలు
DIPR.No.14037/CL/Advt/1/1/2022-23, తేది: 17.09.2024

వార్త


మనం ఇతరుల కోసం ఏం చేస్తామో, అది మన శక్తికి నిదర్శనం. మనం ఇతరుల కోసం ఏ బాధల్ని అనుభవిస్తున్నామో అది మన ప్రేమకు నిదర్శనం.

-బిబిఎస్, డబ్ల్యు కాట్

# తుపాకుల మోత నడుమ ఎన్నికలు!

నిత్యం పోలీసుల గస్తీ, గాలింపు బృందాలు, చొరబాట్లు, ఉగ్రదాదులతో అతలాకుతలం అవుతున్న జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. 370వ అధికరణం రద్దుచేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత అనేక మంది వేర్పాటు వాదుల అరెస్టులు ఆపై ఉగ్రవాదుల ఏరివేతతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న జమ్ముకాశ్మీర్‌లో ఎట్టకేలకు మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్ము ప్రాంతంలో పట్టుకోసం ప్రయత్నిస్తున్న ఎన్డీయేలోని కీలక పార్టీ బిజెపి ఈసారి సైతం మొత్తం అన్ని సీట్లకు పోటీచేస్తోంది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేస్తామని, జనజీవన స్రవంతిలోకి జమ్ముకాశ్మీర్ ప్రజలు రావాలని, అభివృద్ధిలో సుందర నగరంగా కాశ్మీర్‌ను తీర్చిదిద్దుతామని చెపుతున్న బిజెపి అన్ని స్థానాలకు తన అభ్యర్థులను నిలబెట్టింది. అయితే అటు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోపక్క కాల్పులమోత కూడా అదేస్థాయిలో ఉంది. దశాబ్దాల తరబడి జమ్ము కాశ్మీర్‌ను పాలించిన ఫరూక్ అబ్దుల్లా కుటుంబం ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీతో పొత్తుపెట్టుకుని పోటీ చేస్తోంది. అబ్దుల్లా కుటుంబం పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీతో పొత్తులతో రంగంలోకి దిగుతోంది. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మహబూబా ముఫ్తీ మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కోణాల నుంచి చూస్తే రాజకీయంగా సంచలనాలు కూడా నమోదవుతున్నాయి. సుదీర్ఘకాలం తర్వాత ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో జరిగే ఎన్నికలపై పొరుగు దేశాల ఆసక్తి కూడా పెరిగింది. ఆక్రమిత కాశ్మీర్ భూభాగం నుంచి నిత్యం చొరబాట్లు కూడా పెరిగాయి. వాస్తవాధీన రేఖ వెంబడి రాజౌరి, పూంఛ్, అనంత్‌నాగ్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ఉగ్రమూకలు మాటువేసి కాల్పులు జరుపుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఈ అరాచకం మరింత పెరిగింది. ఈ ఎన్నికలు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వానికి ఒక విధంగా సవాల్ అనే చెప్పాలి. మొదటి విడత ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉగ్రవాదుల అరాచకాలను కట్టడిచేయడమే ఇప్పుడు అక్కడ మోహరించిన భద్రతా దళాలకు పెద్ద సమస్య. అను నిత్యం ఎక్కడో ఒకచోట తుపాకుల మోత మోగుతోంది. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలోనే ఓటర్లు తరలిరావడంతో ఎన్నికలు నిర్వహించవచ్చని కేంద్రం దృఢ నిర్ణయానికి వచ్చింది. దీనికితోడు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉండటంతో ఇప్పుడు శివారు రాష్ట్రంలో ఎన్నికలు అని వార్యం అయ్యాయి. ప్రధానిమోడీ అయితే తొలివిడత నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఆప్రాంతానికి వెళ్లారు. ఎక్కడైతే ఉగ్రవాదుల ప్రభావం ఎక్కువ ఉందని భావిస్తు న్నారో ఆప్రాంతంలోనే మోడీ ఎన్నికల ర్యాలీలు నిర్వ హించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా జమ్ము కాశ్మీర్‌పైనే ఎక్కువ దృష్టిపెట్టారు. కాశ్మీరీ పండిట్ ఓటు బ్యాంకుపై ఎక్కువ ఫోకస్ పెంచడంతో పాటు ముస్లిం మైనార్టీ వర్గాల ఓట్లను కూడా కొల్లగొట్టాలని అందుకు అనుగుణంగానే సంక్షేమ హామీలు కుమ్మరించింది. అటు కాంగ్రెస్ పార్టీ కూడా ఇందుకు తక్కువేమీ తినలేదు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని, 370 అధికరణం రద్దును తొలగించి అధికరణం ప్రత్యేక హక్కులు పున రుద్ధరిస్తామని హామీలిచ్చింది. ఆచరణకు అసాధ్యం అయి నా సుసాధ్యం చేసేస్తామంటూ ఈ రాజకీయ పార్టీలు హామీలు మాత్రం కుమ్మరిస్తున్నాయి. అసలు ఎన్నికలే వద్దని బాయ్‌కాట్ చేయాలని మరోపక్క ఉగ్రవాద గ్రూపులు స్థానికులనే మిలిటెంట్లుగా మార్చి అరాచకం సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అక్కడ జరుగుతున్న ఎన్నికలపైనే అందరి దృష్టిపడింది. ప్రపంచ దేశాలుసైతం జమ్ముకాశ్మీర్ ఎన్నికలపై ఎక్కువ ఫోకస్ పెంచాయంటే అక్కడ జనజీవనం సజావుగా లేదన్నది నిర్వివాదాంశం. భారతీయ జనతాపార్టీ మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు స్వేచ్ఛాజీవన వాతావరణం కల్పిస్తా మని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన పెంచుతామని, ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేస్తామని ఓటుబ్యాంకును తనవైపునకు మార్చుకునే ఎత్తుగడలు భారీగానే వేస్తోంది. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఏర్పాటుకావడం ద్వారా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించినట్ల వుతుందని, జమ్ముకాశ్మీర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని ఓటర్లకు గాలం వేస్తోంది. జమ్ముప్రాంతం ఎలా ఉన్నా బాంబులు, కాల్పులమోతతో దద్దరిల్లుతున్న కాశ్మీర్‌లోని 47 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం అంటే కత్తిమీద సాములాంటిదే. వేర్పాటువాదం వేళ్లూనుకున్న ప్రాంతంలో సమైక్య వాదం తో ముందుకు వెళుతున్న ఎన్డీయేకు ఈ ప్రాంత ప్రజలు పట్టం కడతారా లేదా అన్న సందేహాలను పక్కనపెడితే యువత ఇప్పుడు ఉద్యోగాల కోసం అర్రులు చాచి ఉన్నారు. వారిని ఉగ్రవాదం వైపు మళ్లకుండా చూసుకుంటే ఎన్డీయేకు అదే పెద్దఓటు బ్యాంకు అవుతుంది. 370వ అధికరణం రద్దు తర్వాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావడంతో ఇప్పుడు నిష్పాక్షికంగా, సజావుగా శాంతియుత వాతావరణంలో పూర్తయితే ఇకపై శివారు రాష్ట్రంలో దేశంలో ఉన్న అన్ని చట్టాలను అమలుచేసే రాష్ట్రంగా మారుతుంది. అయితే ఎంతవరకూ పాలకులు సఫలీకృతులవుతారన్నది ఎన్నికలనంతరం వచ్చే సీట్ల సంఖ్యాబలం మాత్రమే రుజువు చేస్తుందని నిర్ద్వందంగా చెప్పగలం.

మాటలతో కూడిన హృదయం లేని ప్రార్థన కంటే, మాటలు లేకుండా హృదయంతో చేసే ప్రార్థన గొప్పది.



మహాత్మాగాంధీ

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

*ప్రపంచంలో కోట్లాదిమంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారని (కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారని, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటుకోవడానికి నీరుసరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తలషేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగావాడ టం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి.*



రామ కిష్టయ్య సంగన భట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమోనీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు, ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసుకోవడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుంది. 2003లో అమెరికా క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటిచట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లోసింధు నాగరికత, ఈజిప్టులో నైలునది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారుతలిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో ఉంటుంది. ఘన రూపం అంటే మంచుగడ్డల రూపంలోనూ, ద్రవ రూపం సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి. వాయు రూపంలో భూమండలంపై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాములతోను, విషపూరిత రసాయన పదార్థాలతోను నీరు కలుషి





తమౌతున్నది. అలా కలుషితమైన జలం, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్ల వర్షాలు కురవడం సర్వ సాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటి కోసం మైళ్లకు మైళ్లు నడిచిపోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతోమంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి తాగునీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూ నేఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉన్నది ఉప్పునీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చేనీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86 శాతం, నదుల్లో 0.02 శాతంఉండగా, మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3 శాతం మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ, జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా, నీటిని వృథా చేస్తున్నాం. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాదిమంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారని (కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారని, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటు కోవడానికి నీరుసరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తలషేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలాఉంటుందో అంచనా వేయవచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగావాడ టం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●

# ఆర్థిక పతనావస్థలో పాలస్తీనా?

డి.జె. మోహనరావు

ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో జరిగిన తీవ్ర ఆర్థిక విధ్వంసాన్ని ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి నివేదిక వివరించింది. ఆర్థిక పతనం, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక ఒత్తిడి అంతర్జాతీయ జోక్యాల గురించి తెలిపింది. 7 అక్టోబరు 2023 హమాస్ దాడుల అనంతరం గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్య చేపట్టింది. గతంలో జరిగిన అన్ని సైనిక ఘర్షణల ప్రభావాల కంటే ఈ ఆర్థిక విధ్వంసం అధిగమించింది. గాజా ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన క్షీణతను చవిచూస్తోంది. 2024 ప్రారంభంలో గాజా వ్యవసాయ రంగం 80శాతం నఉండి 96 శాతం వరకు క్షీణించింది. నీటిపారుదల వ్యవస్థలు, పశుసంపద, పంట పొలాలు, తోటలు, వ్యవసాయ యంత్రాలు, ఆహార నిల్వ సౌకర్యాలతోసహా ఈ ప్రాంత ఆహారఉత్పత్తి సామర్థ్యాన్ని కుంగదీసింది. ఇప్పటికే ఉన్న అధిక స్థాయి ఆహార అభద్రతను ఇది మరింత దిగజార్చింది. ఈవిధ్వంసం ప్రైవేట్ రంగాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసింది. గాజా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన 82 శాతం వ్యాపారాలు దెబ్బతిన్నాయి. 2023 త్రైమాసికంలో 695.9గా ఉన్న జిడిపి 2024 వచ్చేసరికి 92.2కి పడిపోయింది. చివరి త్రైమాసికంలో జిడిపి 81శాతం క్షీణించింది. సంవత్సరం మొత్తానికి 22 శాతం జిడిపి తగ్గింది. 2024 మధ్య నాటికి గాజా ఆర్థికవ్యవస్థ 2022 స్థాయిలో ఆరవ వంతు కంటే తక్కువకు తగ్గిపోయింది. విధ్వంసం వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసెలం వరకు విస్తరించింది. వెస్ట్ బ్యాంక్ భయంకరమైన ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్ తన ఆక్రమిత ప్రాంతాలను విస్తరించింది. భూకబ్జాలు, పాలస్తీనా నిర్మాణాల కూల్చివేత, స్థిరనివాసులపై హింస పెరగడం వంటి అంశాలను ఈ నివేదిక నొక్కిచెప్పింది. తూర్పు జెరూసలేం పాత నగరంలో దాదాపు 80 శాతం వ్యాపారాలు పాక్షికంగా లేదా పూర్తిగా కార్యకలాపాలు నిలిపివేశాయి. 2023 మొదటి మూడు త్రైమాసికాలలో వెస్ట్‌బ్యాంక్ జిడిపిలో నాలుగుశాతం వృద్ధి నమోదు చేయగా, నాల్గవ త్రైమాసికం వచ్చేసరికి 19శాతం తగ్గి మొత్తం వార్షిక జిడిపి 1.9శాతం క్షీణించింది. పేదరికం, నిరుద్యోగం గాజా–వెస్ట్ బ్యాంక్‌ను తాకింది. ఈసంఘర్షణ గణనీయమైన ఉద్యోగ నష్టాలకు దారితీసింది. పాలస్తీనా కుటుంబాల ఆర్థిక స్థితి తీవ్రంగా దెబ్బతీసింది. సామాజిక కష్టాలను మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2024 నాటికి గాజాలో సుమారు 2,01,000 ఉద్యోగాలు పోయాయి. నిరుద్యోగిత రేటు 12.9శాతం నుండి 32 శాతానికి పెరిగింది. ఈ ఉద్యోగ నష్టాల ఫలితంగా రోజువారి కార్మిక ఆదాయ నష్టం 25.5 మిలియన్ల అమెరికన్ డాలర్లుగా ఉంది. 2022 నాటికి పాలస్తీనియన్ జనాభాలో 1.84మిలియన్ల మంది ఆహార అభద్రతలో ఉన్నారు. అక్టోబర్ 2023కి ముందు గాజా జనాభాలో 80శాతం మంది అంతర్జాతీయ సహాయంపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం పేదరికం గాజామొత్తం జనాభాను ప్రభావితంచేస్తుంది. పేదరికం వెస్ట్ బ్యాంక్‌లో వేగంగా పెరుగుతోంది. వెస్ట్‌బ్యాంక్‌లో 3,06,000 ఉద్యోగాలు కోల్పోయాయి. వెస్ట్ బ్యాంక్‌లో 2023లో 14శాతంగా ఉన్న నిరుద్యోగం 2024నాటికి 35.1 శాతానికి పెరిగింది. పాలస్తీనా ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం నెమ్మదించిన జిడిపి కారణంగా క్షీణించింది. 2023లో అంతర్జాతీయ దాతలమద్దతు జిడిపిలో కేవలం రెండు శాతానికి సమానమైన 358 మిలియన్ల డాలర్ల కనిష్టస్థాయికి పడిపోయింది. ఈ మొత్తం 2023లో పాలస్తీనా జిడిపిలో 8.1 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది గణనీయమైన బడ్జెట్ లోటుకు దారితీసింది. ఈ ఆర్థిక సవాళ్లు ఉద్యోగుల జీతాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి కీలకమైన ప్రజాసేవలను నిర్వహించడానికి ఆటంకం కలిగించాయి. ఈపరిస్థితి అప్పుల పెరుగుదలకు కారణమైంది. పేదలకు సామాజిక ఆర్థిక బదలీలు తగ్గాయి. నవంబర్ 2021 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు పాక్షికజీతాలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఆర్థికపతనాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని పరిష్కరించడానికి శాశ్వత శాంతిఅభివృద్ధికి పునాది వేయడానికి అంతర్జాతీయ సమాజ జోక్యంఅవసరం. ఆక్రమిత పాలస్తీనా భూభాగంకోసం సమగ్ర పునరుద్ధరణ ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి. అంతర్జాతీయ సహాయం మద్దతును పెంచడం, నిలిపివేసిన ఆదాయాల విడుదల, గాజాపై దిగ్బంధనాన్ని ఎత్తివేయడం వంటి తక్షణచర్యలు అవసరం. ●

# ప్రజావాక్కు



## నదుల అనుసంధానమే మేలు

వానాకాలంలో నదులలో నీటి ప్రవాహం ఎక్కువైతే వాటిని సముద్రంలోకి వదిలి వేయడం, వేసవికాలంలో నీటి కరవు ప్రతీ సంవత్సరంలో అందరికీ అనుభవమే. దేశంలోని నదులన్నీ అనుసంధానం చేస్తే వేసవిలో నీటి ఎద్దడిని లేకుండా చేయవచ్చని, పొలాలకు నీటిని అన్ని కాలాలకు సరఫరా చేయవచ్చని ఆనాటి కేంద్రమంత్రి ప్రముఖ సివిల్ ఇంజినీర్ కె.ఎల్ రావు ఒక ప్లాన్ తయారు చేసి అప్పటి ప్రధానికి నివేదించారు. దీని మొత్తం ఖర్చు కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఏ కారణం చేతనో ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దీనికయ్యే ఖర్చు కోట్లరూపాయలలో ఉంటుంది. ఇప్పుడయినా నదులమీద ఎత్తయిన ఆనకట్టలు కట్టి చుట్టుపక్కల గ్రామాలకు ముంపు లేకుండా చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గతంలో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## భృతికన్నా ఉపాధి మిన్న

ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలి. ఐ.టి రంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, వివిధ రకాలైన కొత్త పరిశ్రమలను నెలకొల్పటం ద్వారాయువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లవుతుంది. మనదేశంలో నేడు లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు. వీరికి నెలవారీ నిరుద్యోగ భృతి ఇవ్వచూపుతున్నారు. భృతి కన్నా వీరి జీవన స్థితిగతులు మారాలంటే ఉపాధి అవకాశాల కల్పనే శరణ్యం. ఈసత్యాన్ని మనపాలకులు గ్రహిస్తే యువత బతుకులు మారతాయనడంలో సందేహం లేదు.

-టి. తులసీమోహన్, గుంటూరుజిల్లా

## రాష్ట్ర అభివృద్ధి చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ హయాంలో ఎక్కువ అభివృద్ధి సాధించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలకు పరిష్కారంలభించాలి. యువతకు మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బాగా ధ్వంసమైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పవలసిన అవసరం ఉంది. అభివృద్ధి మరింత ఎక్కువ జరగాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నిబంధనలకు దూరంగా సెల్లార్లు

నగరాలు, పట్టణాలలోని వాణిజ్య సముదాయాలు, కార్పొరేట్ వైద్యశాలలు, బహుళ అంతస్తుల భవనాల్లో నిర్మిస్తున్న సెల్లార్లు నిబంధనలకు దూరంగా ఉంటున్నాయి. కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వీటిని ఉపయోగించుకోవాల్సి ఉండగా సెల్లార్లలో నిర్మాణాలు చేపట్టి ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. కొన్ని సెల్లార్లలోదుకాణాలు, స్టోర్‌రూములు, మెడికల్ ల్యాబ్‌లు, క్యాంటీన్లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సెల్లార్‌లో నిర్వహిస్తున్న సివిల్‌సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి వర్షపు నీరు చేరి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలవడం కలకలం రేపుతోంది. కార్పొరేట్ అధికారులు ఢిల్లీ ఘటనతోనైనా కళ్లు తెరిచి యజమానులు సెల్లార్ నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ఏకధాటిగా పడిన వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు వంకలు డ్యామ్‌లు నిండి అలుగులు పారుతున్నాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో సంబంధిత అధికారులు అప్రమత్తతో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. మారుమూల ప్రాంతాలలో వాగుల ఉధృత ప్రవహాన్ని గమనిస్తూ వచ్చిపోయే వారు జాగ్రత్తగా ఉండాలి. వారికి ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించేవిధంగా చూడాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈవర్షాలకుప్రమాదాలు జరగకుండాతగుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

## రోడ్లపై గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. రాత్రిపూట వాహనాలను నడిపించడంతో గుంతలు కన్పించక యాక్సిడెంట్లు జరిగిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎటువంటి చర్యలు తీసుకున్నా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా ఉండాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యువతకు జీవనైపుణ్యాల జాడ ఎక్కడ?

మల్లాడి శ్రీనగేష్

జీవన నైపుణ్యాలు అందరి జీవితాలలో ఒక మార్పును తిరుగులేని స్థిరత్వాన్ని సమకూర్చి ఓ అంతర్గత తత్వానికి జవసత్వాలనందించే ఓ ప్రక్రియ అని చెప్పక తప్పదు. యువతలో ప్రత్యేకించి కౌమార దశలో ఉన్న వారికి జీవిత సత్యాలను బేరీజువేసుకునే మెలకువలను నిగూఢమైన నైపుణ్యాలను జీవన నైపుణ్యాల అభ్యసన అందిస్తుంది. ఈనైపుణ్యాలను అలవరచుకొని ప్రయాణంసాగిస్తే సులభంగా చిక్కులేని మొక్కవోని దీక్షతో వారిభవిష్యత్తును నిర్మించుకోవడంలో సఫలీకృతమవుతారనేది సత్యం. జీవన నైపుణ్యాలు రోజూ అభ్యసించే పాఠ్యాంశాలలో పొందుపరచకపోయినా జీవన గమనంలో యువతకు తమ జీవితాలను మలచుకొనేలా తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయులు, సమాజం ఓ కీలకమైన పాత్రను పోషించాలి. మారుతున్న కాలంలో విలువలు, వికాసం కనుమరుగైపోతున్న ఈ తరుణంలో విభిన్న పోకడలతో యువత ఏది ఆచరణయోగ్యం, ఏది అయోగ్యం అనే మీమాంసలో ఉన్నారు. చదువే పరమావధి, కొలువే మా అవధియనే ఆతృతలో యువత కొట్టుమిట్టాడుతున్నారు. ఈ దశకు చేరుకొనే నాటికి అనగా కనీసం ఏడవ తరగతి వయసు, కనీసం 12వ యేటా నుండి పిల్లలకు జీవన నైపుణ్యాలను అలవరచుకొనేలా తల్లిదండ్రులు, పాఠశాలలు తమవంతు కృషి సాగించాలి. ఎందుకనగా మానసిక స్థైర్యాన్ని అందించి ఒక స్థిరమైన విలువలతో కూడిన జీవితాన్ని, పిల్లలు సాధించాల్సిన, చేరాల్సిన గమ్యాన్ని ఎన్ని అవరోధాలున్నా, అవగాహన లేకున్నా తాను తలచిన జీవన ఫలాలు అందించేలా అక్కున చేర్చుకునే ఒక నిజమైన నేస్తం జీవన నైపుణ్య శిక్షణ. ఈ జీవన నైపుణ్యాలను సహజమైన రీతిలో కుటుంబం, సమాజం తమ పిల్లలకు ముఖ్యంగా యువతకు అందించాల్సిన ఆవశ్యకత చాలా కనపడుతోంది. పిల్లలను ప్రేమతో పెంచడం వారికి కావలసిన అన్ని వసతులు, అవకాశాలు అందుబాటులో ఉంచడం తప్పనిసరైతే వారికి కావలసిన, సమాజంలో అనుకోని పరిస్థితుల్లో ఎదురయ్యే సమస్యలను దృఢంగాఎదుర్కొనే నైపుణ్యాలను, నేర్పరితనాన్ని అందించడం అవశ్యమని తల్లిదండ్రులు గుర్తించాలి. పిల్లలు ముఖ్యంగా కౌమార దశకు చేరుకున్న వారికి వయసు బట్టి తరగతి వారీస్థాయి కరికులం ఉన్నట్లు వయసువారీ జీవన నైపుణ్యాలను పిల్లల జీవన శైలిలో చొప్పించడం తప్పనిసరి. చదువుతో బాటు కౌమార లేదా యువ దశలో ప్రవేశించిన పిల్లలు సహజంగా కుటుంబం, సమాజం నుండి అలవరచుకోవలసిన విషయాలు అనేకం. దీనికి యువత కుటుంబ సభ్యులతో ఎక్కువ గడపడం, కుటుంబ కార్యకలాపాలలో భాగస్వామ్యం కావడం, ఉమ్మడి కుటుంబాల నేపథ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, సామాజిక కార్యక్రమాలకు హాజరుకావడం కూడా ఓ బడిలా భావించబడాలి. అందుకు కుటుంబీకులు తగిన వెసులుబాటు పిల్లలకు కల్పించాలి. ఎదుగుతున్న పిల్లలకు ముఖ్యంగా కౌమార దశలో ఉన్నపిల్లలకు సంభవించే శారీరక మానసిక, సామాజిక మార్పులు దృష్ట్యా పిల్లలకు ఆ మార్పులపట్ల, తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలి. ఆడ, మగ, అనే వ్యత్యాసాలు, బిడియాలను పక్కనపెట్టి ప్రతి విషయాన్ని తమ పిల్లలతో స్నేహంతో చర్చించాలి. అనుమానాలను నివృత్తి చేయాలి. దానికి తోడు వారిలో కనబడుతున్న భయాన్ని, భరాన్ని తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా పారద్రోలాలి. తమ పిల్లలు తమకు తాము వారి సామర్థ్యాలను తామే తెలుసుకునేలా చేయడం, సమస్యలు ఎదురైతే సుల



భంగా ఎలా పరిష్కరించుకోవాలి, తమ ఆలోచనలను అభిప్రాయాలను సంకోచించకుండా వ్యక్తీకరించేలా ప్రోత్సహించడం అటువంటి అవకాశాన్ని కల్పించడం, విమర్శనాత్మక విశ్లేషణ, అవగాహన, సృజనాత్మకత వైపు యోచించడం, పరస్పర వ్యక్తిగత సంబంధాలు ఏర్పరుచుకొనేలా ప్రోత్సహించాలి. సంస్కారం, జీవన నైపుణ్యాలు నేర్పని చదువు నిరర్థకమే కదా! మరో కోణంలో ప్రస్తుత పరిస్థితిలో మొబైల్, ఇంటర్నెట్, ఫేస్‌బుక్, ఇనిస్టాగ్రమ్, లింక్డిన్ ఇలా వివిధ మాధ్య మాలు పిల్లల్లో ప్రత్యక్షంగా, మిత్రులతో లేదా బంధువులతో, మరే ఇతరులతో సంభాసించే అవకాశమే కొరవడింది. మార్కుల సాధనా ఒత్తిడిలో, తల్లిదండ్రులు తమ పిల్లలపై తెలి యకుండా పిల్లల కష్టనష్టాలను బేరీజు వేయకుండా నిర్ధా రించే బరువైన భవిష్యత్ ప్రణాళికలు, తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, తమ పిల్లలకు ఒక రంగంలో ఇష్టం, పరిజ్ఞానం ఉన్నా పోటీప్రపంచానికి అలవికాని దారిలో తమ పిల్లలను ప్రయాణింప చేయడం తద్వారా తల్లిదండ్రులపైనే కాదు, మొత్తం తన జీవితం పైనే విరక్తి కలిగే అనేక విషయాలు, విషాదాలు అనేకం. ఖరీదైన మొబైల్, లాప్‌టాప్, ఇల్లంతా ఇంటర్నెట్, చదువుకోవడానికి కుటుంబ సభ్యులతో సంబంధం లేకుండా ఒక ప్రత్యేకగది, మాట్లాడితే సమ యం పోతుందేమో ఒక్క మార్కు తగ్గిపోతుందేమో అనే ఓ పిచ్చి ఆలోచన ఇవన్నీ ఎన్నో బాల్యాలను కౌమార దశలో ఉన్న ప్రతి వారికి ప్రశ్నార్థకమే. ప్రత్యక్షంగా కన్నా అంతర్జాలం ద్వారా మనం కలిసే, మాట్లాడే శాతమే ఎక్కువని చెప్పకతప్పదు. ఇక ఆరోగ్యం మానసిక పరిస్థితులు ఇవన్నీ మనకు ఒత్తిడిలు, సామాజిక సమస్యలు, తప్పుదారి పట్టించే పరిణామాలు ఇలా ఎన్నెన్నో. యుక్త వయసు మొదలుకొని పైన ఉదహరించిన నైపుణ్యాలతోపాటు ఆడపిల్లలు ప్రత్యేకించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు అనగా వ్యక్తిగత రక్షణ, ఆరోగ్య పరిరక్షణ, తోటి మగపిల్లలతో మెలుగునప్పుడు అనుసరించాల్సిన వ్యక్తిగత భద్రత, కౌమార దశలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా తీసుకోవలసిన భద్రతాంశాలు, ఆకర్షణలకు లోనుకాకుండా సాధించాల్సిన గమ్యం వైపునడిచేలా వ్యూహాన్ని రచించుకొని తద్వారా తన నైపుణ్యాలను పెంచుకోవడం పెద్దలు చెప్పే జాగ్రత్తలను పెడచెవిన పెట్టకుండా విశ్లేషించి ఆచరించేలా ప్రోత్సహించడం తప్పనిసరి. అంతర్జాలం లేదా సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ భద్రత వైపు పరిజ్ఞా నాన్ని అందించాలి. ఇక నిత్య జీవితంలో సమయపాలన, ఆర్థికసంబంధ విషయాలపై అనగా ఆదాయం, ఖర్చు పూర్తి అవగాహన, ఆడపిల్లల పట్ల గౌరవ భావం, మంచిసంభాషణ, వివేచనతో యోచించడం, ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడకుండా తమకు తాము నిర్ణయాన్ని తీసుకునేలా ప్రయత్నించడంలో తల్లిదండ్రులతో ఇంటి వ్యవ హారాల్లో పాలుపంచుకోవడం, తల్లిదండ్రులు కుటుంబంలో ఇటు పనిభారం, కుటుంబ బాధ్యత, ఆర్థికపరమైన సమన్వయం ఎలా చేస్తున్నారనే సూక్ష్మ విషయాలపై అవగాహన కల్పించడం తప్పనిసరి. ఇలా ఎన్నో విషయాలు ఏవిశ్వవిద్యాలయాలలో లేదా పాఠశాలల్లో కూడా బోధించలేరు. బోధించినా అవగతం చేసుకోవడం చాలా కష్టతరం. అందుకే అన్నారుపెద్దలు కుటుంబమే ఓ కళాశాల, సవాలక్ష సమస్య లకు పరీక్ష ఫలితాల వేదిక మన కుటుంబం అని. అందుకే జీవన నైపుణ్య శిక్షణలో కుటుంబం, సమాజం, ఓ ప్రత్యేక క్షేత్రస్థాయి అనుభవం. ఇవన్నీ ప్రస్తుత కాలంలో చదువుల కోసం ప్రతి నిమిషాన్ని లెక్కించే తరుణంలో కష్టంఅని భావించవచ్చు. కానీ ఇది ప్రతి తల్లిదండ్రులకు, పాఠశాలలో ఉపాధ్యాయులకు, పెద్దలకు సుసాధ్యమే. ఎలా ఈ విషయాలలో కొంత సమయాన్ని తప్పక కేటాయించాలి. ఆ కొద్దిసమయమే పిల్లల భవిష్యత్తును బంగారుమయం చేస్తుంది. ఒత్తిడి లేని విలువల జీవన నైపుణ్యాలనద్దినజీవితాలకు సుస్థిర పునాదిఅవుతుంది. అందుకు తమ గృహంలో ఒక గంట టెలివిజన్ లేదా మొబైల్ పక్కనపెట్టి పిల్లలతో గడపడం, సంభాషించడం, చర్చించడం, బంధువులతో కలిసేలా చేయడం, చదువంటే పుస్తకాలే కాదు కుటుంబం సమాజం ఓశిక్షణాలయమని రుజువుచేయాలి. ●

# వైద్యుల డిమాండ్లలో 99% ఆమోదం



## ● కోల్‌కతా కమిషనర్ బదలీ ● నగర ఉత్తర డిసిపి, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల బదలీ ● ఆందోళన విరమించనున్న కోల్‌కత్తా ఆర్జీకర్ వైద్యులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 17:** ట్రైనీడాక్టర్ హత్యాచారం కేసులో న్యాయంచేయాలని కోరుతూ నిరవధిక దీక్ష చేస్తున్న వైద్యులతో జరిపిన చర్చల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధిక శాతం వారి డిమాండ్లకు ఆమోదం తెలిపారు. వాటిలోభాగంగానే కోల్‌కత్తా కమిషనర్ వినీత్ గోయల్‌ను బదలీచేసారు. ఆయన స్థానంలో మనోజ్‌కుమార్ వర్మను నియమించారు. 1998 బ్యాచ్ అధికారి అయిన వర్మ ఇప్పటివరకూ శాంతిభద్రతల విభాగం అదనపు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసారు. అప్పటివరకూ ఆస్థానంలో జావేద్ షమీమ్ ఫనిచేసారు. వాస్తవానికి షమీమ్ కోల్‌కత్తా కమిషనర్ అని భావించారు. కానీ అందుకువిరుద్ధంగా వర్మ నియమితులయ్యారు. వినీత్ గోయల్ 1994 బ్యాచ్ అధికారి 2021 డిసెంబరు నుంచి ఆయన కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఆయన బదలీకాగా ప్రస్తుతం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అదనపు డిజిపిగా నియమితులయ్యారు. కమిషనర్‌తోపాటే మరో నలుగురు పోలీస్ అధికారులను కూడా బదలీలు చేయాలని వైద్యులు డిమాండ్‌చేసారు. ఆర్జీకర్ ఆసుపత్రి కళాశాల పరిధిలోని ఉత్తర డివిజన్ డిసిపి, అభిషేక్ గుప్తాను బదలీచేసి ఆయన స్థానంలో దీపక్ సర్కార్‌ను నియమించారు. ట్రైనీ డాక్టర్ తల్లితండ్రులకు గుప్తా సొమ్ములు ఆఫర్ చేసారన్న ఆరోపణలు చేయడంతో ఆయనపై బదలీ వేటుపడింది. చర్చలకుముందే కమిషనర్ గోయల్ అనేకసార్లు రాజీనామాచేస్తానని చెప్పారని, నిరసనతెలిపే వైద్యులు దుర్గాపూజ ఉన్నందున వేచిఉండాలనికూడా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.


కానీ వైద్యులు పట్టుబట్టడంతో ఆమె సోమవారం కోల్‌కత్తా కమిషనర్‌ను బదలీచేస్తామని ప్రకటించారు. డిప్యూటీకమిషనర్ నార్త్ డివిజన్, మరో ఇద్దరు ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కూడా బదలీచేస్తామని వెల్లడించారు. చర్చల అనంతరం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ 99శాతం వైద్యుల డిమాండ్లు పరిష్కరించామని వారంతా తమ యువసోదరులే నని ఆమె ప్రకటించారు. సిబిఐ కళాశాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, ఆసుపత్రి పరిధిలోకి వచ్చే తాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌లను అరెస్టుచేసిన తర్వాత వైద్యులు తమ నిరసనను మరింత పెంచారు. వారివల్లనే సాక్ష్యాలు మొత్తం తారుమారు అయ్యాయని వారు ఆరోపించారు. ఈకేసును సవ్యదిశలో దర్యాప్తుచేయలేదని, కోల్‌కత్తాపోలీసులు తమ తప్పులను కవర్‌చేసుకోడానికే ప్రయత్నించారని చెప్పారు. దీనికితోడు సిబిఐకూడా వారినే తప్పుపట్టింది. దీనితో వైద్యులు తమ నిరసనను మరింత ఉధృతం చేసారు. అయితే 39రోజులుగా నిరసనలు చేస్తున్న వైద్యులు చర్చల అనంతరం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిందని, అయితే ప్రభుత్వం వారిచ్చిన హామీలు అమల యిన తర్వాతనే తమ ఆందోళన ఉపసంహరించుకుంటామనిస్పష్టంచేసారు.



## మయన్మార్‌లో తుఫాను బీభత్సానికి 226 మంది మృతి!

### మరో 77 మంది గల్లంతు

**నేపిడావ్, సెప్టెంబరు 17:** మయన్మార్ భారీ వర్షాలకు కకావికలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షల మంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐక్యరాజ్య సమితి తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదేశీ సాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తోంది. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మందిని బలి తీసుకుంది.



## సూపర్‌బగ్స్ సమస్యతో వచ్చే పాతికేళ్లలో నాలుగు కోట్లమంది మరణం

### లాన్సెట్ అధ్యయన నివేదికలో వెల్లడి

**న్యూయార్క్, సెప్టెంబరు 17:** మానవాళిపైనా, జంతువుల్లోను యాంటిబయాటిక్స్ మితిమీరిన వినియోగం, దుర్వినియోగం వల్లనే సూపర్‌బగ్స్ ఉత్పన్నంతో లక్షలాదిమందికి ప్రాణాపాయం ఏర్పడుతున్నట్లు లాన్సెట్ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. యాంటీ మూక్రోబియల్ ఔషధాలు ఆధునిక ఆరోగ్యసంరక్షణలో కీలక పాత్రపోషిస్తాయి. అయితే వాటినికూడా ఎదుర్కొనేందుకు బ్యాక్టీరియా శిలీంధ్రాలుచేసే ప్రయత్నం ఆందోళన కలిగిస్తోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ టీమ్ లీడర్ మెహసేన్ నాగవి వెల్లడించారు. చిక్సకు అందని సూపర్‌బగ్స్ బారినపడి 2050 నాటికిప్రపంచ వ్యాప్తంగా నాలుగుకోట్లమంది మరణించే ముప్పు ఉందని అంతర్జాతీయ పరిశోధనల్లో తేలినట్లు లాన్సెట్ జర్నల్‌లో వెలుగుచూసింది. 1990 నుంచి 2021 మధ్య ఈ యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ కారణంగా పదిలక్షలమంది చనిపోయినట్లు తెలిపింది. ఈ సమస్యకుతక్షణం పరిష్కరించకుంటే ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధ్యయనం ఆందోళన వ్యక్తంచేసింది. బ్యాక్టీరియా, శిలీంధ్రాలను చంపేందుకు మనం వాడే యాంటీ బయాటిక్స్‌ను ఎదుర్కొనే క్రమంలో ఇవి యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్ (ఎఎంఆర్)గా రూపాంతరం చెందుతున్నట్లు గుర్తించారు. ఫలితంగా ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం కష్టంగా మారుతోందని, అంతకాకుండా సర్జరీ కేన్సర్ ట్రీట్‌మెంట్స్‌ను క్లిష్టతరంగా మారుస్తుందని తెలిపారు.

# ప్రధానికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



మంగళవారం భువనేశ్వర్‌లో పిఎం ఆవాస్ యోజన లబ్ధిదారులు ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న దృశ్యం


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ప్రధాని నరేంద్రమోడీ తన 74వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు, సన్నిహితులు అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. మీ వ్యక్తిత్వం పని బలంతో అసాధారణ నాయకత్వంతో దేశశ్రేయస్సు, ప్రతిష్టను పెంచారని, వినూత్న ప్రయత్నాలతో భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే మీ కలలు సాకారం కావాలని కోరుకుంటున్నామన్నారు. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలని తెలిపారు. అవిశ్రాంతమైన కృషి పట్టుదల దూరదృష్టితో దేశప్రజల జీవితాల్లో పలు మార్పులను తీసుకొచ్చారని, ప్రజాసంక్షేమంపై ధృఢ సంకల్పంతో అసాధ్యమైన ఎన్నింటినో సుసాధ్యంచేసి పేదల సంక్షేమంలో సరికొత్త రికార్డులు సృష్టించారన్నారు. భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలనే సంకల్పంలో దేశప్రజలను భాగస్వాములను చేసారని, మీ నాయకత్వంలో దేశప్రతిష్టను అంతరిక్షంవరకూ పెంచి ప్రపంచ వ్యాప్తంగా శాంతి,కరుణ, సానుభూతికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మీ మార్గదర్శకంలో దేశానికి సేవ చేయడం నా అదృష్టం అని కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తన శుభాకాంక్ష సందేశాలు చెపుతూ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

అంత్యోదయ అనే మంత్రంతో ప్రతిక్షణాన్ని దేశానికి దేశ ప్రజలకు అంకితంచేసి విజయవంతమైన ప్రధానిగా నిలిచారని అభినందించారు. సేవ, సుపరిపాలన అభివృద్ధితో భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మార్చాలనే మీలక్ష్యం అసామాన్యమని కొనియాడారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతు ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన రాజకీయ నాయకుడని వన్ ఇండియా బెస్ట్ ఇండియా దర్శనికుడయిన ప్రధానిమోడీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలన్నారు. మీనాయకత్వంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ బలపడుతున్నదని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నట్లు ఆదిత్యనాథ్ చెప్పారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు చెపుతూ మీ బలమైన నాయకత్వం దేశంతో పాటు ప్రపంచం మొత్తంచూసిందని, పేదల సంక్షేమంతోపాటు సమాజంలోని ప్రతివ్యక్తి సంక్షేమంపై శ్రద్ధవహించారని అందుకు మీరు ఎంతో అంకితభావంతో పనిచేసారన్నారు. మీ ధైర్యం, విశ్వాసం అలుపెరుగని మీ కృషి ప్రయత్నాల ఫలితంగా నేడు దేశం కొత్తశిఖరాలను తాకేందుకు వెళుతోందని, మీరు ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజ్‌నాథ్ అన్నారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థికవ్యవస్థలు క్షీణిస్తున్న సమయంలో దేశానికి ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నారని, ధృఢమైన స్థూల ఆర్థిక మూలాధారాలతో భారత్‌ప్రపంచంలోనే అతివేగంగా అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందని అన్నారు. మీరు ఆయురారోగ్యాలతో దేశాన్ని ఇలాగే ముందుకు నడిపించాలని కోరుకుంటున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వికసిత్‌భారత్‌వైపు దేశాన్ని తీసుకెళ్లడంలో మీనాయకత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని మా విదేశాంగవిధానం మీ దార్శనికతను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయాల్; నితిన్‌గడ్కరీ, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, సినీనటుడు మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి తదితరులు ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# కుట్రలు ఎక్కువ రోజులు దాగవు..

## వరుస రైలు ప్రమాదాలపై హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనుక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలుఉంటే వాటిని సరి చేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టు కుని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొం టున్నాం. మోడీ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 38



రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో రైల్వే ప్రాజెక్టులను ఆమోద ముద్ర వేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పిజి సిలిండర్లు, సైకిళ్లు, ఇనుపరాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెం బరులో 3 ఘటనలను గుర్తించారు. అత్యధి కంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్ లోని అజ్మీర్‌లోను ఈతరహా ఘటనలు వెలుగు చూశాయి.

# నాకూ సిఎం కావాలని ఉంది

## అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు



**ముంబయి, సెప్టెంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర సిద్ధం అవుతోన్న తరుణంలో ఎన్‌సిపి చీఫ్ అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎం పదవిపై మౌనం వీడారు. తనకు సిఎం కావాలని ఉందంటూ తన ఆసక్తిని బయటపెట్టారు. ప్రతిఒక్కరు తమ నాయకుడిని సిఎంగా చూడాలని అనుకుంటారు. ఎవరైనా సిఎం కావాలని అనుకుంటే వారు మెజారిటీ నంబర్‌కు చేరుకోవాలి. ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేరవు. ప్రతి ఒక్కరు వారు కోరుకున్నది పొందలేరు. అదంతా ఓటర్ల చేతిలో ఉంటుంది. 288 స్థానాలకుగాను 145 సీట్లు దక్కించుకోవాలి అని ఈ డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు చేశారు. దగ్డూషేఠ్ హల్వాయ్ గణపతి ఆలయంలో పూజల అనంతరం ఆయన ఈ విధంగా స్పందించారు.

రానున్న ఎన్నికలకు మా కూటమి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో ఎదుర్కోనుందని పవార్ వెల్లడించారు. మా కూటమిని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా కలిసి చర్చించుకుని తదుపరి సిఎంను ఎంచుకుంటాం అని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏక్‌నాథ్ శిండేను ముఖ్యమంత్రిని చేయాలంటూ శివసేన నేతలు డిమాండ్ చేస్తోన్న తరుణంలో పవార్ స్పందించడం గమనార్హం. దేవేంద్ర ఫడ్నవీస్‌ను మరోసారి సిఎం పీఠంపై కూర్చోబెట్టాలని బిజెపి నేతలు ఆకాంక్షిస్తున్నారు. మరోపక్క ప్రత్యర్థి వర్గం మహావికాస్ అఘాడీలో కూడా సిఎం ఆశావహులు చాలామందే ఉన్నారు. సిఎం అభ్యర్థి ఎవరనేది ప్రకటించకుండానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు ఆ కూటమి సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ నేపథ్యంలోనే మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే మాట్లాడుతూ తనకు ముఖ్యమంత్రి కావాలనే కోరిక లేదన్నారు. కూటమిలో ఎవరిని సిఎం అభ్యర్థిగా నిలబెట్టినా మద్దతు ఇస్తానన్నారు. ఎంవిఎ తన సిఎం అభ్యర్థిని ప్రకటించాల్సిన అవసరం లేదని, ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయనే దాని ఆధారంగా ఎవరనేది నిర్ణయిస్తామని ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ గతంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.



# సిబిఐ నిద్ర పోవడం లేదు కొంత టైం ఇద్దాం..

## వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు వ్యాఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచారఘటనపై సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నిద్రపోవడంలేదని, నిజాన్ని వెలికితీసేందుకు వారికి కొంత సమయం ఇవ్వాలని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అలాగే బాధితురాలి ఫొటో, పేరును వికిపీడియా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. సుప్రీంకోర్టు గత ఆదేశాల మేరకు ఈ కేసును సంబంధించి స్టేటస్ రిపోర్ట్‌ను సిబిఐ తాజాగా సమర్పించింది. దానిలో పేర్కొన్న విషయాలు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయని న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటివరకు గుర్తించిన వివరాలను బయటపెట్టడం వల్ల దర్యాప్తుపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. వాస్తవాలను వెలికితీయడం దర్యాప్తు లక్ష్యమని వెల్లడించింది. ప్రిన్సిపల్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను అరెస్టు చేశారని, దర్యాప్తు పూర్తయ్యే వరకు వేచి చూద్దామని తెలిపింది. ఘటన జరిగిన అయిదు రోజుల తర్వాత సిబిఐకి కేసు అప్పగించడం వల్ల పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, కేసులో పురోగతి పరిమితంగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. హత్యాచార ఘటన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళా వైద్యులకు నైట్ షిఫ్ట్ లేకుండా చూసుకోవాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించుకోవాలని ఆదేశించింది. మహిళలు రాత్రిపూట పనిచేయకూడదని మీరు ఎలా చెప్తారు? వారికి ఈపరిమితులు ఎందుకు? వారు మినహాయింపులు ఏమీ అడగలేదు. ఆ షిఫ్టుల్లో పనిచేయడానికి వారు సిద్ధంగానే ఉన్నారు. వారికి భద్రత కల్పించడమే దీనికి పరిష్కారం. అదే మీ విధి. పలు విభాగాల్లో మహిళలు రాత్రివేళ విధులు నిర్వరిస్తున్నారు అని బెంగాల్ ప్రభుత్వం చర్యను న్యాయస్థానం విమర్శించింది. ఏ రూపంలో కూడా బాధితురాలి వివరాలు బయటకు వెల్లడించకూడదు. ఈ ఘటనలో ఆమెకు సంబంధించిన ఫొటో, ఆమె గుర్తింపు వెల్లడిచేసే ఏ వివరాలనైనా సరే వికిపీడియా వెంటనే తొలగించాలి అని కోర్టు ఆదేశించింది. కొన్ని మీడియా సంస్థలు బాధితురాలి ఫొటో, పేరును ప్రచురించడంపై గత విచారణలోనూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అలాగే ఆర్జీకర్‌లో ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ వచ్చిన ఆరోపణలపై మరో స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ప్రస్తుత విచారణ సందర్భంగా సిబిఐని ఆదేశించింది. నిరసన తెలుపుతున్న వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెంగాల్ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది.

# అతిశి డమ్మీ సిఎం.. ఢిల్లీని దేవుడే కాపాడాలి

## విమర్శలు గుప్పించిన ఆప్ ఎంపి స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు17:** దేశ రాజధాని ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీపార్టీ నాయకురాలు, మంత్రి ఆతిశి ఎంపికయ్యారు. ఈ మేరకు జరిగిన ఆప్ శాసనసభాపక్ష నేతల సమావేశంలో ఆమె పేరును ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే ఈ నిర్ణయంపై పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అతిశి డమ్మీ సిఎం అంటూ మండిపడ్డారు. ఢిల్లీకి ఇది విచారకరమైన రోజు. ఉగ్రవాది అఫ్జల్ గురును కాపాడేందుకు యత్నించిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించారు. అఫ్జల్ గురుకు ఉరిశిక్ష పడినప్పుడు, అతడిని రక్షించేందుకు అతిశి కుటుంబం సుదీర్ఘకాలం పోరాడింది. అతడు అమాయకుడని, రాజకీయ కుట్రకు బలయ్యాడని చెబుతూ క్షమాభిక్ష ప్రసాదించాలని అప్పటి రాష్ట్రపతికి విజప్తి కూడా చేసింది. ఇప్పుడు అతిశి డమ్మీసిఎం అయినప్పటికీ ఆమె ఎంపిక దేశ భద్రతకు ఆందోళన కలిగించే అంశం. ఇక ఢిల్లీని దేవుడే కాపాడాలి అని స్వాతి తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. అటు భారతీయ జనతా పార్టీ కూడా దీనిపై స్పందించింది. నాయకత్వం మారినంత మాత్రాన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రవర్తనలో మార్పు ఉండదు. అవినీతికి ఆ పార్టీ కేంద్ర బిందువు. సిఎం పదవిలో కేజ్రీవాల్ ఉన్నా, అతిశీ ఉన్నా వారి అవినీతి కార్యకలాపాలకు బాధ్యత వహించాల్సిందే. ఈ అంశమే ప్రధానంగా వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉంటుంది అని బిజెపి ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ విమర్శించారు. కాగా స్వాతి మలివాల్ వ్యాఖ్యలపై ఆప్ నేత దిలీప్ పాండే తీవ్రంగా మండిపడ్డారు. ఆమె పార్టీని వీడాలని డిమాండ్ చేశారు. ఆప్ సభ్యురాలిగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. కానీ ఇప్పుడు బిజెపికి వంతపాడుతున్నారు. అతిశి ఎంపిక నిర్ణయం ఆమెకు నచ్చకపోతే రాజ్యసభ ఎంపిగా రాజీనామా చేయాలని అని పాండే విమర్శించారు.

# ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చినప్పుడే రాజీనామా చేసుండేవారు: రాజ్‌నాథ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంపై రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. ఆయనకు నైతికత ఉంటే ఆరోపణలు వచ్చిన రోజునే రాజీనామా చేసి ఉండేవారని విమర్శించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'కేజ్రీవాల్‌కు నైతిక విలువలు ఉంటే.. తనపై ఆరోపణలు వచ్చిన రోజే సిఎం పదవికి రాజీనామా చేసి ఉండేవారు. నిజం తేలేవరకు జైల్లోనే ఉండేవారు.

కానీ, ఆయన అలా చేయలేదు. ఇప్పుడు ఆయన ప్రజా న్యాయస్థానాన్నిఎదుర్కోవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం' అని రాజ్‌నాథ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. 'విదేశాలకు వెళ్లిన రాహుల్‌గాంధీ భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు. బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం మోడీ సర్కార్‌పై విశ్వాసం పెరుగుతూనే ఉంది' అని పేర్కొన్నారు.



# యుఎస్ జలాల్లోకి రష్యా సబ్‌మెరైన్

## నిశితంగా గమనిస్తున్నాం: అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో అమెరికా, రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అగ్రరాజ్య జలాల్లోకి మాస్కో సబ్‌మెరైన్లు ప్రవేశించాయి. అలస్కా తీరంలో బఫర్‌జోన్‌ను దాటి ఇవి ప్రవేశించినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ వెల్లడించింది. వీటి కదలికలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపింది.

రష్యా మిలటరీ వెజిల్ బృందంలో రెండు సబ్‌మెరైన్లు, ఒక ఫ్రిగేట్, ఒక టగ్‌బోట్ ఉన్నట్లు అమెరికా తీరభద్రత దళం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇవి సముద్ర సరిహద్దును దాటి 30 మైళ్ల లోపలికి వచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం అమెరికా ప్రాదేశిక జలాలను పరిధికి వెలుపల ఉన్న యుఎస్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో ఇవి ప్రయాణిస్తున్నట్లు పేర్కొంది.

సముద్రంలో మంచు ఫలకాలను తప్పించుకోవడం కోసం రష్యా నేవీబృందం ఈ మార్గంలో ప్రయాణించి ఉంటుందని యుఎస్ కోస్ట్‌గార్డ్ తెలిపింది. అంతర్జాతీయ నిబంధనలకు లోబడే వీటి ప్రయాణం ఉన్నప్పటికీ.. వీటి కదలికలను తాము నిశితంగా గమనిస్తున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. బేరింగ్ జలసంధి వద్ద అమెరికా సముద్ర సరిహద్దుల్లో కోస్ట్‌గార్డ్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో వీటిని గుర్తించినట్లు తెలిపింది.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం



## మంత్రి లోకేష్‌కు విరాళాలు అందించిన ప్రముఖులు

**మంగళగిరి,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :** భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌ను పలువురు ప్రముఖులు,వివిధ సంస్థల నిర్వాహకులు కలసి విరాళాలు అందజేశారు.ఎస్వీ యూనివర్సిటీ ఇన్‌చార్జీ విసి సిహెచ్ అప్పారావు,రిజిస్ట్రార్ ఎం.భూపతినాయుడు నేతృత్వంలో బోధన, బోధనేతర సిబ్బంది,ఉపాధ్యాయ,శాశ్వత ఉద్యోగులు,టైంస్కేల్ ఉదో యగులు,ఎన్ఎమ్మార్ ఉద్యోగులు,టిచింగ్ అసిస్టెంట్స్,పెన్షన్లు,కలపి రూ.47,46,380లు విరాళం అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు పాల్గొన్నారు. ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు,బోధనేతర సిబ్బంది ఆద్వర్యంలో విజయవాడ ముంపు ప్రాంతాల్లో 2వేల మందికి అవసరమైన నిత్యావసర వస్తువులు,బట్టలు పంపిణీచేశారు.ఏపి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రూ.5లక్షల విరాళం అందజేశారు. అమలాపురానికి చెందిన చెరుకూరి రామచంద్రరావు రూ.5లక్షల విరాళం అందజేశారు.హైదరాబాద్‌కు చెందిన సునీత డిజైనర్ బోటిక్ నిర్వాకురాలు ఎం.సునీత రూ.2,35,000విరాళం అందజేశారు.గుంటూరు కు చెందిన శ్రీరంగ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు జి.రామస్వామి రూ.1,11,111 లు విరాళం అందజేశారు .హైదరాబాద్‌కు చెందిన పొట్లూరి సాయి నాగార్జున రూ.50వేలు విరాళం అందజేశారు. విజయవాడ నిడమానురుకు చెందిన లాల్ బి రూ.55,555లు విరాళం అందజేశారు.కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారందరికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కోతి చేష్టలకు ఆర్టీసి డ్రైవర్ బలి

## చెట్టుకొమ్మ విరిగిపడి మృతి



**కోవూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ఆర్టీ బస్సు అద్దం మార్చుకునేందుకు 3 వందల కిలోమీటర్లు పైగా ప్రయాణించి జోనల్ వర్క్‌షాపు కు చేరుకొని తీరా అద్దం పని పూర్తి అయ్యే లోగా సంబందిత ఆర్టీబస్సు డ్రైవర్ కోతులు చేసిన చేష్టలకు అక్కడిక్కడే తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పడుగుపాడు పంచాయితీ పరిధిలోని ఆర్టిసి జోనల్ వర్క్‌షాపులో మంగళవారం చోటు చేసుకుంది.కోవూరు ఎస్ఐ రంగనాద్ ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా నారాయణ వనం కృష్ణం రాజు వారి కండ్రికకు చెందిన మావూరు శ్రీనివాసులు (61) పుత్తూరు ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్టీసు బస్సు అద్దం మార్చుకునేందు పుత్తూరు నుండి కోవూరు మండలం పడుగుపాడులో ఉన్న ఆర్టీసి జోనల్ వర్క్‌షాపులకు బయలు దేరాడు. మద్యహ్నం 2 .45 నిమిషాలకు ఆర్టీసి జోనల్ వర్క్‌షాపులకు బస్సు చేరింది. అద్దం పనులు చేస్తున్న నేపద్యంలో డ్రైవర్ శ్రీనివాసులు జోనల్ వర్క్‌షాపు ప్రాంగణంలో ఉన్న చెట్టుకింద కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఉపక్రమించాడు.ఈలోగా చెట్టుపైన ఉన్న కోతులు బాగా ఎండిన కొమ్మపై పడి గంతులు వేయడంతో కొమ్మ విరిగి సరిగా శ్రీనివాసులు తలపై పడింది.తీవ్ర గాయాలు పాలైన శ్రీనివాసులు అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్ సంఘటనా స్థలంలో ఉన్న మృతదేహాన్ని పరిసరాలను పరిశీలించాడు. ఈమేరకు అక్కడ జరిగిన సంఘటనను ఆర్టీసి కార్మికుల ద్వారా తెలుసుకున్నాడు. ఈమేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టరంకి తరలించారు.

# బెంగళూరు-పుట్టపర్తి ప్రత్యేక రైళ్లు అనంతపురం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** ప్రస్తుతం బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బెంగుళూరు మధ్య తిరిగే అన్ రిజర్వ్డు మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను త్వరలో అనంతపురం వరకు పొడిగించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే బెంగుళూరు డివిజన్ బెంగళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)- బెంగుళూరు మధ్య తిరిగుతున్న నెంబర్ 06515/16 మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని అనంతపురం వరకు పొడిగించేందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదం నిమిత్తం నైరుతి రైల్వే జోన్ ఉన్నతాధికారులు దక్షిణ మధ్య రైల్వేకు పంపారు.

**బెంగుళూరు-అనంతపురం మెమో రైళ్ల వేళలు :** బెంగుళూరు నుంచి అనంతపురం వెళ్లే నెంబర్ 06515 అన్ రిజర్వ్డు మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు ఉదయం 8:15 గంటలకు బెంగళూరులో బయల్దేరి, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 11:45/47, ధర్మవరం 12:30/35, అనంతపురంకు మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06516 మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు అనంతపురం నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 2:00 గంటలకు బయల్దేరి, ధర్మవరం 2:55/3:00 సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)

03:25/30, బెంగళూరుకు సాయంత్రం 7:30 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులకు బెంగళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బెంగళూరుల మధ్య రాకపోకలలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పులు లేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

# వరద బాధితులకు అమర రాజా భారీ విరాళం

## సిఎం చంద్రబాబుకు రెండు కోట్ల చెక్కు అందజేత



అమరరాజా తరపున చంద్రబాబు వరద బాధితుల కోసం విరాళం అందిస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణ

**రేణిగుంట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** ఇటీవల సంభవించిన వరదల వల్ల ఇటు ఆంధ్రప్రదేశ్‌కు అటు తెలంగాణ రాష్ట్రానికి విపరీతమైన నష్టం వాటిల్లిన నేపథ్యంలో రేణిగుంట(తిరుపతి) ప్రధాన కార్యాలయంగా ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్న అమర రాజా గ్రూప్ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రెండు కోట్ల రూపాయలు తెలంగాణకు కోటి రూపాయలు విరాళం అదజేసి తమ దాతృత్వాన్ని చాటుకుంది. అమర రాజా గ్రూప్స్ సహాయ వ్యవస్థాపకురాలు, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, అమర రాజా ఎనర్జీ మొబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాధిత్య గౌరీదేవి విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును, స్పీకర్ అచ్చంనాయుడు సమక్షంలో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్నసేవలు అభినందనీయమని కొనియాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి రెండు కోట్ల రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. అదే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి ఆయన్ని సన్మానించితెలంగాణ ముఖ్యమంత్రి నిధికి కోటి రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఇరు రాష్ట్రాల వరద ప్రభావిత ప్రాంతాలు, వరదల్లో చిక్కుకున్న ప్రజల ఆర్థిక స్థితిగతులు త్వరలో పునరుద్ధరణ కావాలంటూ ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయిలో చిత్తూరు బాల్ బ్యాడ్మింటన్ జట్టు ప్రథమ స్థానం

## జాతీయ స్థాయి పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

## స్టార్ ఆఫ్ ఆంధ్రగా నగరికి చెందిన తేజేష్

## బెస్ట్ అప్‌కమింగ్ ప్లేయర్‌గా నగరికి చెందిన లక్ష్మీనారాయణ

**నగరి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా అన్నవరంలో ఈ నెల 13,14,15 తేదీల్లోనిర్వహించిన 9వ సబ్ జూనియర్ అంతరాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు అత్యంత ప్రతిభను కనబరచి మొదటిస్థానంలో నిలిచిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ బి.జగన్నాథమనాయుడు, అధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 20 జట్లు 260 మంది క్రీడాకారులు ఈపోటీలో పాల్గొన్నారన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జాతీయ స్థాయి పోటీలకు బాలుర జట్టునుంచి కె.సి.తేజేష్(నగరి), వి.సి.హేమచరణ్(శ్రీకాళహస్తి) ఎంపిక కాగా బాలికల జట్టు నుంచి ఆర్.ప్రశాంతి(శ్రీకాళహస్తి)



స్టార్ ఆఫ్ ఆంధ్రగా ఎంపికైన నగరికి చెందిన తేజేష్

ఎంపికైందన్నారు. నగరికి చెందిన కె.సి.తేజేష్ స్టార్ ఆఫ్ ఆంధ్రగాను, లక్ష్మినారాయణ బెస్ట్ అప్‌కమింగ్ ప్లేయర్‌గాను అవార్డు అందుకున్నారు. జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25 నుంచి హర్యానా, రోథక్‌లో జరిగే 43వ సబ్ జూనియర్ నేషనల్ బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. స్టార్ ఆఫ్ ఆంధ్ర, బెస్ట్ అప్‌కమింగ్ ప్లేయర్ అవార్డులు అందుకున్న క్రీడాకారులను, జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను, అంతరాష్ట్ర పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.బాలాజీ, కోచ్‌లు, టి.గోపి, జయచంద్ర, మేనేజర్లు సుజాత, వి.ఏ.చంద్రశేఖర్, వి.చెంచురత్నం, మునికృష్ణ, నరేష్, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# యువ శక్తితోనే సింగరేణి ఉజ్వల భవిష్యత్

## ఐదేళ్లలో రూ.60 వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం

## ప్రజాపాలన దినోత్సవంలో సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** యువ కార్మికులు సంఘటితంగా తమ శ్రమ శక్తిని వినియోగిస్తేనే సింగరేణికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తదుపరి మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కృషి చేస్తే దేశంలోనే సింగరేణిని అగ్రగామి సంస్థగా ఉన్నత స్థాయిలో నిలపవచ్చన్నారు. సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడంతో పాటు, ఇదే సమయంలో ఉత్పాదకతను పెంచే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. పోటీ మార్కెట్‌ను తట్టుకునేందుకు నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

రానున్న ఐదేళ్లలో 60 వేల కోట్ల రూపాయల మేర టర్నోవర్‌ను సాధించే లక్ష్యంతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో రాజస్థాన్‌లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేనిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్ట్ స్టోరేజ్ ప్లాంట్లు, ఎన్టీపీసీలో మరో 800 మెగావాట్ల థర్మల్, ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌తో పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ వంటి పలు వినూత్న ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నామని వివ రించారు.

# దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు:

## దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ఉత్సవ ఏర్పాట్లపై పలుసూచనలు చేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 17, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో 2024లో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకు పటిష్ఠంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, అదనపు కమీషనర్ కె రామచంద్ర మోహన్, సిఇ శేఖర్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు, విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్ లు మంత్రిని కలిసి దసరా ఉత్సవ ఏర్పాట్లుపై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితంగా దర్శనం, శ్రీ అమ్మవారి భోజన ప్రసాదం, లడ్డూ, పులిహోర ప్రసాదం అందించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలాగా ఏర్పాట్లు త్వరితంగా, పటిష్టంగా పూర్తి చేయాలన్నారు.

**- ఎండోమెంట్ ప్రిన్సిపల్‌సెక్రటరీ సమీక్ష:** దుర్గమ్మ ఆలయంలో 2024 సంవత్సరంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్న తీరును శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమీషనర్ ఎస్ సత్యనారాయణకు వివరించారు. మంగళవారం కమీషనరేట్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో కమీషనర్ ఎస్ సత్యనారాయణ పలు సూచనలను ఇఒకు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు దసరా ఉత్సవ ఏర్పాట్లు చేసి సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిఇ శేఖర్, ఏడిసి చంద్రకుమార్, జెఎస్ఐ చంద్రశేఖర్ ఆజాద్, ఆలయవైదిక సిబ్బంది, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రమాదేవి, ఏఇఒలు రమేష్, చంద్రశేకర్, సుధారాణి, బి వేంకటరెడ్డి, జె శ్రీనివాస్, డిఇలు, ఏఇఇలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మకు కూచిపూడి నృత్యశౌరభాలతో నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో మంగళవారం

తాడేపల్లికి చెందిన శ్రీ సత్యకృష్ణకూచిపూడి కళానిలయం శ్రీ తాడేపల్లి సాయికృష్ణ వారి నృత్యం భక్తులను అలరించింది.

# వరద బాధితులకు భారీగా విరాళాలు

**విజయవాడ. సెప్టెంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:**వరద బాధితులకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సహా సామాన్య,మధ్యతరగతి చెందిన వారు స్వచ్ఛందంగా విరాళాలను అందిస స్తున్నారు. వారం సీఎం చంద్రబాబును కలుసుకుని స్వచ్ఛంధంగా చెక్కుల రూపంలోను,ఆన్‌లైన్ పేమెంటులు సీఎం సహయక నిధికి చేసిన దృవీకరణ పత్రాలను ఆయనకు అందిస్తున్నారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో కలిసి విరాళాలు అందజేసారు.హిందుజా గ్రూపు సంస్థప్రతినిధి ఆర్వీఆర్ చౌదరి,కె,వేణుగోపాల్ రూ.5కోట్లు, విక్రమ్ ఆదిత్య గౌరినేని,గల్లా అరుణకుమారి(అమరరా.ఆ ఎనర్జీ) రూ.రెండు కోట్లు,సీ,సెల్వమ్ అశ్విని ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1కోటి, కె,ఆనంద్ వెల్‌కం పిషరీస్ రూ.1కోటి,పొట్లూరి



సీఎం చంద్రబాబుకు వరదబాధితుల కోసం విరాళం అందిస్తున్న చలనచిత్ర నటి అనన్య నాగళ్ల

రమేష్‌బాబు ఎన్ఎంఎ ఫార్మా రూ.కోటి, శ్రీరామ్ సేవా సంకల్ప తరుపున ఎండీ వైఎస్ చక్రవరి రూ.1కోటి, కేసీపీ సిమెంట్స్ నుంచి వెలగ పూడి కవితాదత్ రూ.1కోటి, సిద్దార్ధ దగ విన్స్ బయోలిమిటెడ్ రూ.51లక్షలు, బి.శ్రీనివాస్,ఎండీ గోవింద్,పట్టాబి ఆగ్రోఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ రూ.50లక్షలు,సంగం మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ నుంచి దూళిపాళ్ళ నరేంద్ర కూమార్ రూ.50లక్షలు,జీఆర్ తంగమాలిగై జీఆర్టీ జ్యూయలరీస్ రూ.25లక్షలు, బిటెడ్ రవి(పులివెందుల) రూ.10లక్షలు,పి నరేంద్రబాబు డీపీఎస్ మేనేజ్మెంట్ రూ.5లక్షలు,సీనియర్ జర్నలిస్టు అంకబాబు రూ.5లక్షలు, చైతన్య విద్యాసంస్థలు(నందిగామ) అధినేత అమరనేని రమేష్‌బాబు రూ.5లక్షలు,

క్వాంటమ్ ఆసియా ప్రైవేటు లిమిటిటెడ్ రూ.5లక్షలు,డాక్టర్ సౌజన్య రూ.5లక్షలు, సినినటి అనన్య నాగళ్ళ రూ.2.50లక్షలు విరాళం అందించారు.వీరితో పాటు పలువురు విరాళాలను అందించారు.

# జీరో శాతం హెచ్ఐవి, ఎయిడ్స్ కేసులు నమోదే లక్ష్యం

## రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి

## విజయవాడలో హెఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ 5కె రన్

**విజయవాడ సెప్టెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జీరో శాతం హెచ్ఐవి, ఎయిడ్స్ కేసులు నమోదే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్..డైరక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు.యువతలో హెచ్ఐవి,ఎయిడ్స్ పై పూర్తి అవగాహన పెంచే విధంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్ద సహకారంతో 5కె రన్ నిర్వహించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని బీఆర్టీఎస్ రోడ్డు మీసాల రాజారావు వంతెన వద్ద నుండి బీఆర్టీఎస్ సిగ్నల్ పాయింట్ వరకు 5 కె రన్ ను మంగళవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.సిరిన, డీసీపీ గౌతమి శాలినిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట డైరక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారిని కూడా ప్రేమాభిమానాలతో ఆదరించాలన్నారు. అదే విధంగా రాష్ట్రస్థాయిలో గెలిచిన విజేత లు జాతీయస్థాయికు ఎంపికచేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను గోవాలో నవంబర్ 10 వ తేదీన నిర్వహించబోయే 10 కె రన్ జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో / హెచ్ ఐవిపై పురుషులలో 25 శాతం స్త్రీలలో 38 శాతం మాత్రమే అవగాహన కలిగి ఉన్నారన్నారు. యువతీ యువకులలో నూరు శాతం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగుతుందని తెలిపారు. హెచ్ఐవి అనేది తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుందని అలాగే ఒకే సిరంజిని పలువురికి వాడటం వంటి వాటి వల్ల కూడా హెచ్ఐవీ సోకే ప్రమాదం పొంచి ఉందని, అంతేకాకుండా మత్తు పదార్థాలకు బానిసైన యువత ఒకే సిరంజీని ఎక్కువ మంది వాడటం వల్ల ఈ వ్యాధి సంక్రమించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మన రాష్ట్రంలో 2030 నాటికి జీరో శాతం వ్యాధి వ్యాప్తి నిరోధకమే లక్ష్యంగా నిర్దేశించుకు న్నామన్నారు. 5 కె మారథాన్ రాష్ట్రస్థాయి పోటీల విజేతలు. పురుషుల విభాగంలో మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎ.పైడప్పడు, ద్వితీయ స్థానంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీహెచ్. సురేష్ తృతీయ స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వి. రమేష్‌లు నిలిచారు. అలాగే మహిళలు విభాగంగా మొదటి బహుమతిని ఎల్.మేరి గ్రేస్, ద్వితీయ బహుమతిని వి.చెన్నసీల , తృతీయ బహుమతిని ఎన్.రమ్య జాయ్ లు గెలుపొందారు. ట్రాన్స్ జెండర్ విభాగంలో మన్యం జిల్లాకు చెందిన మెల్లాకా నరేష్ మొదటి స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన జి.లీలావతి నిలిచారు. 5కే రన్ అనంతరం విజేతలకు నగదు బహుమతిగా చెక్కులు, మెడల్స్, సర్టిఫికేట్‌లు అందజేశారు. తృతీయ స్థానంలో నిలిచిన విజేతలకు కాంస్య పతకం, సర్టిఫికెట్‌లను ప్రాజెక్ట్ డైరక్టర్ డాక్టర్ ఎ.సిరి అందజేశారు. ఈ కార్యక్రమంలో జేడీలు భాగ్య లక్ష్మి, డాక్టర్ కామేశ్వర్ ప్రసాద్ డాక్టర్ టి మంజుల డీడీ డాక్టర్ చక్రవర్తి , ఏడీఎం డాక్టర్ ఉషా రాణి కో ఆర్డినేటర్లు డా.రాజేంద్ర ప్రసాద్, ఆదిలింగం ఏపీశాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లేడ్ , గంజాయి బ్యాచ్ అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 17,ప్రభాతవార్త** నగరంలో బ్లేడ్‌బ్యాచ్,గంజాయి బ్యాచ్, అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టాలని, నిర్మానుష్య ప్రదేశాలల్లో లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్,స్పెషల్ బ్రాంచి,ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది కో-ఆర్డినేషన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట నిఘాను ఏర్పాటు చేయాలని విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆదేశించారు. మంగళవారం సిటీ కమీషనరేట్ ఆఫీసులో జరిగిన నేర సమీక్షా సమావేశంలో కేసులలో త్వరతిగతిన దర్యాప్తును పూర్తి చేసి,కోర్టులో ఛార్జిషీటును ఫైల్ చేసి సిసి నెంబర్లు వచ్చే విధంగా చూడాలన్నారు.బ్లేడ్ బ్యాచ్,రౌడీ,కెడి,సస్పెక్ట్,గంజాయి సేవించే వ్యక్తుల మధ్య గాని గ్రూప్‌ల మధ్య కాని అంతర్గత విభేధాలున్నాయా అన్న విషయాన్ని గమనించి,వారికి కౌన్సిలింగ్ చేయాలని పేర్కొన్నారు. మహిళా సంబంధిత కేసుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటుసారా తయారీ, అక్రమ మద్యం, గంజాయి తదితర అక్రమ రవాణాలపై పటిష్ట నిఘాను ఏర్పాటు చేయాలని ఎస్ఈబి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దిశా వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాలలో గస్తీ ఎక్కువగా తిరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ, వాటి సంఖ్య తగ్గించ డానికి కృషి చేయాలని ఆదే శించారు. దీర్ఘ కాలంగా పెండింగ్‌త లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, మహిళలు,చిన్న పిల్లలకు



సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సంబంధించి నమోదైన కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు కఠిన శిక్షలు పడేలతా కన్విక్షన్ బేస్‌డ్ పోలీసింగ్ విధానం ద్వారా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అసలత్వం ప్రదరిస్తే సహించేది లేదని, ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహ రించాలని అధికారులను ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎటువంటి తావివ్వద్దని అలాంటి వాటిల్లో ఇన్వాల్వ్ అయిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ పహారా,యాంటీ నార్కోటిక్ బీట్స్,ఎస్‌బి బీట్స్,ట్రాఫిక్ బీట్స్,ఈవ్ టీజింగ్ బీట్స్‌లతో పాటు బ్లాక్ స్పాట్‌ల వద్ద తప్పనిసరిగా బీట్ సిస్టం డెవలప్ చేయాలని తెలిపారు.

## తెలంగాణ సహాయ నిధి కోసం ఎపి గ్రామీణ వికాస్ బ్యాంక్ రూ.65 లక్షల విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 17:** వరద బాధితుల సహాయం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.65లక్షలు విరాళంగా అందించారు. బ్యాంకు చైర్మన్ కె.ప్రతాపరెడ్డి, బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మక్కడ్ చైర్మన్ సెక్రటరీ ఆర్.యశ్వంత్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో స్పందించి ప్రభు త్వానికి అండగా తమ వంతు చేయూతను అందించిన ఏపీజీవీబి కార్యవర్గా నికి సిబ్బందికి ఈ సందర్భంగా సిఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు.

## పోలీసు విభాగాల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం పోలీసు విభాగాల్లో ఘనంగా జరిగింది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఐజి ఎం.రమేష్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎఐజిలు రమణకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 17వ తేదీ ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. ఆపరేషన్ పోలోలో భాగంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి, ప్రజాస్వామ్య పాలనకు నాంది పలకడం జరిగిందని ఆయన తెలిపారు. నిఘా విభాగం ప్రధాన కార్యాలయంలో నిఘా విభాగం డిజి శివధర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నిఘా విభాగం అధికారులు పలువురు పాల్గొన్నారు. దీంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, అన్ని జిల్లాల పోలీసు విభాగాలు, బెటాలియన్ల కార్యాల యాలలోనూ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఆయా విభాగాల్లో అక్కడి అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసి వందనం సమర్పించారు.

## 24 వరకు పిజి లాసెట్‌కు దరఖాస్తు గడువు

### 26, 27 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### 30న సీట్ల కేటాయింపు.. కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. కౌన్సెలింగ్‌లో సీటు పొందడం కోసం ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్టు పీజీ లాసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. 28న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ అవకాశం కల్పించగా.. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొం దిన అభ్యర్థులు అక్టోబర్ 1 నుంచి 5 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

## ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు అమలు చేసాం

### హామీలతోపాటు అనేక కార్యక్రమాలు చేపట్టాం

### తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ చేసిందేమిటి?

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం 100 రోజుల పాటు రైతులు, యువత, మహిళలతో సహా అన్ని వర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు ప్రజాసంక్షేమం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల కోసం రూ.3లక్షల కోట్ల రూపాయలను కేటాయించామని, కనీస మద్దతు ధర కోసం రూ.2లక్షల కోట్లు కేటాయించామన్నారు. ముద్ర రుణపరిమితి పెంచామన్నారు. 75వేల మెడికల్ సీట్లు మంజను చేసామని, మూల ధన వ్యయం కింద మౌలిక సదుపాయా కోసం రూ.11లక్షల 11వేల కోట్లు రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ చార్జీలను తగ్గింమన్నారు. ఇలా కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. మరి తొమ్మిది నెలలో ఆరు గ్యారెంటీలను కూడా ఎందుకు అమలు చేయలేకపోయిందన్ని ప్రశ్నించారు. తొమ్మిది నెలల పాలనలో నెరవేర్చిన హామీలపై సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో ప్రజలు కాంగ్రెస్‌ను క్షమించబోరని అన్నారు.

యువత అభ్యున్నతిలో భాగంగా 4కోట్ల 10 లక్షల మంది యువతకు లాభం చేకూర్చేందుకు 2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీని ప్రకటించామన్నారు. వెయ్యి ఐటిఐలను అప్‌గ్రేడ్ చేసేందుకు 20లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని ప్రణాళిక రూపొందించామన్నారు. మౌలిక వసతులు, కనెక్టివిటీ కోసం రూ.3లోల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాజెక్టులను రూపొదించినట్లు తెలిపారు. 50,600 కోట్ల రూపాయలతో ఎనిమిది నేషనల్ హైస్పీడ్ రోడ్ కారిడార్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. న్యాయంపై దృష్టిసారించి మూడు కొత్త క్రిమినల్ చట్టాలను ప్రవేశపెట్టడంతో పాటు పేపర్ లీకలను నివారించేందుకు పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టాలన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## బస్‌భవన్‌లో ప్రజాపాలన దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** టీజీఎస్‌ఆర్టీసీ కేంద్ర కార్యాలయం బస్ భవన్‌లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.రవీందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఫైనాన్స్ అడ్వయిజర్ హెచ్‌వోడీలు తదితరులు పాల్గొన్నారు.

**ఆబ్కారీ భవన్‌లో..**

రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ప్రధాన కార్యాలయమైన ఆబ్కారీ భవన్‌లో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ కిషన్, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, ఏఎస్ శ్రీనివాసరావు, ఎక్సైజ్, ఎస్టీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలిలోనూ ఘనంగా నిర్వహించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ ప్రజా పాలనకు సంబంధించినటువంటి పునాదులను దాని యొక్క ఒరవడిని ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉండాలని, పాలనలో అందరూ భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామ్యం ఫలితాలు, ప్రభుత్వ ఫలితాలు అందరికీ అందాలనే లక్ష్యంతో ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అధికారులందరూ స్ఫూరిగా తీసుకుంటారని ఆశిస్తున్నట్టు తెలిపారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు ఉన్నత విద్యా మండలి ఉద్యోగులు సిబ్బంది, తెలంగాణ పీ రెగ్యులేటరీ కమిటీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సికిందరాబాద్ స్టేషన్‌కు చేరుకున్న వందేభారత్

### జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



వందేభారత్ ట్రైన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు నడుపనున్న వందే భారత్ రైలును సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాగ్‌పూర్‌లో వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవడంతో లాంఛనంగా ప్రారంభించారు. నాగ్‌పూర్ నుంచి బయలు దేరిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ చంద్రాపూర్, బల్లార్ష మీదుగా రామగుండం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ రైలు సేవలను ప్రయాణికులు వినియో గించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. వారి వెంట జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

సికిందరాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ రైలు ఈ నెల 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. మంగళవారం మినహా మిగితా ఆరు రోజులు ఈ రైలు అందుబాటులోకి రానుంది. మంగళవారం మినహా మిగితా ఆరు రోజులు ఈ రైలు నడుస్తుంది.

ఈ రైలు ప్రతి ఉదయం ఐదుగంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరి సేవాగ్రామ్, చంద్రాపూర్, బలార్షా, రామగుండం, కాజీపేట మీదుగా సికిందరాబాద్‌కు మధ్నాహ్నం 12.15 గంటలకు చేరుకుంటుంది. మధ్నాహ్నం ఒంటిగంటకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 8.20 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుంది. మహారాష్ట్ర ...తెలంగాణ మధ్య ఇదే తొలి వందేభారత్ రైలు అంతేకాదు, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇదే అతిపెద్ద వందేభారత్ రైలు దీంట్లో 20 కోచ్‌లు ఉంటాయి.

## వాహనం ఆర్సీ గడువు 15 యేళ్లే

### ఇకపై ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయాలి

### నిబంధనలు సవరించిన రవాణా శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** సాధారణంగా ప్రైవేట్ వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ గడువు 15 సంవత్సరాల పాటు ఉంటుంది. ఇది ముగిసిన అనంతరం ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలి. లేదంటే ఆర్టీవో అధికారుల తనిఖీల్లో పట్టుబడినప్పుడు భారీగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈమేరకు రవాణా శాఖ నిబంధనలను సవరించింది.

గడువు ముగిసిన తరువాత ఆర్సీ రెన్యువల్ చేసుకోని పక్షంలో సంవత్సరానికి వాహనం ఖరీదులో 10 శాతం వరకు కూడా అదనంగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండాలంటే గడువు ముగిసే తేదీకి ముందే రెన్యువల్ చేసుకోవడం ఉత్తమం. ఇందుకు ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్సీ రెన్యువల్‌కు ఫారం 25, దరఖాస్తు ఫారం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్, ఆర్సీ బుక్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రోడ్‌టాక్స్ చెల్లించిన డాక్యుమెంట్లు, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, పాన్‌కార్డు, చాసిస్, ఇంజిన్ పెన్సిల్ పాయింట్ తదితరాలు అవసరం అవుతాయి. ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకోవాలంటే ముందుగా పరివాహన్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. మెను నుంచి ఆన్‌లైన్ సేవలు క్లిక్ చేసి వాహన సంబంధిత సేవలను ఎంచుకోవాలి.

రాష్ట్రాన్ని, సమీప ఆర్టీవోను ఎంచుకుని ప్రొసీడ్‌పై క్లిక్ చేసి సేవలు విభాగంలోకి వెళ్లి డ్రాప్ డౌన్ జాబితా నుంచి ఆర్‌సి సంబంధిత సేవలను ఎంచుకోవాలి. ఆ తరువాత రిజిస్ట్రేషన్ రెన్యువల్‌ని ఎంచుకుని వాహనం, నంబరు, రిజిస్ట్రేషన్ నంబరు, చాసిస్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయడానికి వివరాలను ధృవీకరించు క్లిక్ చేయాలి.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చర్యలను తిప్పికొట్టాలి

### బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల చర్యలను తిప్పికొట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాలను బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా, ఘనంగా నిర్వహిస్తోందన్నారు. అదేవిధంగా నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణ రాష్ట్రానికి విమోచనం లభించిన రోజు అన్నారు. వేలాది మంది ప్రజలు వీరోచిత పోరాటం చేసిన అనేక త్యాగాలు, ఆత్మబలి దానాలతో తెలంగాణాకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నిజాం నవాబు పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటం చేశారన్నారు. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామాల్లోకి వెళ్లి స్త్రీల మీద అత్యాచారాలు, లూటీలు చేసి అరాచకాలకు పాల్పడ్డారన్నారు. ఈ సారి సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి, వినాయక నిమజ్జన మహోత్సవం, ప్రధాని మోడి జన్మదినం అన్నారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రాజకార్ల వారసత్వంగా ఉన్న మతోన్మాద మజ్లీస్ పార్టీకి కొమ్ము కాస్తున్నా యన్నారు. మజ్లీస్ పార్టీ అడుగులకు మడగులు ఒత్తుతూ దివాళా కోరు రాజకీయాలతో తెలం గాణాకు స్వాతంత్ర్యం లభించిన సెప్టెంబరు 17న విమోచన దినోత్స వాలను నిర్వహించకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు.



## నిరంకుశత్వం నుంచి తెలంగాణకు స్వేచ్ఛ లభించిన రోజే ప్రజాపాలన

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు స్వేచ్ఛ లభించలేదనీ నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం చేసిన పోరాటానికి నిదర్శనమే ప్రజాపాలన దినోత్సవమని అటవీ శాఖ పిసిసిఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్ అన్నారు. మంగళవారం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని అటవీ శాఖ ప్రధాన కార్యాల యంలో ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోబ్రియాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణకు స్వేచ్ఛ లభించలేదని గుర్తు చేశారు.

నిరంకుశ పాలన నుంచి యావత్తు తెలంగాణ జాతి చేసిన పోరాటంగా ఈరోజు గుర్తుంటుందన్నారు. ఆనాడు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారనీ, వారి పోరాట ఫలితంగానే రాజరిక పాలన నుంచి విముక్తి పొందామని పేర్కొన్నారు.

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుండి మన దేశానికి దిక్సూచిగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసీసీఎఫ్ కాంపా సువర్ణ, సిసిఎఫ్‌లు ప్రియాంక వర్గీస్, రామలింగం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్యాగాల ఫలితమే తెలంగాణ

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోందడరెడ్డి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోందడరెడ్డితదితరులు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్‌లతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మన్ కోందడరెడ్డి పాల్గొని ముందుగా అమరవీరుల స్థూపం వద్ద అంజలి ఘటించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మన్ కోందడరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కోదండరెడ్డి పుర ప్రముఖులకు, అధికారులు, అనధికారులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

త్యాగాల ఫలితమే తెలంగాణ అని, తెలగాణ అంటేనే మిశ్రమ సంస్కృతి ఉన్నదని, ప్రజా పరిపాలన వైపు అడుగులు వేస్తూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలన ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులకు జోహార్లు తెలిపారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి తెలంగాణ గడ్డ మీద ఎంతో మంది త్యాగులు చేశారని, ఆ త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది పలికిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమైం పైనే దృష్టి పెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారెంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి రైతులకు భరోసా కల్పించామని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే మన రాష్ట్ర ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తూ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అంకితభావంతో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాలన యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పాటల రూపంలో సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




ఎం.జె.మార్కెట్ చౌరస్తా వద్ద స్వాగతం పలుకుతున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

## సంప్రదాయాలను కాపాడుకోవాలి

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### దేశసమగ్రత, ఐక్యతకు ప్రతి భారతీయుడు సంకల్పం తీసుకోవాలి:దీపాంకర్ గురూజీస్వామి

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** భారత దేశ సాంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎంజెమార్కెట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక శోభ యాత్ర స్వాగత వేధిక నుంచి ఉత్సవసమితి అధ్యక్షులు జి.రాఘువరెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి,కార్యదర్శి రవినూతల శశిధర్,ఉపాధ్యక్షులు మెట్టువైకుంఠంతో కలిసి వారు వినాయక శోభయాత్రకు స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ బండారు దత్తాత్రేయ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంత చతుర్దశితో పాటు విమోచన దినోత్సవం కూడా ఉందని గుర్తు చేశారు.తెలంగాణ విముక్తి కోసం వందలాది మంది కృషి చేశారన్నారు. సమాజంలో మహిళలను గౌరవించాలన్నారు.

దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడికి విమోచన రోజు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.శోభయాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉజ్జయినికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురు దీపాంకర్ గురూజీ స్వామి మాట్లాడుతూ హిందు శక్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు సంఘటితంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.దేశంలో హిందువులంతా జాతుల మధ్య వైశ్యామ్యాలు ఏర్పాటు చేసుకోకూడదని,ప్రతి హిందువు దీక్ష చేపట్టాలన్నారు. తనక డబ్బు సంపాదన వస్తువులు ఏమి అవసరం లేదని,ప్రతి హిందు తాను హిందువు అనే విషయాన్ని విస్మరించకుండా దీక్ష చేపట్టాలని స్వామిజీ పిలుపు నిచ్చారు.దేశ సమగ్రతకు,ఐక్యతకు ప్రతి భారతీయుడు కృషి చేస్తానంటూ భక్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

మనం భారతీయులం అనే విషయాన్ని మర్చి పోకూడదని సూచించారు.మన దేశం బంగ్లాదేశ్ లాగా మారకడదు అంటే ప్రతి హిందు సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎనికెపాడు బుడమేరు యుటిని ఎత్తుపెంచి నిర్మించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుండి.. కాలువ ద్వారా ఏలూరు వెళ్లే నీల్లు ఒకవైపు.. దాని దిగువ బాగాన బుడమేరు పారుతోందని.. ఈ రెండు విడివిడిగానే వెళ్లాల్సి ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. 1902లోనే బ్రిటిష్ వాళ్ల కట్టిన దానిని ఇప్పటి అవసరాలకి అనుగుణంగా ఎత్తు పెంచాల్సి ఉందాన్నారు. తద్వారా ఏలూరు వెళ్లే నీళ్ల విడిగా, బుడమేరు నీళ్ల అండర్‌గ్రౌండ్‌గా పారాల్సి ఉందన్నారు. ఎనికెపాడు ఎత్తుపెంచకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రిపూట బోట్లెక్కి తిరగడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు నారాయణ. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన బుడమేరు పాత యూటీని తీసేసి, ఎత్తు పెంచి నిర్మించకపోతే రాబోయే రోజుల్లో ముప్పు తప్పదని నారాయణ హెచ్చరించారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల బుడమేరుకి గండ్లు పడి వరద నీరు చేరడంతోనే విజయవాడ జలమయం అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎనికెపాడు బుడమేరు యూటీని ఎత్తుపెంచి నిర్మించాలన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## అప్పల పేరిట రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలుచేస్తున్న సిఎం

### తెలంగాణ ద్రోహులు నివాళులు అర్పిస్తే

### అమరుల ఆత్మ ఘోషిస్తుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పుల పేరుతో రాష్ట్రాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును హరీష్‌రావు దుయ్యబట్టారు. మెదక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనాన్ని గత ప్రభుత్వంపై రుద్దుతున్నారన్నారు. అప్పుల లెక్కలపై ముఖ్యమంత్రి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఈ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అబద్ధాల ప్రభుత్వమని, అబద్ధాల పునాదుల మీద ఏర్పడిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న అప్పు కేవలం 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ సాక్షిగా వివరించానని, దానిని 6.85 లక్షల కోట్ల అప్పు అంటూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు. కేవలం అప్పుల గురించి మాట్లాడుతున్నారని, తొమ్మిదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం తలసరి ఆధాయంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరన్నారు. ముఖ్యమంత్రి తీరు రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని పెంచేవిధంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులపై అవగాహన కల్పించేందుకు లెక్కలు పంపిసున్నానని, అధికారులతో కలిసి సమీక్షించుకోవాలని, దయచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని కోరుతున్నానని అన్నారు.

**మత కలహాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**

రాష్ట్రంలో పదేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు లోపించాయన్నారు. ముఖ్యమంత్రే హోం మినిస్టర్‌గా ఉన్న రాష్ట్రంలో కనీస భద్రత కరువైందన్నారు. పది నెలల కాలంలో 1900 అత్యాచారాలు, 206 హత్యలు జరిగాయాన్నారు. లా అండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కేసులు, ఎమ్మెల్యేలపై దాడులు చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకు, మహిళలకు, ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కరువైందని, ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమైన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే మత విద్వేశాలు జరిగాయన్నారు. మెదక్, జైనూర్, వనపర్తి, దౌల్తాబాద్, చందిచర్ల, నిమాబాద్, రేవ్‌పూర్ ప్రాంతాల్లో జరిగిన మత కల్లోలాలపై ఇప్పటికీ సమీక్షించలేదన్నారు.

# 'కన్నప్ప' నుంచి టిక్కి పరిచయం

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు సినిమా మీద అంచనాలు పెంచుతూనే ఉన్నాయి. కన్నప్ప మూవీ నుంచి పాత్రలకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు శరత్‌కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్‌రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా పాత్రకు సంబంధించిన పోస్టర్లను రిలీజ్ చేశారు. అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించి ప్రీ లుక్‌ను విడుదల చేశారు. ఇక కన్నప్ప నుంచి విష్ణుమంచు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో తిన్నడికి విధేయుడైన స్నేహితుడు.. టిక్కిని పరిచయం చేశారు. ఈ గుర్రంకు సంబంధించిన పోస్టర్లు ఇప్పుడు ఆకట్టు కుంటున్నాయి. ఈ పోస్టర్‌లో విష్ణు మంచులుక్ అదిరి పోయేలా ఉంది. ఇక ముందు కన్నప్ప నుంచి ఎలాంటి అప్లేట్లు వస్తాయో.. ఎంతలా బజ్ క్రియేట్ చేస్తారో చూడాలి. ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయన్న సంగతి తెలిసిందే. విష్ణు మంచు టైటిల్‌రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



# 'సండే గర్ల్ ఫ్రెండ్' షురూ

కామ్నా శర్మ, సుమన్, అలీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా సండే గర్ల్ ఫ్రెండ్. ఈ చిత్రాన్ని లార్విన్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. లవ్ అండ్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్ కథతో దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు ఆయన స్టోరీ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌తో పాటు లిరిక్స్ కూడా అందిస్తుండడం విశేషం. సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. సుమన్, ఇంద్రజ, అలీ ఈ ప్రారంభోత్సవంలో అతిథులుగా పాల్గొన్నారు. సండే గర్ల్ ఫ్రెండ్ ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి నటుడు అలీ క్లాప్‌నివ్వగా, సుమన్ స్క్రిప్ట్ అందచేశారు. ఇంద్రజ కెమెరా స్విచ్చాన్ చేశారు. అతిథులు సండే గర్ల్ ఫ్రెండ్ చిత్ర బృందానికి తమ బెస్ట్ విశెష్ అందించారు. ఈ సందర్భంగా.. దర్శకుడు గడ్డం వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ, నేను ప్రస్తుతం సిఎం పెళ్లాం అనే సినిమాను రూపొందిస్తున్నాను. ఆ సినిమా రాజకీయ నేపథ్యంతో మెసేజ్ ఓరియెంటెడ్‌గా ఉంటుంది. అయితే నా నెక్ట్స్ మూవీ అదే జానర్‌లోకాకుండా పూర్తిగా నేటి ట్రెండ్ లవ్ స్టోరీతో చేస్తున్నాను. సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా లవ్ అండ్ మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుంది. పాటలు చాలా ట్రెండీ లిరిక్స్‌తో కంపోజిషన్‌తో ఉంటాయి. పాటల రికార్డింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రతిభావంతులైన నటీనటులను మా మూవీలో తీసుకుంటాం. వారికి ఇదే మా ఆహ్వానం. త్వరలోనే సండే గర్ల్ ఫ్రెండ్ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తాం అన్నారు. హీరోయిన్ కామ్నా శర్మ మాట్లాడుతూ, నేను ముంబై నుంచి వచ్చాను. సండే గర్ల్ ఫ్రెండ్ చిత్రంతో నేను తెలుగు ప్రేక్షకులకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నటించే అవకాశం అందించిన దర్శకుడు గడ్డం వెంకటరమణ రెడ్డికి థాంక్స్ చెబుతున్నా.






# 'బహిర్భూమి' ఫస్ట్ లుక్

నోయల్, రిషిత నెల్లూరు హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'బహిర్భూమి'. ఈ చిత్రాన్ని మహంకాళి ప్రొడక్షన్ బ్యానర్‌పై వేణుమాధవ్ నిర్మిస్తున్నారు. రాంప్రసాద్ కొండూరు దర్శకత్వం వహిస్తున్నారు. బహిర్భూమి సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ పట్నాయక్ మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ వేణు, డైరెక్టర్ రాంప్రసాద్‌కు థాంక్స్. ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేసే అవకాశం దొరికింది.



మంచి ఎనర్జిటిక్ సాంగ్స్ చేశాం. ఈ సినిమాను మీరంతా సపోర్ట్ చేయాలి అని అన్నారు. జబర్దస్త్ ఫణి మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. నోయెల్ కాంబినేషన్‌లో నా కామెడీ సీన్స్ బాగా నవ్విస్తాయి. దర్శకుడు రాంప్రసాద్ అందరికీ నచ్చేలా ఈ మూవీ చేశారు. ప్రొడ్యూసర్ వేణుమాధవ్ ప్యాషన్‌తో సినిమా చేశారు అన్నారు. నిర్మాత మచ్చ వేణు మాధవ్ మాట్లాడుతూ, సినిమా మీద ఫ్యాషన్‌తో చిత్ర పరిశ్రమకు వచ్చాను. ప్రొడ్యూసర్‌గా మూవీస్ చేస్తున్నాను. బహిర్భూమి సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు రాంప్రసాద్ కొండూరు మాట్లాడుతూ, బహిర్భూమి సినిమాకు హీరో నోయెల్ ఎంతో సపోర్ట్ చేశారు. నోయెల్, ఫణి వీళ్ల మధ్య కామెడీ సీన్స్ హైలైట్ అవుతాయి. నాకు ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాత వేణుకి థాంక్స్ అన్నారు. డిఒపి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సినిమా కెమెరామెన్‌గా నాకు అవకాశం ఇచ్చిన మా నిర్మాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మా నిర్మాత మంచి మనస్సున మనిషి అన్నారు. హీరోయిన్ రిషిత నెల్లూరు మాట్లాడుతూ, చిత్ర పరిశ్రమలోకి కొత్తగా వచ్చే ప్రతి ఒక్కరికీ ఇబ్బందులు ఉంటాయి. నేను హీరోయిన్‌గా పనికి రానని అన్న వాళ్లూ ఉన్నారు. ఈ రోజు బహిర్భూమి సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకులకు పరిచయం అయ్యే అవకాశం దక్కింది. ఈ అవకాశం నాకు ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అన్నారు. హీరో నోయల్ మాట్లాడుతూ, నేను చిన్న మూవీస్ చేయొద్దు అనుకుంటున్న టైమ్‌లో వచ్చిన చిత్రం బహిర్భుమి. ఈ సినిమాకు ముగ్గురు మెయిన్ పిల్లర్స్. వాళ్లూ నిర్మాత వేణు మాధవ్, దర్శకుడు రాంప్రసాద్, సినిమాటోగ్రాఫర్ ప్రవీణ్, వీళ్ల ముగ్గురు లేకుంటే ఈ సినిమా లేదు. బహిర్భూమి టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమాలో చూడండి అని అన్నారు. నటీనటులు: నోయల్, రిషిత నెల్లూరు, గరిమా సింగ్, చిత్రం శీను, విజయ రంగరాజు, జబర్దస్త్ ఫణి, జయ వాహిని ఆనంద్ భారతి, కిరణ్ సాపల, పెళ్లకూరు మురళీకృష్ణ రెడ్డి తదితరులు.

# 'సరిపోదా శనివారం' వరల్డ్ వైడ్‌గా 100 కోట్ల గ్రాస

నేచురల్ స్టార్ నాని యూనిక్ యాక్షన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సరిపోదా శనివారం, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో, డివివి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మార్క్‌ను క్రాస్ చేసి గ్రేట్ బాక్సాఫీస్ మైల్ స్టోన్‌ని సాధించింది. ఈ రెండు పవర్‌హౌస్ ట్యాలెంట్స్ డైనమిక్ ఫేస్ ఆఫ్ విజువల్ ఫీస్ట్‌ని అందించింది. సరిపోదా శనివారం డొమస్టిక్, ఓవర్సీస్‌లో కన్సిస్టెంట్‌గా కలెక్షన్లను రాబోతోంది. నార్త్ అమెరికాలో 2.48 మిలియన్ల గ్రాస్‌తో ఈ చిత్రం 2.5 మిలియన్ల మార్క్‌కు చేరువలో ఉంది. ఇది ఇప్పటికే నార్త్ అమెరికాలో నానికి బిగ్గెస్ట్ గ్రాసర్. నాని మునుపటి బ్లాక్‌బస్టర్ 'దసరా' తర్వాత 100 కోట్ల



మైలురాయిని చేరుకున్న నాని రెండవ చిత్రం సరిపోదా శనివారం. ప్రస్తుతం మూవీ అన్నిచోట్లా సక్సెస్‌ఫుల్ రన్ అవుతోంది. చిత్రం అన్నిచోట్లా అద్భుతమైన రన్‌తో దూసుకెళుతూ మూడోవారం కూడా అదరగొడుతోంది. నాని మరో అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో అలరించారు. వరుస హిట్‌లు అతని గ్రోయింగ్ పాపిలారిటీని సూచిస్తున్నాయి. ఎస్‌జె సూర్య ఈక్వెల్‌గా

# 'కాశీనగర్-1947' టీజర్ లాంచ్

శ్రీ గణేష్ దేవి మూవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీమతి కదిరి శిరీష్ సమర్పణలో, చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో, కదిరి రమాదేవి రెడ్డి నిర్మిస్తున్న భక్తిరస చిత్రం కాశీ నగర్– 1947. ఫిలించాంబర్‌లో టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, సుప్రీంకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సీనియర్ న్యాయవాది ఎన్.రామచంద్ర రావు మాట్లాడుతూ, సినిమా పాటలు చూశాను. సినిమా కొత్తగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. భక్తిరసాచిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రం దర్శకనిర్మాతలు మీకు నచ్చేవిధంగా తీర్చిదిద్దారు. అందరూ ఈ చిత్రాన్ని ఆదరించాలి అని అన్నారు. రిటైర్డ్ డిజిపి డా. సిఎన్.గోపీనాథ్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో సినిమా తీయడం చాలా తేలిక. సినిమా నిలబెట్టుకోవడం చాలా కష్టం. సినిమాలో పాటలు బాగున్నాయి. ప్రపంచంలో తెలుగు వారందరికీనచ్చే సినిమా ఇది అన్నారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కాశీనగర్ 1947 భక్తిరస చిత్రం అందరికీ నచ్చుతుంది. అందరూ ఫ్యామిలీతో కలిసిసినిమా చూడండి. సినిమా రిలీజ్ సమయంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ తరపున హెల్ప్ చేయడానికి మేం రెడీగా ఉన్నామన్నారు. దర్శకనిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ, కదిరి రమాదేవి రెడ్డి మంచి ఫ్యాషన్ ఉన్న నిర్మాత. ఇలాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి కావాలి. దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ కూడా మంచి అనుభవం ఉన్న దర్శకులు. సినిమాను అద్భుతంగా తెరకెక్కించాడు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ బి.ఎ. మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మా నిర్మాత కూడా ఎక్కడా ఖర్చుకు వెనకాడకుండా చిత్రాన్ని నిర్మించారు. సినిమాలోని నటీనటులందరూ చాలా అద్భుతంగా నటించారు. ప్రేక్షకు లకు కచ్చితంగా నచ్చుతుంది అన్నారు. చిత్ర నిర్మాత కదిరి రమాదేవి మాట్లాడుతూ, మా సినిమాకు సపోర్ట్ చేయడానికి ఇక్కడికి విచ్చేసిన ప్రముఖులందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా ఈశ్వరుడి సంకల్పం వల్లే తీయగలిగాను. ఆయన సంకల్పం లేనిదే ఈ సినిమా తీయలేను. ఆయన ఆశీర్వాదం వల్లే సినిమా తీసి మీ ముందుకు తీసుకువచ్చాను అని అన్నారు. తాడిపత్రి జనసేన ఇన్‌ఛార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కదిరి రమాదేవి రెడ్డి బడ్జెట్‌కి ఎక్కడా వెనకడుగు వేయకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి హిట్ చేయాలి అన్నారు.



# 27న 'డీమాంటీ కాలనీ2' స్ట్రీమింగ్

థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'డీమాంటీ కాలనీ2'తో మెప్పించడానికి సిద్ధమైంది. వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 27 నుంచి జీ5 స్ట్రీమింగ్ కానుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అజయ్ జ్ఞానముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అరుల్‌నిధి, ప్రియా భవానీశంకర్ అద్భుతమైన నటనతో సీట్ ఎడ్జ్‌లో ప్రేక్షకులను కూర్చోపెట్టారు. తమిళ్ సినీ హిస్టరీ ఫ్రాంచైజీగా రూపొందించిన 'డీమాంటే కాలనీ2' రూ.55 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. ప్రేక్షకులను భయానికి గురి చేసిన లార్డ్ డీమాంట్, సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు మరోసారి వస్తున్నారు.'డీమాంటే కాలనీ2' చిత్రం ప్రేక్షకులను వెన్నులో వణుకు పుట్టించే అనుభవానికి గురి చేసింది. శాపమైన ఓ బంగారు గొలుసును దొంగిలించటానికి కొంతమంది స్నేహితులు ప్రయత్నిస్తారు. దాంతో నిద్రావస్థలోని భయంకరమైన ఆత్మ మేల్కొంటుంది. ఆ దుష్ట ఆత్మ ప్రతీకార చర్యనుంచి తమ స్నేహితులను కాపాడుకోవడానికి కొంతమంది ధైర్యవంతులైన స్నేహితులు ఏకం అవుతారు. ఘన విజయం సాధించిన 'డీమాంటే కాలనీ2' కొనసాగింపుగా రూపొందించిన 'డీమాంటే కాలనీ2'.. ముందు చిత్రాన్ని మించేలా ఆసక్తికరమైన హారర్, థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కింది. అంతే కాకుండా తొలిభాగం కంటే కూడా భయానకమైన సన్నివేశాలతో ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా 'డీమాంటే కాలనీ2' తెరకెక్కింది. జీ5 చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ కల్రా మాట్లాడుతూ, సౌత్ ఇండియా కంటెంట్‌కు జీ5లో మంచి ఆదరణ దక్కుతుంది. ఈ క్రమంలో 'డీమాంటే కాలనీ2' వంటి హారర్ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు అందిస్తున్నాం. తొలి భాగాన్ని మించిన వైవిధ్యమైన అంశాలతో, హారర్ ఎలిమెంట్స్‌తో సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుంది. సౌత్ కంటెంట్‌కు ఆదరణ పెరుగుతోన్న క్రమంలో జీ5 ప్రేక్షకులకుహారర్ చిత్రం డీమాంటే కాలనీ2 చిత్రాన్ని అందించటం ఆనందంగా వుంది. తప్పకుండా ప్రేక్షకులను ఈ చిత్రం మెప్పిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. చిత్ర దర్శకుడు ఆర్. ఆజయ్ జ్ఞానముత్తు మాట్లాడుతూ 'థియేటర్స్‌లో ఘనవిజయం సాధించిన 'డీమాంటేకాలనీ2' ఇప్పుడు జీ5 ద్వారా మరింత మంది ప్రేక్షలకు అందుబాటులోకి రావటం ఆనందాన్నిచ్చే విషయం. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఈ అద్భుతమైన స్పందన గొప్పగా అనిపించింది. ఇప్పుడు జీ5వంటి మాధ్యమం ద్వారా ఈచిత్రం అలరించనుంది. మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు ఈ సినిమా రీచ్ అవుతుందని గట్టి నమ్మకంతో ఉన్నాం.



# లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిష్కరిస్తున్న ప్యానెల్

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 2018లో ఏర్పాటైన పరిశ్రమలోని లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిష్కరిస్తున్న లైంగిక వేధింపుల పరిష్కార



ప్యానెల్‌ను కలిగి ఉంది. ప్యానెల్ వారు మహిళా కొరియోగ్రాఫర్ నుంచి వచ్చిన ఫిర్యాదును స్వీకరించ బడింది. తెలుగుఫిల్మ్ అండ్ టివి డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ప్రముఖ కొరియో గ్రాఫర్ మీద వచ్చిన ఈ ఫిర్యాదును పరిష్కరించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఫిర్యాదు విచారణ ప్రక్రియలో ఉంది. కావున ఆరోపించిన మగ కొరియోగ్రాఫర్‌ను యూనియన్‌లో ప్రెసిడెంట్ పోస్ట్‌లో ఉంచడానికి విచారణ పూర్తయ్యే వరకు తాత్కాలికంగా నిలిపి వేయబడుతుందని కమిటీ మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది. పైన తెలిపిన కేసు విషయమై కమిటీ వివరాలు కింద ఇవ్వబడ్డాయి. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ –లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్: కెఎల్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ అండ్ కన్వీనర్, ఝాన్సీ, చైర్‌పర్సన్ అంతర్గత సభ్యులు: తమ్మారెడ్డి భరద్వాజ, సుచిత్రా చంద్రబోస్, వివేక్ కూచి భొట్ల, ప్రగతి మహావాది బాహ్య సభ్యులు: రామలక్ష్మి మేడపాటి, సామాజిక కార్యకర్త, మీడియా నిపుణురాలు కావ్య మండవ, న్యాయవాది, పోష్ నిపుణురాలు.

# 'శారీ'! టీజర్ విడుదల

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ల్యాండ్ స్కేప్‌లు మారుతున్నప్పటికీ సందర్భోచితంగా ఎప్పటికప్పుడు కొత్తతరంతో పయనిస్తూ చిత్రాలు నిర్మించడంలో ముందుంటారు. దర్శక నిర్మాత రామ్‌గోపాల వర్మ. 90వ దశకంలో కొత్త సినిమా యుగానికి శ్రీకారం చుట్టిన మార్గదర్శకుల్లో ఒకరైన దూర దృష్టి గల దిగ్గజ దర్శకుడు, ఇప్పటికి తనూ చూసే ప్రపంచాన్ని ప్రశ్నించే, ప్రతిబింబించే, ప్రతిస్పందించే చిత్రాలను నిర్మించగలిగారు. తెలుగు రాష్ట్రాల రాజకీయాలను అన్వేషించి అనేక చిత్రాలను రూపొందించారు.డిఫరెంట్ కంటెంట్‌లతో, నిజ జీవిత సంఘటనల ఆధారంగా కొత్తవారితో ప్రయోగాలు చేయడంలోనూ రామ్‌గోపాల్‌వర్మ ముందుంటారు. తాజాగా ఈ విలక్షణ దర్శక, నిర్మా 'శారీ' అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. టైటిల్‌కి 'టూ మచ్ లవ్ కెన్‌బిస్కేరీ' అనే కూడా జోడయింది. పాన్‌ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల దర్శకత్వంలో 'శారీ'ని ప్రముఖ బిజినెస్ మాన్ రవివర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పలు నిజజీవిత సంఘటనల మేళవింపుతో ఓ సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' చిత్రం రూపొందుతోంది. అమ్మయిలపై ఎన్నో యాసిడ్ దారులు చూసివున్నాము. అలాగే, ఉత్తర్‌ప్రదేశ్‌లో 'శారీ కిల్లర్' అమాయకులైన ఎంతోమంది మహిళలను అతి క్రూరంగా మానభంగం చేసి చిత్ర హింసలకు గురి చేసిన హత్యలు చేయడం జరిగింది. ఆ మృగాడికి మగువలపై ఎంతటి తీవ్రమైన కాంక్ష ఉండేదో వాడి చర్యలు తెలియచేస్తాయి. ఈ అంశాల ఆధారంగానే శారీ చిత్రంరూపొందిందింది. చీరలో ఉన్న అమ్మాయినిచూసి పిచ్చివాడై ఆమెతో ప్రేమలోపడి ఎంతో హానికరంగా, డేంజరస్‌గా.. ఓ అబ్బాయి జీవితంఎలా భయానకంగా మారింది అన్నదే ఇందులోని ప్రధానాంశం. ఇందులో అబ్బాయిగా సత్యయాదు నటిస్తుండగా, అతనిలో సెగలు రేపే చీరలోని అమ్మాయి పాత్రలో ఆరాధ్యదేవి నటిస్తోంది. ఆరాధ్యదేవి కేరళకు చెందిన అమ్మాయి– ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆర్జీవీ డెన్ అనగానే అంతాకార్పోరేట్ స్టైల్ ఉంటుంది. అక్కడ శారీ ధరించే అమ్మాయి పాత్రకోసం ఆరాధ్యదేవిని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంవిశేషం! నిజానికి ఆరాధ్యను రామ్‌గోపాల్‌వర్మ ఎవరోతనకు ఫార్వర్డ్ చేసిన ఓ ఇన్‌స్టారీల్‌లో తొలుత చూశారు.





మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో భాగంగా అరగంటసేపు పరుగుపెడతారు. అయితే తరచూ కీళ్లనొప్పి వస్తుండటంతో వైద్యులను సంప్రదిస్తే చికిత్స తప్పనిసరైంది. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని నిపుణులు. హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం. పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే కదా, అటువంటప్పుడు అనారోగ్యాలేంటి అనుకోకూడదు. వేగంగా పరుగెట్టేటప్పుడు కొన్నిసార్లు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలకు గురవుతుంటాం. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి.

# నొప్పిని నిర్లక్ష్యం చేయొద్దు !

కొంచెం నొప్పే కదా.. పరుగు పెడుతుంటే అదే తగ్గుతుందనుకుంటే క్రమేపీ కండరాల అసమతుల్యత మొదలవుతుంది. ఇది దీర్ఘకాల సమస్యగా మారి, వెన్నునొప్పికి దారి తీస్తుంది. చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడుతుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. కాలక్రమేణా ఉండాలంటే వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటించడం మంచిది. అధికబరువు తగ్గాలనీ, లేదా నిత్యం వ్యాయామం ఆరోగ్యకరమనే నియమాన్నీ పాటించడానికి పరుగుపెడుతుంటాం. అటువంటి సమయంలో కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నిప్పి మొదలవుతుంది. ఇటువంటివాటిని నిర్లక్ష్యం చేయకూడదు.

నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగించకూడదు. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి.

మన శరీరం చెప్పేదాన్ని వినడం, వైద్యసలహా తీసుకోవడం మంచిది. వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు కూడా వార్మ్-అప్ తప్పనిసరి. లేదంటే కీళ్లగాయాలు మొదలవు తాయి. పరుగుపెట్టేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకూడా సౌకర్యంగా ఉండాలంటే ముందుగా ఓ పది నిమిషాలపాటు వార్మ్-అప్ చేయాలి. దీనివల్ల కీళ్లు, పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి.

వ పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకుంటే పరుగు మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. □

# ఏడేళ్లకే ప్రపంచ రికార్డులు

మాతృత్వం మహిళకు పునర్జన్మ లాంటిది. అయినా.. దాంతోనే తన జన్మ సార్థకం అనుకుంటుందామె. బిడ్డకు జన్మనిచ్చేందుకు ఎన్ని కష్టాలైనా స్వీకరిస్తానంటుంది. జన్మ చాలించడానికైనా, మరిన్ని జన్మలు ఎత్తడానికైనా సిద్ధమంటుంది. అలాంటి ఓ అమ్మ.. షీబా ! బిడ్డను కనడంలోనే కాదు, పెంచడంలోనూ లెక్కకు మించిన సవాళ్లను ఎదుర్కొందామె. ఆమె కష్టం వృథా కాలేదు, నేడు ఆ చిన్నారి తనకుంటూ ఓ ప్రత్యేక రికార్డుని దక్కించుకుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మస్తాన్‌వలీ, కేరళకు చెందిన షీబాలకు 2007లో వివాహమైంది. షీబా తొలిసారి గర్భం దాల్చినపుడు అబార్షన్ అయ్యింది. రెండోసారి.. ఐదున్నర నెలల బిడ్డ నిర్జీవంగా పుట్టింది. షీబా శరీర తీరునుబట్టి తల్లి కావడం అసాధ్యమన్నారు వైద్యులు. ఆ మాటలతో తీవ్ర నిరాశకులోనైందామె. ఆ పరిస్థితుల్లో షీబాను ఒంటరిగా



ఉంచడం సరికాదని సౌదీ వెళుతూ ఆమెనూ వెంట తీసుకువెళ్లారు మస్తాన్. అక్కడకు వెళ్లిన కొన్నాళ్లకు తల్లి కాబోతున్నట్టు తెలిసి షీబా సంబరపడితే.. అబార్షన్ చేయడం మంచిది. లేనిపక్షంలో తల్లికి ప్రమాదం అన్నది వైద్యుల హెచ్చరిక. అందుకు షీబా అంగీకరించలేదు. కేరళకు తిరిగొచ్చింది. ఐదో నెలలోనే నొప్పులతో మలప్పురం ఆసుపత్రిలో చేరింది. 2017లో నెలలు నిండని ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కేవలం 500 గ్రాముల బరువు, అవయవాలు సరిగా రూపుదాల్చలేదు, శరీరమంతా వెంట్రుకలతో ఉన్న పాపను చూసి తీవ్ర భయాందోళనలకు గురయ్యిందామె.

**ఇంటినే ఆసుపత్రిగా మార్చి.....** పాపను గుండెను హత్తుకోవాలన్న షీబా ఆశ నిరాశే అయ్యింది. అయినా ప్రేమగా ఆ చిన్నారికి అయత్ ఇశ్రాయెల్ జిబ్రిల్ అని పేరు పెట్టుకున్నారు. నాలుగు నెలలు బిడ్డను ఆసుపత్రిలో వెంటిలేటర్‌పైనే ఉంచారు. మస్తాన్, షీబాల తల్లిదండ్రులు అప్పటికి కొన్నేళ్ల కిందటే మరణించారు. దగ్గరి బంధువులు దూరప్రాంతాల్లో ఉపాధి నిమిత్తం ఉడటంతో.. సాయం చేసే సొంత మనుషులే లేరు. ఆపై జీవనోపాధి కోసం మస్తాన్ సౌదీ వెళ్లగా.. బిడ్డను రక్షించుకోవడానికి షీబా ఒంటరిగానే శ్రమించింది. తల్లి పొత్తిళ్లలో ఆడుతూ పాలు తాగుతూ కేరింతలు కొట్టాల్సిన బిడ్డ ఆరోగ్యస్థితిని తలచుకుని ఆమె కుమిలిపోని రోజులేదు. ఏడాదిపాటు ఇంట్లోని ప్రత్యేక గదిలో గుండె సంబంధ పరికరం అమర్చి ఇంక్యుబేటర్‌లో బిడ్డను ఉంచారు. పగలూరాత్రీ తేడా లేకుండా మూలుగుతూ, ఏడుస్తూ ఉండేది బిడ్డ. పాపను గమనిస్తూ నిద్రలేని రాత్రులు గడిపింది షీబా. వైద్యుల సూచనలతో మూడున్నరేళ్లు అదే గదిలో బిడ్డను ఉంచి సపర్యలు చేసింది. ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ఇతరులెవరూ బిడ్డ దగ్గరకు రాకుండా జాగ్రత్తలు తీసుకునేది. రోజుకు పది నుంచి పదిహేనుసార్లు తన ఫేస్ మాస్క్ మార్చుకుంటూ బిడ్డకు సేవలందించింది షీబా. గదిని పరిశుభ్రంగా ఉంచే పనిని ఓ యజ్ఞంలా చేసేది. ముక్కుకు అమర్చిన పైపు ద్వారా డబ్బా పాలు అందించేది. పొదుపు చేసుకున్న మొత్తానికి తోడు మస్తాన్ పనిచేస్తున్న సంస్థ యజమానులు, బంధువులు ఆర్థిక సాయం చేయడంతో సుమారు రూ.25 లక్షల ఖర్చుచేసి బిడ్డను బతికించుకున్నారు. అమ్మ అనే పిలుపు కోసం ఐదేళ్లపాటు షీబా వేచిచూడాల్సి వచ్చింది. ఆ పిలుపుతో తానుపడ్డ కష్టాలన్నీ మర్చిపోయానంటుంది షీబా.

**హాజరులో రికార్డులు...** ఆరేళ్లు రాగానే అయత్‌ను ప్రభుత్వ



పాఠశాలలో చేర్పించారు. మాస్క్ ధరించి, శానిటైజర్‌తో చేతులు శుభ్రం చేసుకుంటూ, ఇతర విద్యార్థులకు కొద్ది దూరంగా కూర్చునేది అయత్. 2023-24 విద్యా సంవత్సరంలో 197 రోజులు తరగతులు నిర్వహించగా అన్నిరోజులూ హాజరైందీ బుజ్జాయి. ఈ విషయాన్ని డాక్టర్లతో పంచుకోగా.. వారి సూచనతో అలాంటి పిల్లల హాజరు రికార్డు కోసం ఇంటర్నెట్‌లో వెతికింది షీబా. అయత్‌ది రికార్డేనని గమనించి, రికార్డులు నమోదుచేసే సంస్థలకు వైద్య ధ్రువపత్రం, హాజరు వివరాల్ని పంపింది. నెలలు నిండకుండా పుట్టిన బిడ్డ తొలి విద్యా సంవత్సరంలో వంద శాతం హాజరు సాధించినందుకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సహాపలు సంస్థల రికార్డులు అయత్‌ను వరించాయి. గిన్నిస్ వరల్డ్ రికార్డుకూ దరఖాస్తు చేసుకోగా అది పరిశీలనలో ఉంది. ఏడేళ్లకే ప్రపంచ రికార్డులు దక్కించుకున్న అయత్‌ను చూసి పరవశించి పోతోంది ఆ తల్లి మనసు. □



# జుట్టు ఆరోగ్యానికి అవిసె గింజలు..



అధిక బరువును తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆహారంలో భాగం చేసుకుంటారు చాలామంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజల హెయిర్‌ప్యాక్ ట్రై చేయండి..

**కావాల్సినవి :** అవిసె గింజలు : ఒక కప్పు, నీళ్లు: ఆరు కప్పులు, కొబ్బరి నూనె: ఐదు టీస్పూన్ లు.

**తయారీ :** ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్ల సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరినూనెను చేర్చాలి.

**ఎలావాడాలి:** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగ డానికి తోడనపడటమే కాకుండా హెయిర్ కండిషన్‌గానూ ఉపయోగపడు □

**చెలి చిట్కా**

తులసి ఆకులు మెత్తగా నూరి శరీరానికి రాసుకొని 15 నిముషాలు తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మవ్యాధులు నయమవుతాయి. □

# వాటర్ బాటిల్ శుభ్రత



ఒకప్పుడు కాలేజీకో, ఆఫీసుకో లేదంటే ఏవైనా ప్రయాణాలు చేసేటప్పుడో నీళ్ల సీసాలు వెంటతీసుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా.. బాటిల్‌తో తాగేవారే ఎక్కువ. అయితే, వీటిని సరిగా శుభ్రం చేయకపోతే మాత్రం వాసనరావడమే కాదు.. అనారోగ్యాలూ చుట్టుముడతాయి మరెలా అంటారా? ✦ గిన్నెలు తోమే లిక్విడ్ సోప్‌తో శుభ్రం చేయొచ్చు. అయితే, అందులోని రసాయనాలు ప్రభావం చూపించకుండా చివర్లో కాస్త ఉప్పు వేసి కడగడం మరిచిపోవద్దు. ✦. రాగి సీసాలను మానరతం సాల్ట్‌తో కగడకూడదు. ఇలా చేసేత అది రసాయన చర్య జరిపి కాపర్ క్లోరైడ్‌ని ఏర్పరు స్తుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. బదులుగా వేడినీళ్లతో శుభ్రం చేయడం మేలు. ✦ వాటర్ బాటిళ్ల వాసన పోయి శుభ్రపడాలంటే.. నిమ్మ, వేప మిశ్రమం బాగా ఉపయోగపడుతుంది. కాస్త వేప పొడి, నిమ్మరసం వేసి నిండా నీళ్లు పోసి అలానే ఓ రెండు మూడు గంటలు ఉంచేయండి. తరవాత తాజా నీళ్లతో శుభ్రం చేస్తే సరి.

✦. నిమ్మ చెడు వాసనకు చెక్ పెడుతుంది. బ్యాక్టీరియానూ దూరం చేయగలదు. అందుకే, గోరువెచ్చని నీల్లల్లో కాస్త నిమ్మరసం వేసి బాగా కదపాలి. ఆపై మంచినీళ్లతో రెండు మూడుసార్లు చేస్తే సరి. జిడ్డుతో పాటు దుర్వాసనా దూరమవుతుంది. వినెగర్ వేసినా ఫలితం ఉంటుంది. ✦ చెడు వాసన, జిడ్డు, క్రిములు.. వీటిని దూరం చేయడానికి వంట సోడాను మించిన పరిష్కారం లేదంటే నమ్మండి. ఓ చెంచా వంటసోడా వేసి నీళ్లు పోసి ఓ గంట ఉంచాక శుభ్రం చేయండి. ఇలా రోజు విడిచి రోజు చేస్తే మేలు. ఇది సీసాను సులవుగా శుభ్రపరుస్తుంది కూడా.

# మచ్చలకు కలబంద ఔషధం



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగి స్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.

మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవ చ్చంటున్నారు నిపుణులు. □

ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకించి పంచదారకు దూరంగా ఉండాలన్నది తెలిసిందే. కానీ ఆరోగ్యానికి చెరుపు చేసే పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు.

# అందానికి పంచదార!



మరి అది ఎలాగో చూద్దాం రండి..

**లేలేత అధరాలకు....** సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని అందులో పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసుకుంటే గులాబీల్లాంటి లేలేత అధరాలు సొంతమవుతాయి. అయితే ఈ చిట్కా ఎప్పుడో ఓసారి కాకుండా రెండు లేదా మూడు రోజులకోసారి పాటిస్తేనే సత్ఫలితాలు పొందవచ్చు.

**ఎసెన్షియల్ ఆయిల్‌తో..** చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరని ఉపయోగించి తిరిగి దాన్ని సాధారణ స్థితికి తీసుకు రావచ్చు. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుంది. ట్యానింగ్, పిగ్మెంటేషన్ వంటి సమస్యలకు కూడా చక్కని పరిష్కారంగా ఉపయోగపడుతుంది.

**మేని ఛాయ కోసం...** చర్మం రంగుని పెంచుకోవాలనుకునేవారు కొద్దిగా గంధం తీసుకుని అందులో రోజ్‌వాటర్, చక్కెర చెంచా చొప్పున వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

# కుక్కర్‌లో ఇవి వద్దు !

ప్రెషర్ కుక్కర్.. దీని సహాయంతో వివిధ వంటకాలను సులభంగా వండేయచ్చు. అయితే కొన్ని రకాల వంటకాలను ప్రెషర్ కుక్కర్‌లో వండడం వల్ల రుచి కోల్పోవడమే కాకుండా.. పలు ఆరోగ్య సమస్యలూ వస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఇవి వద్దు...** ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లు వచ్చినా.. ఇప్పటికీ కొంతమంది ప్రెషర్ కుక్కర్‌తో అన్నం వండుతుం టారు. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. ఎందుకంటే బియ్యంలో స్టార్చ్ ఎక్కువగా ఉంటుంది. ప్రెషర్ కుక్కర్‌లో అన్న వండినప్పుడు ఈ స్టార్చ్ హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. దానివల్ల పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అందుకే ప్రెషర్ కుక్కర్‌కు బదులు సాధారణ గిన్నెలోనే అన్నం వండుకోవడం మేలంటున్నారు. అన్నంతోపాటు స్టార్చ్ ఎక్కువగా ఉన్న బంగాళాదుంపలు, పాస్తా, నూడుల్స్ వంటివీ ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదంటున్నారు.



**పాలు- పెరుగు :** కొన్ని కూరల్లో గ్రేవీ కోసం పాలు, పెరుగు పోసి వండడం మనకు అలవాటే. అయితే ఇలాంటి వంటకాల్ని కూడా ప్రెషర్ కుక్కర్‌లో వండడం మంచిది కాదంటు న్నారు నిపుణులు. ఎందుకంటే కుక్కర్‌లోని అధిక వేడి, ఒత్తిడికి పాలు విరిగిపోయే అవకాశం ఉంటుంది. అంతేకాదు. కూర రుచి కూడా దెబ్బతింటుంది. ఇలాంటివి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం.




**త్వరగా ఉడికేవి ...** త్వరగా ఉడకని పప్పులు, మటన్. వంటి పదార్థాలు కోసమే ఎక్కువ ప్రెషర్ కుక్కర్‌ని వాడుతుంటారు. కానీ కొంతమంది ఆకుకూరలు, వంకాయ, బ్రకలీ, క్యాలీఫ్లవర్.. వంటి త్వరగా ఉడికే వాటికీ ప్రెషర్ కుక్కర్ వాడుతుంటారు. అయితే దీనివల్ల అందులో ఉత్పత్తయ్యే అధిక వేడికి ఆయా కాయగూరలు, ఆకుకూరల్లోని పోషకాలు నశిస్తాయి. అలాగే అవి వాటి సాధారణ రంగు రుచిని కోల్పోతాయి. కాబట్టి ఇదీ ఆరోగ్యానికీ శ్రేయస్కరం కాదు.

**బేకింగ్ కోసం...** అవెన్ లేని వారు కేక్స్, కుకీస్.. వంటి బేకింగ్ ఉత్పత్తులు తయారుచేయడానికి ప్రెషర్ కుక్కర్‌ని వాడుతుంటారు. దీనివల్ల అవి అంత మృదువుగా రాకపోగా.. వాటి టెక్స్చర్, రుచి దెబ్బతింటాయి. కుక్కర్‌ని బేకింగ్‌కి అనువుగా తయారు చేయకపోవడమే ఇందుకు కారణమట.



# పుల్లఐస్ ఆవిష్కరణ



పుల్ల ఐస్‌ని ఎంతో ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటల్లో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచు వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్నితీయబోతే.. కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టాడు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్ పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు □

# జల దానం



ఒకసారి యమధర్మరాజు దానధర్మాలు చేసి పేరు తెచ్చుకున్న భగీరధుడుని కలిసాడు. మీరు దాన ధర్మములు చేయడంలో అపరభగీరధుడుగా ఇంత మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషం. ఈ దానఫలం గురించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సంతోషం. ఈ దానఫలం గరించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సందేహంగా, అందుకు భగీరదుడు వినయపూర్వకంగా నమస్కరించి. 'యమధర్మరాజా! మీకు తెలియని ధర్మం వుండా! దానం అంటే ధనం, ధాన్యరాశులు దానం చేయడం మాత్రమే కాదు. జలదానం కూడా గొప్పది. జలం పవిత్రమైనది జలం దానం చేయడం కూడా పుణ్యప్రదం అని చెప్పాలి. సకల జనులకు జీవనాధారం. ఈ జలమే. పూర్వకాలంలో చెరువులు, తటాకాలు తవ్వించడం ద్వారా వేసవి దాహం తీర్చిన వారు కావడం వలన సమస్త పాపాలు నశించి అనంతపుణ్య ఫలం పొందగలరు. అని యమలోకాధిపతికి భగీరదుడుకి ఈ విషయం తెలియ జేసాడు. జలదానంలో అంతటి ఫలం ఉన్నదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసాడు యమధర్మరాజు. అవును ధర్మరాజూ! మండువేసవిలో చల్లటి నీరు ఇచ్చి దాహం తీర్చిన వారికి కూడా ఈ పుణ్య ఫలం విశేషంగా దక్కుతుంది. అంటూ వివరించాడు భగీరధుడు. అయితే మేముకూడా ఈ విషయంపై పరిశీలించి జలదాన మహిమతో కూడిన పాపపుణ్యములు పరిగణనలోకి తీసుకోగలము. అని యముడు తన లోకానికి తిరిగి వెళ్లి పోయాడు. అందుకే మనం జలమును వృథా చేయరాదు. జలమును సద్వినియోగం చేసుకోవాలి. జలమును గౌరవించాలి. సకల ప్రాణ కోటికి జలమే జీవనాధారం. అని అందరూ గ్రహించాలి. □

ఆధ్యాత్మికం

# రుచిగా చేపల ఫ్రై



ముందుగా చేప ముక్కలను 20 నిమి షాలు పాలలో నానబెట్టా, తర్వాత పాలు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీచు వాసన తగ్గడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. ౧ చేపముక్కలకు మసాలా పట్టించేటప్పుడు కొద్దిగా శనగపిండి లేదా బియ్యప్పిండిని జోడిస్తే.. ఫ్రై కరకలడుతుంది. ఉల్లిపాయల్లో తగినంత తేమ ఉంటుంది కనుక మసాలా పేస్ట్‌ను గ్రైండ్ చేసేందుకు నీళ్లు అవసరం లేదు. దానికి బదులు చెంచా నిమ్మరసం ఉపయోగించవచ్చు. ఉల్లి, అల్లం, వెల్లుల్లి పేస్టు, పసుపు, కారం ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు కలిపి ముద్దలా చేయాలి. చేపముక్కలకి ఈ మిశ్రమాన్ని పట్టించి అరగంట ఫ్రిజ్‌లో పెట్టాలి.

4.ఫిష్ ఫ్రై యథాతథంగా చేపలతో చేయొద్దు, చేపలను ముక్కలుగా కోసి చేస్తేనే భాగుంటుంది. దీనికి ఎక్కువ నూనె అవసరం లేదు. నూనె మరీ వేడిగా ఉంటే నానబెట్టిన చేప ముక్కలు పాత్రకు అంటుకుంటాయి. తగినంత సెగలో వేయించాలి. ఎక్కువ మోతాదులో చేయాల్సివస్తే అనీ ఒకసారే వద్దు. కొన్ని కొన్ని ముక్కల చొప్పున వేయించండి. ఎక్కువ మొత్తంలో ముక్కలు వేసేనత నూనె ఎక్కువ పీల్చుకుంటుంది. పైగా ముక్కలు సరిగా వేగవు. రెండు వైపులా బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వహ్వా అనిపించే రుచి రావాలంటే పావుగంట పడుతుంది. □




# ఓటమి ఎరుగని కెప్టెన్స్

## రోహిత్, ధోనీకి సాధ్యం కాని ఫీట్లు

## ఐపిఎల్‌లో ప్రత్యేక రికార్డు వీరి సొంతం

**ఢిల్లీ:** ప్రపంచంలో అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని సార్లు ఈ లీగ్‌లో ఒక్క బంతి, ఒక్క పరుగు, ఒక్క క్యాచ్ కూడా మ్యాచ్ ఫలితాలను మార్చేస్తుంటాయి. మరి అలాంటి టోర్నీలో ఓటమి ఎరుగని కెప్టెన్‌లు కూడా ఉన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో అత్యుత్తమ కెప్టెన్‌లుగా గుర్తింపు పొందిన రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనికి కూడా సాధ్యం కాని ఫీట్‌ని సాధించిన కెప్టెలు ఉండటం విశేషం. వీరిలో నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్, రాస్ టేలర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌లుగా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. దీంతో ఐపీఎల్‌లో తమ కంటూ ప్రత్యేక రికార్డును సొంతం చేసుకున్నారు. అటువంటి ఓటమి ఎరుగని కెప్టెన్లలో భారత్ స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ఒక్కడు. ప్రస్తుతం సూర్యకుమార్ టీమిండియా టీ20 కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. టీ20ల్లో మొదటి ర్యాంకుల్లో కొనసాగుతున్న ఈ యంగ్ ప్లేయర్ అంతకు ముదు 2023 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం వచ్చింది. గతంలో రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేని సమయంలో సూర్య కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఇక సూర్య నాయకత్వం వహించిన మ్యాచ్‌లలో ముంబాయి జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో సూర్యకుమార్ తన స్ట్రాటజీలతో కాకుండా బ్యాట్‌తో జట్టుకు విజయం అందించాడు.

అలా ఈ గెలుపుతో సూర్యలో మంచి కెప్టెన్ ఉన్నాడనేది రుజువైంది. దీంతో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా ఓడిపోని జాబితాలో సూర్య చేరాడు. అలాగే న్యూజిలాండ్ లెజెండరీ క్రికెటర్ రాస్ టేలర్ కూడా కెప్టెన్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఓటమి ఎరుగడు. 2013 ఐపీఎల్ సీజనులో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్లఓ టేలర్ పూణె వారియర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ మ్యాచ్‌లో పూణె వారియర్స్ గెలిచింది. టేలర్ ప్రశాంతంగా, అపార అనుభవంతో జట్టును నడిపించాడు. ఐపీఎల్‌లో బలమైన చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించాడు. ఒక గేమ్‌కు మాత్రమే కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అతని తెలివైన, సమయానుకూల నిర్ణయాలు జట్టు విజయానికి తోడ్పడింది. ఇక వెస్టిండీస్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ నికోలస్ పూరన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో హార్ట్ మిట్టర్‌గా గుర్తింపు పొందాడు. ఈ విధ్వంసకర బ్యాటర్‌కి 2024 ఐపీఎల్ సీజన్‌లో కెప్టెన్సీ చేసే అవకాశం కూడా లభించింది. లక్నోపూర్ జెయింట్స్‌కు కేవలం ఒక మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహించారు. ఈ మ్యాచ్‌లో లక్నో జెయింట్స్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. పూరన్ కెప్టెన్సీ కూడా అతడి బ్యాటింగ్ మాదిరిగానే దూకుడుగా, వ్యూహాత్మకంగా ఉంది. ఒక్క మ్యాచ్‌లోనే ఒత్తిడిని తట్టుకుని జట్టును సమర్థవంతంగా నడించగలనని పూరన్ నిరూపించాడు.



# ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

## ఫైనల్స్‌లో 1-0తో చైనా ఓటమి

**ఢిల్లీ:** భారత్ హాకీ జట్టు చరిత్ర సృష్టించింది. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2024 విజేతగా భారత్ నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో చైనాను 1-0 తేడాతో ఓడించిన భారత్ హాకీ జట్టు వరుసగా రెండోసారి టైటిల్‌ను మద్దాడింది. ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన తుది పోరులో చివరి క్వార్టర్‌లో గోల్ కొట్టిన జుగ్రాజ్ సింగ్ టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు. తొలి మూడు క్వార్టర్స్‌లోనూ ఇరు జట్ల డిఫెండర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. మూడు క్వార్టర్లు ముగిసే సరికి భారత్-చైనా జట్లు కనీసం ఒక్క గోల్ కూడా సాధించలేకపోయారు. చివరికి నాలుగో క్వార్టర్ 51వ నిముషంలో డిఫెండర్ జుగ్‌రాజ్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా, టీమిండియా ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీని సొంతం చేసుకోవడం ఇది 5వ సారి కావడం విశేషం. ఆసియా ఛాంపియన్స్ హాకీ ట్రోఫీ-2011, 2016, 2018, 2021 టోర్నమెంట్లలో భారతనవిజేతగా నిలిచింది. కాగా చైనా ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా అత్యుత్తమంగా ఫైనల్‌కు చేరింది. ఇక భారతన గ్రూప్ దశలో జపాన్‌ను 51 తేడాతో ఓడించింది. చైనాను 30, మలేషియాపై 81, దక్షిణ కొరియాను 31, చిరకాల ప్రత్యర్థి, దాయాది పాకిస్థాన్‌పై ఉత్కంఠ పోరులో 21 తేడాతో విజయం సాధించింది. అలాగే సెమీ ఫైనల్స్‌లో దక్షిణ కొరియాపై 41 తేడాతో భారత్ జట్టు గెలుపొందింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు చరిత్రలో తొలిసారిగా వరుసగా బ్యాక్ టు బ్యాక్ ఎడిషన్స్‌లో టైటిల్‌ను నిలబెట్టుకుంది.

## చెస్ ఒలింపియాడ్‌లో తొలి సారి.. టాప్-5లో భారత్

# గ్రాండ్ మాస్టర్లు

**ఢిల్లీ:** చరిత్రలో తొలిసారి ఇద్దరు భారత్ గ్రాండ్ మాస్టర్లు లైవ్ చెస్ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో చోటు దక్కించుకున్నారు. చెస్ ఒలింపియాడ్‌లో తజా ప్రదర్శనల అనంతరం ఎ అర్జున్, డి గెకేశ్ లైవ్ ర్యాకింగ్స్‌లో నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. అర్జున్ ఖాతాలో 2788.1 పాయింట్లు ఉండగా, గుకేశ్ ఖాతాలో 2775.2 పాయింట్లు ఉన్నాయి. ఇక 2832.3 పాయింట్లతో మాగ్నస్ కార్లసన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. లైవ్ ర్యాంకింగ్స్ అనేవి రియల్ టైమ్‌లో అప్‌డేట్ అయ్యే రేటింగ్స్. ఫిడే నెలాఖరుల్లో ప్రచురించే రేటింగ్‌కు వీటికి వ్యతస్యాసం ఉంటుంది. కాగా బుడాపెస్ట్ వేదికగా జరుగుతున్న చెస్ ఒలింపియాడ్-2024ల పాల్గొంటున్న భారత్ చెస్ ప్లేయర్లు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఈ టోర్నీలో భారత్ పురుషులు, మమిఇళల జట్టు 3-1తో ఆతిథ్య హంగేరిని ఓడించింది. ఈ టోర్నీలో అర్జున్ వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేయగా, రిచర్డ్‌తో జరిగిన గేమ్‌ను గుకేవ్ డ్రాగా ముగించాడు. మహిళల జట్టు 2.5-1.5 తేడాతే ఆర్మేనియాపై విజయం సాధించింది.



# మహిళల టి20లో.. పాక్ ఘోర ఓటమి

## 10 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా విజయం

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా చేతిలో పాకిస్థాన్ మహిళా జట్టు ఘోర ఓటమి పాలైంది. స్వదేశంలో జరిగిన మహిళల టీ20 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టుకు చుక్కెదురైంది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 10 పరుగుల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. తజ్మిన్ బ్రిటన్ 56 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీ చేసి రాణించింది. సూన్ లస్ 27 పరుగులు, క్లోట్రెయాన్ 15 పరుగులతో నాటౌట్‌గాను, మారిజన్ కాప్ 14 పరుగులు, లారా వోల్వార్ట్ 11 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో సదియా ఇక్బాల్ 3 వికెట్లు, నిదా దార్ ఒక వికెట్‌ను పడగొట్టారు అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 47 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి ఓటమికి బీజాన్ని వేసుకుంది. అలియా రియాజ్ 52 పరుగులతో నాటౌట్‌గాను, కెప్టెన్ ఫతిమా సనా 37 పరుగులుతో నాటౌట్‌గా ఆచితూచి వ్యవహరించారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడినప్పటికీ పాక్‌కు ఓటమి తప్పలేదు. ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 5 వికెట్ల నష్టానికి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్ 2 వికెట్లు, తుమి సెఖుఖునే 2 వికెట్లు పడగొట్టగా, శేషని నాయుడు ఒక వికెట్‌ను తీసుకుని పాకిస్థాన్‌ను దెబ్బకొట్టారు. పాకిస్థాన్ బ్యాటర్లలో గుల్ ఫెరోజా ఒక్క పరుగుకూడా చేయలేక పోయింది. అలాగే మిగిలిన మునీబా అలీ 6 పరుగులు, సదాఫ్ షమాస్ 2 పరుగుల, సిద్రా అమీన్ 4 పరుగులతో సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, నిదా దార్ 16 పరుగులతో విఫలమయ్యారు. కాగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం దక్షిణాఫ్రికా మహిళా క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటిస్తోంది. తొలి టీ20లో గెలుపుతో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యానికి చేరింది. పాకిస్థాన్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 18న ముల్తాన్ వేదికగా జరగనుంది.

## మహిళా విజేతలకు పురుషులతో

# సమానంగా ప్రైజ్‌మనీ

## ఐసిసి చరిత్రాత్మక నిర్ణయం



**ఢిల్లీ:** మహిళల టోర్నమెంట్లకు సంబంధించిన విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పురుషులతో సమానంగా మహిళా టోర్నీల్లోనూ ప్రైజ్‌మైనీని అందచేయనుంది. అక్టోబరు నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా జరిగే ఐసిసి మహిళల టీ20 ప్రంచ కప్-2024 నుండి ఈ నిర్ణయాన్ని అమలు చేయనుంది. దీంతో ప్రధాన టీమ్ క్రీడల్లో లింగ వివక్ష లేకుండా సమాన ప్రైజ్ మనీ అందిస్తున్న క్రీడగా క్రికెట్ నిలిచిందని ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. యుఏఈలో జరిగే మహిళల టీ20 వరల్డ్ కప్-2024 విజేతకు ప్రైజ్ మనీ కింద 2.34 మిలియన్ల డాలర్లు (19.60 కోట్ల రూపాయలు) గతంతో పోల్చితే ఇది 134 శాతం ఎక్కువ. గతంలో టీ20 ప్రపంచ కప్ విజేతకు 1 మిలియన్ డాలర్లు (8.37 కోట్ల రూపాయలు) చొప్పున ప్రైజ్ మనీగా ఇచ్చేవారు. అలాగే వీరితో పాటు, తాజా నిర్ణయంతో రన్నరప్ టీమ్‌కు కూడా 1.17 మిలియన్ డాలర్లు (9.80 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీ దక్కనుంది. ఇక సెమీ ఫైనల్లో ఓడిన జట్లకు 225 శాతం మేర పెంచగా, గతంలో 210,000 డాలర్లు ఉండగా, ఇప్పుడది 675,000 డార్లకు చేరుకుంది. కాగా మెగా టోర్నీలో సెమీ ఫైనల్స్‌కు చేరని 6 జట్లకు 31,154 డాలర్ల చొప్పున ప్రైజ్ మనీ అందనుంది. మహిళల క్రికెట్ ఆదరణ పెచాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐసిసి వెల్లడించింది.


# వాణిజ్యం

# పిఎన్ గాడ్గిల్ సాలిడ్ లిస్టింగ్ భేష్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** జ్యుయెల్లరీ రిటైల్ చైన్ పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ లిమిటెడ్ మార్కెట్లోకి సాలిడ్ ఎంట్రీ ఇచ్చింది. ఇష్యూ ధర రూ.480 కాగా, 74 శాతం ప్రీమియంతో మార్కెట్లో లిస్టయ్యింది. బిఎస్ఇలో 73.75 శాతం లాభంతో రూ.834 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 75.79 శాతం లాభంతో రూ.843.80కి చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ 72.91 శాతం లాభంతో రూ.830 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.10,950.98 కోట్లకు చేరింది. మొత్తం రూ.1100 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వచ్చిన పిఎన్ గాడ్గిల్ జ్యుయెల్లర్స్ ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.456-480గా నిర్ణయించింది. కనీసం 31 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అంటే గరిష్ట ధర వద్ద ఒక్కో లాట్ కొనుగోలు ధర రూ.14,880 అవుతుంది. అంటే దాదాపు రూ.15వేలు వెచ్చించి షేర్లు కొన్నవారికి మంచి ప్రతిఫలం ఇచ్చింది. లిస్టింగ్ ధర రూ.830తో ఒక్కో లాట్‌ను గుణిస్తే రూ.25,730 అవుతుంది. అంటే దాదాపు ఒక్కో లాట్‌పై రూ.11వేలు ప్రతిఫలం వచ్చినట్లే లెక్క. ఐపిఒలో భాగంగా రూ.850 కోట్ల తాజా షేర్లను రూ.250 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ విక్రయించింది. 59.41 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఐపిఒలో భాగంగాసమీకరించిన నిధుల్లోకొంతభాగం మహారాష్ట్రలో 12 కొత్త స్టోర్ల ఏర్పాటుకు వినియోగించనుంది. ఇంకొంత మొత్తాన్ని రుణాలు తీర్చేందుకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకూ వాడుకోనుంది. పిఎన్‌జి బ్రాండ్‌తో బంగారం, వజ్రాభరణాలు విక్రయించే ఈ సంస్థకు దేశవ్యాప్తంగా సుమారు 39 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు నిర్వహిస్తోంది.




# ట్రాఫిక్సోల్ ఐటిఎస్ ఐపిఒ వాయిదా




**ముంబై, సెప్టెంబర్ 17:** ఇటీవలి కాలంలో వరదలా వస్తున్న అనేక కంపెనీల ఐపిఒలతో చాలా జాగ్రత్తగా ఉండాలని సెబి కూడా ఇటీవలి కాలంలో హెచ్చరించిన విషయం విదితమే. ప్రస్తుతంబిఎస్ఇ ఒక కంపెనీ ఐపిఒను వాయిదా వేయడతో దలాల్ స్ట్రీల్ వ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతోంది. అనాలోచితంగా ఐపిఒలపై గుడ్డిగా బెట్టింగ్ వేస్తున్న ఇన్వెస్టర్లకు ఇది నిజంగా పెద్ద కనువిప్పని చెప్పుకోవచ్చు. ట్రాఫిక్సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ మంగళవారం బిఎస్ఇ లిస్టింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలను పరిష్కరించే వరకు వాయిదా వేసినట్లు బాంబే స్టాక్ ఎక్చేంజ్ స్పష్టం చేసింది. అలాగే తాజా ఇష్యూ ద్వారా వచ్చిన డబ్బును కంపెనీ వినియోగించుకోవడానికి ప్రస్తుతం అనుమతిలేదని తేల్చి చెప్పింది. ఎన్ఎమ్ఇ కేటగిరీలో వస్తున్న ఈ ఐపిఒపైజాగ్రత్తగా మారిన బిఎస్ఇ చివరి నిమిషంలో నిధుల వినియోగాన్ని నిషేధించింది. వాస్తవానికి ఈఐపిఒ మార్కెట్లోకి గ్రాండ్‌ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. కంపెనీపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కరింపబడే వరకు ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలో జమచేయాలని బిఎస్ఇ ఆదేశించింది. వాస్తవానికి గ్రేమార్కెట్లో 135 శాతం ప్రీమియం పలకడంతో ఇన్వెస్టర్లు తొలి రోజునే మల్టీ బ్యాగర్ రాబడులను ఆశించారు. కానీ లిస్టింగ్ పోస్ట్‌పోన్ చేసినట్లు వార్త వెలువడిన తర్వాత ప్రీమియం సున్నాకు పడిపోయింది. ఐపిఒలో బెట్టింగ్‌వేసి షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు ప్రస్తుత పరిణామాలతో ఆందోళనచెందుతున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో ఇష్యూని ప్రారంభించింది. దీనిలో భాగంగాపెట్టుబడిదారులకు సెప్టెంబర్ 10-12వరకు సబ్‌స్క్రిప్షన్ అవకాశాన్ని కల్పించింది. ఇందుకోసం పూర్తిగా 64.10 లక్షల తాజా ఈక్విటీషేర్లను కంపెనీ జారీచేసింది. లాట్ పరిమాణాన్ని 2000షేర్లుగా ఉంచిన కంపెనీ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.65-70గా ప్రకటించింది. మూడు రోజులబిడ్డింగ్ సమయంలో ఇష్యూ మొత్తం 345.65 సార్లు సాలిడ్ సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఈక్రమంలో రిటైల్ పోర్షన్ 317.66 రెట్లు, నాన్ ఇన్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగందాదాపు 700 సార్లు, క్యూఐబి భాగం 129.22 సార్లు బిడ్‌లను అందుకుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.12.75 కోట్లను అందుకుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో ఓ వైపు ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించినప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్ల అండతో సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 83వేల ఎగువన, నిఫ్టీ 25,400 స్థాయి ఎగువన రికార్డు గరిష్టాల వద్ద ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 83,084.63 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకున్నా, తిరిగి కోలుకుంది. ఇంట్రాడేలో 82,866.68-83,152.41 మధ్య చలించిన సూచి, చివరికి 90 పాయింట్లు లాభపడి 83,079.66 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 34.80 పాయింట్ల లాభంతో 25,418.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.75గా ఉంది. భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, మహీంద్రాఅండ్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా లాభ పడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఐటిసి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.26 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2601.70 డాలర్ల వద్ద ట్రేడయింది.




# తగ్గిన ఎగుమతులు, పెరిగిన వాణిజ్య లోటు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** దేశం నుంచి వస్తువుల ఎగుమతులు ఆగస్టు నెలలో క్షీణించాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 9.3 శాతం మేర పడిపోయాయి. గతేడాది ఇదే సమయంలో 38.28 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు ఈ యేడాది 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం సంబంధిత డేటాను విడుదల చేసింది. అదే సమయంలో దిగుమతులు 3.3శాతం మేర పెరిగాయి. గతేడాది ఆగస్టులో 62.3 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు ఈ సారి 64.36 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం కారణంగా వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగింది.



# పాత విమానాలకు ఎయిరిండియా కొత్త హంగులు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ప్రపంచ విమానయాన సంస్థల్లో అగ్రగామిగా ఎదగాలని చూస్తున్న దేశీయ ఎయిర్‌లైన్ సంస్థ ఎయిరిండియా తన పాత విమానాలను విలాసవంతమైన సీట్లు, ఆధునిక లైట్లు, ఇతర సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయడానికి సిద్ధమైంది. 67 పాత విమానాలను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమాన్ని తాజాగా ప్రారంభించింది. దీని కోసం దాదాపు రూ.3,350 కోట్లను కేటాయించింది. మొదట 27 నారో బాడీ ఎయిర్‌బస్ ఎ320నియో విమానాలతో ప్రారంభించి, తర్వాత 40 వైడ్ బాడీ బోయింగ్ విమానాలను అప్‌గ్రేడ్ చేస్తారు. తన ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విడతల వారీగా విమానాలను అప్‌గ్రేడ్ చేసే పనిని మొదలు పెట్టింది. సీట్లు, కార్పెట్‌లు, కర్టెన్‌లు, అప్‌హోల్‌స్టరీలు, ఇతర క్యాబిన్ ఇంటీరియర్స్‌ను ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణ అనుభవాన్ని ఇచ్చే విధంగా మారుస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగు నారోబాడీ విమానాలను అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉంది. 2025 మధ్య నాటికి పూర్తి నారోబాడీ ఫ్లీట్ అప్‌గ్రేడ్ పూర్తవుతుంది. మొదటగా ఎ320 నియో ఎయిర్‌క్రాఫ్ట్‌ను అప్‌గ్రేడ్ చేసే పనిని ప్రారంభించారు. దీనిలో బిజినెస్ క్లాస్‌లో ఎనిమిది లగ్జరీ సీట్లు, ప్రీమియం ఎకానమీలో 24 అదనపు లెగ్‌రూమ్ సీట్లు, ఎకానమీలో 132 సౌకర్యవంతమైన సీట్లు, విశాలమైన లెగ్‌రూమ్, ఆధునిక లైటింగ్ ఛార్జింగ్ కోసం యుఎస్‌బి పోర్ట్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఎయిరిండియా తన 40 పాత వైడ్‌బాడీ బోయింగ్ 787, 777 విమానాల ఇంటీరియర్‌లను పూర్తిగా అప్‌గ్రేడ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతా అనుకున్నట్లు జరిగితే, మొదటి వైడ్‌బాడీ ఎయిర్‌క్రాఫ్ట్ 2025 ప్రారంభంలో అప్‌గ్రేడ్ పనులు ప్రారంభించవచ్చు.

# 2% దిగువకు టోకు ద్రవ్యోల్బణం

**ముంబై, సెప్టెంబరు 17:** నాలుగు నెలల్లో మొదటిసారిగా ఆగస్టులో టోకు ద్రవ్యోల్బణం 2శాతం దిగువకు పడిపోయిందని మంగళవారం విడుదలైన డేటాలో వెల్లడైంది. కమోడిటీ, ఆహార ధరల్లో తగ్గుదల కారణంగా ఇది సాధ్యమైనట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 17న విడుదల చేసిన గణాంకాల ప్రకారం భారత దేశ టోకు ద్రవ్యోల్బణం జులైలో 2.04శాతంతో పోలిస్తే ఆగస్టులో 1.31 శాతానికి తగ్గింది. ముఖ్యంగా క్రూడాయిల్ ధరలు ప్రస్తుత స్థాయిల వద్ద స్థిరంగా ఉంటే ఈ తగ్గుదల ధోరణి మరికొంత కాలం కొనసాగుతుందని సంబంధిత వర్గాల వారు భావిస్తున్నారు. బ్రెంట్ క్రూడాయిల్ ధరలు మూడేళ్ల కనిష్ట స్థాయి 70 డాలర్లకు చేరువలో ఉన్నాయి. ముడి చమురు ధరలు ఎక్కువ కాలం పాటు తక్కువగా ఉన్నట్లయితే ప్రభుత్వ ఆర్థిక గణనలకు అంత రాయం కలిగించవచ్చు. మరోవైపు వినియోగదారుల ద్రవ్యోల్బణం 3.6శాతం నుంచి 3.65 శాతానికి కొద్దిగా పెరిగింది. కూరగాయలు, పప్పులు, తృణధాన్యాల ధరలు స్వల్పంగా పెరగడం వల్ల ఇది కొంత పెరిగింది. అలాగే సేవా ద్రవ్యోల్బణం పెరుగుదల కూడా దీనికి దోహదపడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.